


PRAJA PRASHNA
# ప్రజాప్రశ్న
RNI : TELTEL/2021/80267
తెలుగు దినపత్రిక
సంపుటి: 5 సంచిక: 78, పేజీలు - 08
శుక్రవారం, ఆగస్టు 22, 2025 వెల: 5 రూ/.
హైదరాబాద్ | ప్రజల పక్షాన ప్రశ్నించే పత్రిక | HYDERABAD




# కారు దారి అటేనా.?

## బీఆర్ఎస్ తెలంగాణ ఫస్ట్ నినాదానికి లిట్మస్ టెస్ట్




హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) ఉప రాష్ట్రపతి ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ దారి ఎటు అన్నది తేలనుంది. బీఆర్ఎస్ ప్రస్తుతం ఎన్డీఏ కూటమికి, ఇండి కూటమికి దూరంగా ఉంటోంది. తెలంగాణలో కాంగ్రెస్ ను, బీజేపీని అదే స్థాయిలో వ్యతిరేకిస్తుంది. అయితే ఈసారి ఉప రాష్ట్రపతి ఎన్నికల్లో ఎన్డీఏ తరుపున సీపీ రాధాకృష్ణన్ పోటీ చేస్తున్నారు. ఆయన తమిళనాడుకు చెందిన నేత. మరొకవైపు ఇండి కూటమి ఉప రాష్ట్రపతి అభ్యర్థిగా తెలంగాణకు చెందిన జస్టిస్ సుదర్శన్ రెడ్డి బరిలో ఉన్నారు. బీఆర్ఎస్ మామూలుగా అయితే కాంగ్రెస్ కూటమికి దూరం కాబట్టి ఎన్డీఏ అభ్యర్థికి మద్దతు తెలపాల్సి ఉంటుంది. కానీ ఇండి కూటమి అభ్యర్థి కంటే తెలంగాణ వ్యక్తిగా జస్టిస్ సుదర్శన్ రెడ్డికి మద్దతివ్వడం ఇప్పుడు బీఆర్ఎస్ కు అనివార్యంగా మారింది.

**బీఆర్ఎస్ తెలంగాణ ఫస్ట్ నినాదానికి అగ్నిపరీక్ష**

తెలంగాణ రాష్ట్ర సమితి పేరు భారత రాష్ట్ర సమితిగా మారింది. జాతీయ స్థాయిలో చక్రం తిప్పాలనుకున్నారు.కానీ అసలుకే మోసం వచ్చింది. మళ్లీ బలం పుంజుకోవాలంటే తెలంగాణ ప్రజలు ఆదరించాలి. అలా చేయాలంటే తెలంగాణ వాదం మళ్లీ గట్టిగా వినిపించాలి. అందుకే కేటీఆర్ తెలంగాణ ప్రయోజనాలను తెలంగాణ ఆత్మగౌరవాన్ని కాపాడేది తమ పార్టీనేనని ప్రకటించారు. భారత రాష్ట్ర సమితి అని పూర్తి పేరు కూడా ఇప్పుడు పలకడం లేదు. బీఆర్ఎస్ అంటున్నారు. మరి ఇలాంటి భావజాలంతో సుదర్శన్ రెడ్డికి మద్దతు ఇవ్వకుండా తమిళనాడు అభ్యర్థికి మద్దతిస్తే ప్రజలు, బీఆర్ఎస్ చెప్పే తెలంగాణ ఫస్ట్ వాదాన్ని నమ్ముతారా.?

**గతంలో జరిగిన ఎన్నికల్లో..**

2022లో జరిగిన ఉప రాష్ట్రపతి ఎన్నికల్లో ఇండి కూటమి అభ్యర్థికి మద్దతు బీఆర్ఎస్ ప్రకటించిన నేపథ్యంలో ఇప్పుడు కూడా అదే కూటమికి సపోర్టు చేయాల్సి ఉంది. రాజ్యసభలో బీఆర్ఎస్ కు నలుగురు సభ్యులు ఉన్నారు. ఈ నలుగురు ఎవరికి ఓటేస్తారన్నది ప్రజలకు తెలియాల్సి ఉందని కాంగ్రెస్ నేతలు బహిరంగంగానే ప్రశ్నిస్తున్నారు.

2లో..




రష్యా అధ్యక్షుడు పుతిన్ ను కలిసిన జైశంకర్

2లో..



భద్రాచలం వద్ద 51.8 అడుగులకు చేరిన నీటిమట్టం

2లో..



ముఖ్యమంత్రిపై దాడి ఎఫెక్ట్

- ఢిల్లీ కొత్త పోలీస్ కమిషనర్‌గా సతీశ్ గోల్చా

2లో..



కరెంట్ కష్టాలతో అల్లాడుతున్న పాక్

2లో..

## హెల్త్, లైఫ్ ఇన్సూరెన్స్‌పై జీఎస్టీ లేనట్టే

### - కేంద్రం కొత్త ప్రతిపాదన




**న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్)** దేశవ్యాప్తంగా జీఎస్టీ విధానంలో భారీ మార్పులకు రంగం సిద్ధమైంది. సామాన్యులు, వ్యాపారులకు పన్నుల విధానాన్ని మరింత సులభతరం చేసే లక్ష్యంతో ప్రస్తుతం ఉన్న నాలుగు శ్లాబుల విధానాన్ని రద్దు చేసి, దాని స్థానంలో కేవలం రెండు ప్రధాన శ్లాబులను మాత్రమే అమలు చేయాలని రాష్ట్రాల మంత్రుల బృందం (జీవోఎం) సూత్రప్రాయంగా అంగీకరించింది. 'జీఎస్టీ 2.0'గా పిలుస్తున్న ఈ సంస్కరణలు అమల్లోకి వస్తే అనేక వస్తువుల ధరలు తగ్గే అవకాశం ఉంది. ప్రస్తుతం జీఎస్టీలో 5 శాతం, 12 శాతం, 18 శాతం, 28 శాతం చొప్పున నాలుగు పన్ను రేట్లు ఉన్నాయి. తాజా ప్రతిపాదనల ప్రకారం, 12 శాతం, 28 శాతం శ్లాబులను పూర్తిగా తొలగిస్తారు. ఇకపై చాలా వరకు వస్తువులు, సేవలు 5 శాతం లేదా

2లో..

## ఎస్సీ వర్గీకరణ ముసాయిదా ఆర్డినెన్స్‌కు ఆమోదం

- సీఎం చంద్రబాబు అధ్యక్షతన జరిగిన ఏపీ కేబినెట్ సమావేశం - మొత్తం 33 అజెండా అంశాలకు మంత్రివర్గం ఆమోద ముద్ర
- అమరావతిలో మౌలిక వసతులకు రూ.904 కోట్లు కేటాయింపు - కొత్త అసెంబ్లీ, హైకోర్టు భవనాల నిర్మాణానికి పరిపాలన అనుమతులు



అమరావతి (ప్రశ్న న్యూస్) ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అభివృద్ధి, ముఖ్యంగా రాజధాని అమరావతి నిర్మాణ పనులే లక్ష్యంగా ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన జరిగిన మంత్రివర్గ సమావేశం పలు కీలక నిర్ణయాలకు ఆమోదముద్ర వేసింది. సచివాలయంలో జరిగిన ఈ సమావేశంలో మొత్తం 33 అజెండా అంశాలపై చర్చించి, వాటన్నిటికీ కేబినెట్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. అమరావతిలో మౌలిక వసతుల కల్పనకు భారీగా నిధులు కేటాయించారు. ఎస్సీ వర్గీకరణ ముసాయిదా ఆర్డినెన్స్‌కు కేబినెట్ ఆమోదం తెలిపింది. రాజధాని అమరావతి పరిధిలోని 29 గ్రామాల్లో మౌలిక సదుపాయాల కల్పన కోసం రూ.904 కోట్లు

2లో..

## కేబుల్ టచ్ చేస్తే మీటర్ పేలిపోద్ది

### - హైదరాబాద్ నగరంలో కేబుల్ వ్యవస్థను మార్చడం సాధ్యమేనా.?



హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) హైదరాబాద్ నగరంలో కేబుల్ ఆపరేటర్ల ఎంత పవర్ ఫుల్ అంటే.. వాళ్లు అనుకుంటే ఏకంగా గంటల వ్యవధిలో తమ పంతాన్ని నెగ్గించుకోగలరు. తాజాగా నగరంలో వేగంగా జరిగిన పరిణామాలే అందుకు నిదర్శం అనే వాదనలు వినిపిస్తున్నాయి. వరుస

2లో..

## హద్దు మీరితే చట్టపరమైన చర్యలు

- ఎమ్మెల్యేలకు చంద్రబాబు స్ట్రాంగ్ వార్నింగ్
- అధ్యాపకులను వేధిస్తున్నారంటూ దగ్గుపాటిపై సీఎంకు అందిన ఫిర్యాదులు
- పద్ధతి మార్చుకోవాలని, లేకుంటే సహించేది లేదని గట్టి హెచ్చరిక



**అమరావతి (ప్రశ్న న్యూస్)** తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యేలు కొంత మంది తరచూ వివాదాస్పద పనులు చేస్తూండటంతో సీఎం చంద్రబాబు అసహనం వ్యక్తం చేశారు. అమరావతిలో జరిగిన క్యాబినెట్ సమావేశంలో ఎమ్మెల్యేల తీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. అధికార కూటమి ఎమ్మెల్యేలు ఇష్టానుసారంగా ప్రవర్తిస్తే, పార్టీ ప్రతిష్టకు భంగం కలిగిస్తే, కఠిన చర్యలు తీసుకుంటామని చంద్రబాబు స్పష్టం చేశారు. అవసరమైతే విజిలెన్స్ దర్యాప్తునకు కూడా ఆదేశిస్తామని అలాంటి వారిని వదులుకునేందుకు సిద్ధమని చంద్రబాబు స్పష్టం చేశారు. శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి మద్యం మత్తులో అటవీ సిబ్బందిపై దాడి చేసినట్లుగా ఆరోపణలు ఎదుర్కొంటున్నారు. సీసీ ఫుటేజీ ఆధారంగా ఆయనపై కేసు నమోదు కు ఆదేశాలు జారీ చేశారు. ఇంతకు

2లో..

## ఇంజినీరింగ్ కాలేజీల్లో ఫీజుల పెంపుపై కొత్త గైడ్‌లైన్స్

### - మార్పులు చేస్తూ ఉత్తర్వులు జారీ



హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) తెలంగాణ ప్రభుత్వం ఇంజినీరింగ్, వృత్తి విద్యా కళాశాలల్లో ఫీజుల పెంపుపై కొత్త విధానాన్ని అమలు చేయాలని నిర్ణయించింది. ఇకపై కళాశాలల ఆర్థిక పరిస్థితులకే కాకుండా, వారి విద్యా ప్రమాణాలను కూడా పరిగణనలోకి తీసుకుని మాత్రమే ఫీజులు నిర్ణయించనున్నారు. ఈ మేరకు ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.విద్యార్థుల హాజరు, ఫేషియల్ రికగ్నిషన్ సిస్టమ్ అమలు, ఆధార్ ఆధారిత ఫీజుల చెల్లింపులు, పరిశోధనలకు ప్రోత్సాహం, ఫ్యాకల్టీ అర్హతలు, ల్యాబ్, లైబ్రరీ సదుపాయాలు. ఈ అంశాలు సమగ్రంగా పరిశీలించిన తరువాతే ఫీజులను నిర్ధారించనున్నారు.

**ప్లేస్‌మెంట్‌లు, ఫలితాలు ప్రాధాన్యం..**

కళాశాలల్లో విద్యార్థుల ప్లేస్‌మెంట్ రికార్డులు, పరీక్షల ఫలితాలు, పరిశ్రమల్లో వారి డిమాండ్ కూడా కీలక ప్రమాణాలుగా ఉంటాయి. ఈ అంశాల్లో మెరుగైన పనితీరును చూపే సంస్థలకు మాత్రమే అధిక ఫీజు వసూలు చేసే అవకాశం ఉంటుందని

2లో..



# వాళ్లు నాపై కక్షగట్టారు

### ఎమ్మెల్సీ కవిత సంచలన ప్రకటన

**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితకు పార్టీ అధిష్టానం షాక్ ఇచ్చింది. తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం (టీబీజీకేఎస్) గౌరవ అధ్యక్షురాలి పదవి నుంచి ఆమెను తొలగించి ఆ స్థానంలో మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్‌ను ఏకగ్రీవంగా నియమించింది. ఈ పరిణామం రాష్ట్ర రాజకీయాల్లో హాట్ టాపిక్‌గా మారింది. ఈ విషయంపై కవిత స్పందిస్తూ గురువారం ఒక సంచనల ప్రకటన విడుదల చేశారు. తనను గౌరవ అధ్యక్షురాలి పదవి నుంచి తొలగించడం వెనుక రాజకీయ కారణాలు ఉన్నాయని కవిత ఆరోపించారు. కార్మిక చట్టాలకు విరుద్ధంగా పార్టీ

2లో..

## కాళేశ్వరం రిపోర్టుపై హైకోర్టులో హెూరాహెూరీ వాదనలు

### - కేసీఆర్‌కు ఊరట లభిస్తుందా.?




**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** కాళేశ్వరం ప్రాజెక్టుపై జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ నివేదికను రద్దు చేయాలని కోరుతూ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్, మాజీ మంత్రి హరీశ్ రావు తెలంగాణ హైకోర్టులో దాఖలు చేసిన పిటిషన్‌పై వాదనలు జరిగాయి. కమిషన్ ఏర్పాటు, దాని నివేదిక రూపొందింపు సహజ న్యాయ సూత్రాలకు విరుద్ధంగా జరిగిందని కేసీఆర్ తరపు లాయర్ కోర్టులో వాదించారు. కమిషన్‌కు విచారణ చేసే అర్హత లేదని, నివేదికలో తమ విజ్ఞప్తులను పరిగణనలోకి తీసుకోలేదని

2లో..

## ఆక్రమణలపై ఉక్కుపాదం

### - రూ.400 కోట్ల ఆస్తిని కాపాడిన హైడ్రా

- మాదాపూర్‌లోని జూబ్లీ ఎన్‌క్లేవ్‌లో భారీ కూల్చివేతలు
- రూ.400 కోట్ల విలువైన 16,000 చదరపు గజాల ప్రభుత్వ భూమి స్వాధీనం
- కబ్జాకు గురైన రెండు పార్కులు, రోడ్లకు విముక్తి
- కబ్జాదారులపై పోలీస్ కేసులు నమోదు చేస్తామని వెల్లడి



హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) హైదరాబాద్, మాదాపూర్‌లో ప్రభుత్వ భూములపై కన్నేసిన కబ్జాదారులకు హైడ్రా గట్టి షాక్ ఇచ్చింది. భారీ ఆపరేషన్ చేపట్టి, సుమారు రూ.400 కోట్ల విలువైన అత్యంత ఖరీదైన ప్రభుత్వ భూమిని తిరిగి స్వాధీనం చేసుకుంది. శేరిలింగంపల్లి మండలం పరిధిలోని జూబ్లీ ఎన్‌క్లేవ్‌లో

2లో..

## బీజేపీ భావజాల శత్రువు, డీఎంకే రాజకీయ శత్రువు

### - -మదురై సభలో విజయ్ కీలక ప్రకటన



మదురై (ప్రశ్న న్యూస్) సినీ నటుడు, తమిళగ వెట్రి కజగం (టీవీకే) అధ్యక్షుడు విజయ్ సంచలన వ్యాఖ్యలు చేశారు. బీజేపీతో లేదా ఇతర పార్టీలతో పొత్తు పెట్టుకునే ప్రసక్తే లేదని తేల్చిచెప్పారు. ఈ మేరకు మధురైలో నిర్వహించిన భారీ బహిరంగ సభలో 2026 తమిళనాడు అసెంబ్లీ ఎన్నికలపై తన రాజకీయ వైఖరిని స్పష్టం చేశారు. తాను మధురై ఈస్ట్, మధురై సౌత్, ఉసిలంపట్టి, మెల్లూర్ – మొత్తం మధురై నుంచి పోటీ చేస్తున్నానని వ్యాఖ్యానించారు. అభ్యర్థుల జాబితాను త్వరలో ప్రకటిస్తానని.. 234 స్థానాల

2లో..

# కారు దారి అటేనా.?

బీఆర్ఎస్ పార్లమెంటు సభ్యులు వద్దిరాజు రవిచంద్ర, దామోదర్ రావు, పార్థసారధి రెడ్డి, సుదర్శన్ రెడ్డిలు కేసీఆర్ ఆదేశాల మేరకే తమ ఓటును ఎవరికైనా వేసే అవకాశముంది. కానీ తెలంగాణ వాదిగా బరిలో ఉన్న జస్టిస్ సుదర్శన్ రెడ్డికి మద్దతు తెలపాలని ఇప్పటకే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కోరారు. దీంతో కేసీఆర్ నిర్ణయం తీసుకోవాల్సి ఉంటుంది.

### తెలంగాణ వాదిగా..

అందులో ఆయనకు ఏ రాజకీయ పార్టీతోనూ సంబంధం లేదు. న్యాయకోవిదుడిగా పేరుంది. వివాదరహితుడిగా ఆయన పేరును ఇండి కూటమి బరిలోకి తెచ్చినా రాష్ట్ర రాజకీయాలను చూస్తే ఇక్కడ కాంగ్రెస్ ప్రభుత్వం తమ పార్టీ నేతలపై అక్రమ కేసులను బనాయిస్తుంది. ఫార్ములా ఈ కారు రేసు, కాళేశ్వరం కమిషన్ నివేదిక, ఫోన్ ట్యాపింగ్ కేసు వంటి వాటితో కక్ష సాధింపు చర్యలకు దిగుతుంది. ఈ నేపథ్యంలో కాంగ్రెస్ కూటమి మద్దతిస్తున్న జస్టిస్ సుదర్శన్ రెడ్డికి సపోర్టుగా బీఆర్ఎస్ నిలుస్తుందా? లేక జాతీయ స్థాయిలో మిత్రత్వం సాధించుకునేందుకు బీజేపీ మద్దతిచ్చిన రాధాకృష్ణన్ కు అండగా నిలుస్తుందా? అన్నది చూడాల్సి ఉంది. కానీ తెలంగాణ వాదికా? లేక ఇతరులకా? అన్నది తేల్చుకోవాల్సి ఉంది.

### కేటీఆర్ మాత్రం..

అయితే కేటీఆర్ మాత్రం రేవంత్ రెడ్డి ప్రతిపాదించిన అభ్యర్థికి తాము మద్దతివ్వబోమని కేటీఆర్ తెలిపారు. తాము ఏ కూటమిలో లేమని తమను ఎవరూ సంప్రదించలేదని ఆయన అనడంతో వారి మొగ్గు ఎటువైపు అన్నది అర్థమయింది. తెలంగాణ ప్రజల ఆకాంక్షలకు అనుకూలంగానే తమ వైఖరి ఉంటుందన్నిఆయన, బీసీ అభ్యర్థిని ఎందుకు బరిలోకి దించలేదని కేటీఆర్ ప్రశ్నించారు. అయితే దీనిపై ఇంకా నిర్ణయం తీసుకోలేదని, పార్టీలో చర్చించి నిర్ణయం తీసుకుంటామని కేటీఆర్ చెప్పడంతో కేసీఆర్ నిర్ణయం అనుకూలంగా ఉంటుందన్న ఉత్కంఠ నెలకొంది. చివరకు బీఆర్ఎస్ అగ్రనేత కేసీఆర్ నిర్ణయమే ఫైనల్ అవ్వడంతో ఎటు వైపు మొగ్గు చూపుతారన్నది ఆసక్తికరంగా మారింది.

### సుదర్శన్ రెడ్డికి మద్దతివ్వకపోతే పార్టీ సెంటిమెంట్ పునాదులు మరింత బలహీనం

సుదర్శన్ రెడ్డికి మద్దతివ్వకపోవడానికి బీఆర్ఎస్ ఏ కారణాలు చెప్పినా అది బీఆర్ఎస్ పార్టీ సెంటిమెంట్ రాజకీయ పునాదుల్ని మరింత బలహీనం చేస్తుంది. తెలంగాణ బిడ్డ డిల్లీ స్థాయి పదవికి పోటీ చేస్తూంటే కనీసం మద్దతివ్వరా అన్న ప్రశఅన వస్తుంది. ఇప్పటికే బీజేపీని విమర్శించేందుకు బీఆర్ఎస్ నేతలు ఆసక్తి చూపించడం లేదు. బీజేపీలో విలీనం గురించి చర్చలు జరుగుతున్నాయన్న ప్రచారం జరుగుతోంది. ఇలాంటి సమయంలో బీఆర్ఎస్ కు ఈ ఎన్నిక లిట్మస్ టెస్టుగా మారింది. బీజేపీ అభ్యర్థికి మద్దతుగా ఓటేసినా ఎన్నికలను బహిష్కరించినా బీఆర్ఎస్ పలుకుబడి ప్రజల్లో మరింత తగ్గిపోతుంది.

# హెల్త్, లైఫ్ ఇన్సూరెన్స్‌పై జీఎస్టీ లేనట్టే

18 శాతం పన్ను పరిధిలోకి వస్తాయి. ఈ మార్పుల వల్ల 12 శాతం శ్లాబులో ఉన్న దాదాపు 99 శాతం వస్తువులు 5% శ్లాబులోకి, అదేవిధంగా, 28% పన్ను పరిధిలో ఉన్న సుమారు 90% వస్తువులు 18% శ్లాబులోకి రానున్నాయి. దీంతో వినియోగదారులపై భారం గణనీయంగా తగ్గుతుందని అంచనా వేస్తున్నారు.

అయితే, పొగాకు ఉత్పత్తులు, కొన్ని రకాల విలాసవంతమైన వస్తువులపై (సిన్ గూడ్స్) ప్రస్తుతం ఉన్న అధిక పన్నుల విధానం కొనసాగుతుంది. వీటితో పాటు లగ్జరీ కార్లను కూడా 40% పన్ను శ్లాబు పరిధిలోకి తీసుకురావాలని మంత్రుల బృందం సిఫార్సు చేసింది. బీహార్ ఉప ముఖ్యమంత్రి సామ్రాట్ చౌదరి అధ్యక్షతన గురువారం జరిగిన జీవోఎం సమావేశంలో ఈ కీలక నిర్ణయం తీసుకున్నారు. కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖ సమర్పించిన ప్రతిపాదనలను క్షుణ్ణంగా పరిశీలించిన తర్వాత మంత్రులు ఏకాభిప్రాయానికి వచ్చారు. ఈ సమావేశంలో ఉత్తరప్రదేశ్ ఆర్థిక మంత్రి సురేశ్ కుమార్ ఖన్నా, పశ్చిమ బెంగాల్ ఆర్థిక మంత్రి చంద్రిమ భట్టాచార్య, కర్ణాటక రెవెన్యూ మంత్రి కృష్ణ బైరే గౌడ, కేరళ ఆర్థిక మంత్రి కేఎన్ బాలగోపాల్ తదితరులు పాల్గొన్నారు. ఈ కొత్త విధానం పన్నుల వ్యవస్థను సులభతరం చేయడంతో పాటు వ్యాపార నిర్వహణను సులభతరం చేస్తుందని అధికారులు తెలిపారు.

# ఎస్సీ వర్గీకరణ ముసాయిదా ఆర్డినెన్స్‌కు ఆమోదం

కేటాయిస్తూ సీఆర్డీఏ చేసిన ప్రతిపాదనలకు మంత్రివర్గం ఆమోదం తెలిపింది. దీంతో పాటు, అమరావతిలో కొత్తగా అసెంబ్లీ భవనాన్ని రూ.617 కోట్లతో, హైకోర్టు భవనాన్ని రూ.786 కోట్లతో నిర్మించేందుకు పరిపాలన అనుమతులు మంజూరు చేసింది. ఈ నిర్ణయాలతో రాజధాని నిర్మాణ పనులు మళ్లీ వేగం పుంజుకోనున్నాయని స్పష్టమవుతోంది.వ్యవసాయ, సాగునీటి రంగాలకు కూడా ప్రభుత్వం పెద్దపీట వేసింది. ధాన్యం కొనుగోలు ప్రక్రియను సులభతరం చేసేందుకు మార్క్‌ఫెడ్ ద్వారా రూ.1000 కోట్ల రుణం సమీకరించేందుకు కేబినెట్ ఆమోదం తెలిపింది. అదేవిధంగా, పోలవరం ఎడమ కాల్వ పనులకు రీటెండర్‌కు, పుంగనూరు బ్రాంచ్ కెనాల్ లైనింగ్ పనులకు కూడా ఆమోద ముద్ర వేసింది. సామాజిక న్యాయం దిశగా మరో కీలక అడుగు వేస్తూ, ఎస్సీ వర్గీకరణకు సంబంధించిన ముసాయిదా ఆర్డినెన్స్‌కు కేబినెట్ ఆమోదం తెలిపింది. పర్యావరణ పరిరక్షణ లక్ష్యంగా 'ఏపీ సర్క్యులర్ ఎకానమీ, వేస్ట్ రీసైక్లింగ్ పాలసీ 4.0'ను కూడా మంత్రివర్గం ఆమోదించింది. అనంతపురం జిల్లాను సౌర, పవన విద్యుత్ కేంద్రంగా తీర్చిదిద్దే ప్రాజెక్టులకు, రాష్ట్రంలో పర్యాటక ప్రాజెక్టుల కోసం భూముల కేటాయింపునకు కూడా కేబినెట్ పచ్చజెండా ఊపింది. రాష్ట్ర అధికార భాషా సంఘం పేరును మార్చే ప్రతిపాదనను కూడా మంత్రివర్గం అంగీకరించింది. సమావేశం అనంతరం మంత్రి కొలుసు పార్థసారథి మాట్లాడుతూ, ఈ నిర్ణయాలు రాష్ట్ర సర్వతోముఖాభివృద్ధికి దోహదపడతాయని తెలిపారు. మంత్రులంతా ప్రజలతో మమేకమై, దూకుడుగా పనిచేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు దిశానిర్దేశం చేశారని ఆయన వివరించారు.

# ఇంజినీరింగ్ కాలేజీల్లో ఫీజుల పెంపుపై కొత్త గైడ్‌లైన్స్

ప్రభుత్వం స్పష్టం చేసింది.

### ర్యాంకింగ్‌లు, నిబంధనల అమలు..

జాతీయ, అంతర్జాతీయ ర్యాంకింగ్‌లు, అలాగే ప్రభుత్వ నిబంధనల అమలు స్థాయి కూడా పరిశీలనలోకి తీసుకోబడతాయి. నిబంధనలను విస్మరిస్తున్న కళాశాలలకు అధిక ఫీజు మంజూరు కానే అవకాశం లేదని అధికారులు హెచ్చరించారు. ఈ కొత్త విధానం వల్ల విద్యార్థులకు మేలు జరుగనుందని నిపుణులు చెబుతున్నారు. అధిక ఫీజులు వసూలు చేయాలంటే కళాశాలలు తప్పనిసరిగా విద్యా నాణ్యతను పెంచుకోవాలి. దీని వలన ప్రతి కళాశాల మెరుగైన విద్యా ప్రమాణాల కోసం పోటీ పడుతుందని భావిస్తున్నారు. ఈ విధానం ద్వారా విద్యా రంగంలో పారదర్శకత పెంచి, వాణిజ్య ధోరణిని తగ్గించడమే ప్రభుత్వ ప్రధాన ఉద్దేశ్యమని స్పష్టం చేస్తున్నారు. అంతే కాకుండా రాబోయే రోజుల్లో ఫీజుల నిర్ణయంలో ఎన్బీఏ, ఎన్ఏఏసీ వంటి అక్రిడిటేషన్ ప్రమాణాలు, ఇండస్ట్రీలతో భాగస్వామ్యం, స్టార్టప్స్, ఇన్నోవేషన్ ప్రోత్సాహం వంటి అంశాలను కూడా పరిగణనలోకి తీసుకునే అవకాశముందని ప్రభుత్వం సంకేతాలు ఇచ్చింది.

## రష్యా అధ్యక్షుడు పుతిన్‌ను

# కలిసిన జైశంకర్

మాస్కో (ప్రశ్న న్యూస్) భారత విదేశాంగ శాఖ మంత్రి ఎస్. జైశంకర్ గురువారం మాస్కోలోని క్రెమ్లిన్‌లో రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్‌తో సమావేశమయ్యారు. ఇరు దేశాల మధ్య జరగనున్న వార్షిక శిఖరాగ్ర సమావేశానికి సన్నాహాలు, అంతర్జాతీయ పరిణామాలు, ముఖ్యంగా ఉక్రెయిన్‌లోని తాజా పరిస్థితులపై ఈ భేటీలో చర్చించినట్లు జైశంకర్ స్వయంగా వెల్లడించారు. ఈ మేరకు ఆయన తన సోషల్ మీడియా ఖాతాలో పోస్ట్ చేశారు.

ఈ సమావేశంలో భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పంపిన శుభాకాంక్షలను పుతిన్‌కు అందజేసినట్లు జైశంకర్ తెలిపారు. భారత్, రష్యాల మధ్య జరగనున్న వార్షిక నాయకత్వ శిఖరాగ్ర సమావేశానికి సంబంధించిన ఏర్పాట్లు చురుగ్గా జరుగుతున్నాయని పుతిన్‌కు వివరించినట్లు పేర్కొన్నారు.

ఈ భేటీకి ముందు రష్యా మొదటి ఉప ప్రధాని డెనిస్ మాంటురోవ్, విదేశాంగ మంత్రి సెర్గీ లావ్రోవ్‌లతో తాను జరిపిన చర్చల వివరాలను కూడా పుతిన్ దృష్టికి తీసుకెళ్లినట్లు ఆయన వివరించారు. ప్రస్తుత అంతర్జాతీయ పరిస్థితులు, ముఖ్యంగా ఉక్రెయిన్‌లో ఇటీవల చోటుచేసుకుంటున్న పరిణామాలపై అధ్యక్షుడు పుతిన్ తన అభిప్రాయాలను, విశ్లేషణను పంచుకున్నారని జైశంకర్ పేర్కొన్నారు. పుతిన్ అందించిన విశ్లేషణను తాను అభినందిస్తున్నట్లు తెలిపారు. ఇరు దేశాల మధ్య వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని మరింత ముందుకు తీసుకెళ్లే దిశగా ఈ సమావేశం జరిగినట్లు స్పష్టమవుతోంది. వార్షిక శిఖరాగ్ర సమావేశానికి ముందు జరిగిన ఈ ఉన్నత స్థాయి భేటీ ప్రాధాన్యత సంతరించుకుంది.

# వాళ్లు నాపై కక్షగట్టారు

కార్యాలయంలో ఈ ఎన్నిక నిర్వహించారని, సాంకేతికంగా ఇది తప్పు అని పేర్కొన్నారు. టీబీజీకేఎస్ గౌరవ అధ్యక్షురాలిగా పదేళ్ల పాటు కార్మికులకు సేవలు అందించే అవకాశం లభించడం తన అదృష్టంగా భావిస్తున్నానని ఆమె తెలిపారు. అదే సమయంలో కొత్తగా ఎన్నికైన కొప్పుల ఈశ్వర్‌కు శుభాకాంక్షలు తెలిపారు.తెలంగాణ ఉద్యమంలో సింగరేణి కార్మికులను ఏకతాటిపైకి తెచ్చి పోరాటంలో భాగస్వాములను చేయడంలో తాను ముందుండి పని చేశానని కవిత గుర్తు చేసుకున్నారు. 2015లో టీబీజీకేఎస్ జనరల్ బాడీ సమావేశంలో 11 ఏరియాల నుంచి వచ్చిన 1000 మంది సభ్యుల సమక్షంలో తనను గౌరవ అధ్యక్షురాలిగా ఎన్నుకున్నారని, అప్పట్లో అన్ని నిర్ణయాలు తీసుకునే అధికారాన్ని తనకు కట్టబెట్టారని ఆమె తెలిపారు. ప్రస్తుతం కొందరు తనపై కుట్రలు పన్నుతున్నారని వారే తనను వేధింపులకు గురి చేస్తున్నారన్నారు. కార్మికుల ఐక్యతను దెబ్బతీయడమే వారి లక్ష్యంగా కనిపిస్తోందని కవిత ఆవేదన వ్యక్తం చేశారు. పార్టీలో జరుగుతున్న అంతర్గత పరిణామాలను తాను ప్రశ్నించడం వల్లే తనపై కక్షగట్టారని కవిత పేర్కొన్నారు. కేసీఆర్‌కు రాసిన లేఖ లీక్ చేసిన కుట్రదారులు ఎవరో బయటపెట్టాలని తాను కోరినందుకు తనను వేధింపులకు గురి చేస్తున్నారని ఆమె ఆరోపించారు. గౌరవ అధ్యక్షురాలిగా ఉన్నా లేకపోయినా కార్మికుల కుటుంబంలో ఒక సభ్యురాలిగా ఎల్లప్పుడూ అండగా ఉంటానని కవిత హామీ ఇచ్చారు. తన పదవీకాలంలో కార్మికుల కోసం చేసిన కృషిని కవిత వివరించారు. ఉమ్మడి రాష్ట్రంలో నిలిపివేసిన డిపెండెంట్ ఉద్యోగాలను కేసీఆర్‌ను ఒప్పించి తిరిగి కారుణ్య నియామకాల పేరుతో పునరుద్ధరించానని తెలిపారు. తద్వారా 19,463 మంది యువతకు ఉద్యోగాలు లభించాయని సంతోషం వ్యక్తం చేశారు. సకల జనుల సమ్మెలో పాల్గొన్న కార్మికులకు ప్రభుత్వ ఉద్యోగులతో సమానంగా తెలంగాణ ఇంక్రిమెంట్ ఇప్పించానని చెప్పారు. దాంతో పాటు రూ. 10 లక్షలకు పైబడిన హౌసింగ్ లోన్‌పై వడ్డీ చెల్లింపు, క్వార్టర్స్‌కు ఉచిత కరెంట్, ఉచిత ఏసీ, ఫీ రీయింబర్స్ మెంట్, ఆప్షనల్ సెలవులు, కార్పొరేట్ వైద్య సదుపాయాలు వంటి అనేక పథకాలను అమలు చేయడంలో క్రియాశీలంగా పని చేశానని ఆమె వివరించారు.

# కేబుల్ టచ్ చేస్తే మీటర్ పేలిపోది

విద్యుత్ షాక్‌లతో నగరంలో అనేక మంది ప్రాణాలు కోల్పోతున్నారు. రామంతపూర్‌లో ఏకంగా ఆరుగురు కృష్ణాష్టమి వేడుకలో విద్యుత్ షాక్ తగిలి ప్రాణాలు కోల్పోయారు. ఆ తరువాత ఘటనలలో అనేక మంది గాయపడ్డారు. ఇటీవల ఈ రెండు ఘటనలే కాదు గతంలో నగరంలో అనేక ప్రాంతాల్లో హైటెన్షన్ వైర్లు తగిలి ప్రాణాలు కోల్పోయినవారు ఎంతో మంది ఉన్నారు. తాజాగా ఓకేసారి ఆరుగురు చనిపోవడం పెను సంచలనంగా మారింది. ఈ విషాదాన్ని సీరియస్‌గా తీసుకున్న తెలంగాణ సర్కార్ బాధ్యులపై చర్యలు తీసుకోవాలంటూ ఆదేశించడం, రంగంలోకి దిగిన విద్యుత్ షాక్ అధికారులు, కారణం కేబుల్ వైర్లే నంటూ ఆరోపిస్తూ పలు ప్రాంతాల్లో కేబుల్ వైర్లు కట్ చేయడం చకచకా జరిగిపోయాయి.ఎప్పుడైతే కేబుల్ వైర్ కట్ అయ్యిందో అత్యంత వేగంగా పరిణామాలు మారిపోయాయి. కేబుల్ ఆపరేటర్లు యూనిన్ రంగంలోకి దిగి, కేబుల్ వైర్లు కట్ చేయడం ఆపకపోతే హైదరాబాద్ వ్యాప్తంగా ఇంటర్ నెట్ సేవలు బంద్ చేస్తామంటూ హెచ్చరించింది. నగరంలోని అనేక ప్రాంతాల్లో ఇంటర్ నెట్ సేవలు సైతం గంటల తరబడి నిలిచిపోయాయి. ఇంటర్ నెట్‌పై ఆధారపడ్డ లక్షల మంది వినియోగదారులను దృష్టిలో పెట్టుకుని ప్రభుత్వం సైతం దిగిరాక తప్పలేదు. ఆపరేటర్లతో చర్చలు జరిపి, కేబుల్ వైర్లు కట్ చేకుండా ఆపడంతో సమస్య తాత్కాలికంగా సద్దుమణిగిన విషయం తెలిసిందే. అయితే ఇక్కడ కొత్త ట్విస్ట్ ఏంటంటే ప్రభుత్వం ఆదేశించినట్లు, కేబుల్ ఆపరేటర్లు చెప్పినట్లు నగరవ్యాప్తంగా కేబుల్ వైర్లు క్రమబద్ధీకరించడం సాధ్యమేనా.? అలా సాధ్యమైన పనైతే ఇన్నాళ్లు ఎందుకు లైట్ తీసుకున్నారు. సాధ్యం కాని పని అయితే ఇప్పుడెందుకు డైవర్షన్ టెక్నిక్‌ప్లే చేస్తున్నారనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.హైదరాబాద్ నగరంలో కోటిన్నర మందికిపైగా జనాభా నివసిస్తున్నారు. లక్షన్నర మంది కేబుల్ ఆపరేటర్లు ఇంటర్ నెట్ సరఫరా చేసే వివిధ కంపెనీలలో విధులు నిర్వహిస్తున్నారు. అయితే నగరవ్యాప్తంగా కేబుల్ వైర్లు దాదాపు తొంభై శాతంపైగా విద్యుత్ స్తంభాలపై ఆదారపడే ఇంటర్ నెట్ సేవలు అందిస్తున్నాయి. కొన్ని దశాబ్దాలుగా ఇదే కొనసాగుతోంది. విద్యుత్ శాఖ సీఎండీ నుంచి క్రింది స్థాయి అధికారులు వరకూ అందరికీ తెలిసిన బహిరంగ రహస్యమే. కానీ చూసీచూడనట్లుగా విద్యుత్ శాఖాధికారులు వ్యవహరిస్తూనే వచ్చారు. అవకాశం ఇచ్చారు కాదా, మనమెందుకు ఆగాలి అన్నట్లుగా కేబుల్ ఆపరేటర్లు సైతం ప్రత్యామ్నాయ వ్యవస్థ ఏర్పాటు చేసుకోకుండా, విద్యుత్ వైర్లు, విద్యుత్ స్తంభాలకు సమాంతరంగా ఇంటర్ నెట్ కేబుల్ వైర్లు లక్షల మీటర్ల మేరా ఏర్పాటు చేశారు. ఇవన్నీ తొలగించి, సింగిల్ ఫైబర్ లైన్ వేస్తామంటూ తాజాగా ఆపరేటర్లు చెబుతున్నప్పటికీ ఆచరణ సాధ్యం కానిదనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. విద్యుత్ షాక్‌లకు కారణం కేబుల్ వైర్లు మాత్రమే కాదనే విషయం విద్యుత్ శాఖ అధికారులకు తెలుసు. విద్యుత్ సరఫరా నిర్వహణలో లోప్షాలు ఉన్నాయనే వాస్తవాలు వారికి తెలుసు. కానీ తాత్కాలికంగా ఆపరేటర్లపై నెపం వేయడంతో విద్యుత్ షాక్ విషయం ప్రక్కదారి పట్టింది అనే వాదనలు వినిపిస్తున్నాయి. ఆపరేటర్లు సైతం తామేం తక్కువ తినలేదన్నట్లు గంటల వ్యవధిలో ప్రభుత్వాన్ని దారిలోకి తెటచ్చిమరీ, పంతం నెగ్గించుకున్నారు. కానీ మీడియా ముందు హామీ ఇచ్చినట్లుగా నగర వ్యాపంగా విద్యుత్ స్తంభాలపై ఆధారపడకుండా సింగల్ ఫైబర్ వ్యవస్ద ఏర్పాటు చేయడం అసాధ్యమనే వాదనలు వినిపిస్తున్నాయి. కమిట్‌మెంట్ ఇచ్చినట్లుగా కేబుల్ వ్యవస్ద మారితే సంతోషించదగ్గ పరిణామమే కానీ, తప్పు మాది కాదంటే మాది కాదన్నట్లుగా తప్పించుకునేందుకు అటు విద్యుత్ శాఖ, ఇటు కేబుల్ ఆపరేటర్లు చేతులు దులుపుకున్నాం కాదా అని సరిపెట్టుకుంటే మళ్ళీ వరుస షాక్‌లతో అమాయకులు ప్రాణాలు కోల్పోక తప్పదనే వాదనలు వినిపిస్తున్నాయి.

# కాళేశ్వరం రిపోర్టుపై హైకోర్టులో హెూరాహెూరీ వాదనలు

పేర్కొన్నారు.కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణం చట్టపరంగా, సాంకేతిక, ఆర్థిక నిబంధనలకు అనుగుణంగా జరిగిందని తెలిపారు. కానీ కమిషన్ ఈ అంశాలను పట్టించుకోలేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రాజకీయ కక్ష సాధింపు ఉద్దేశంతో కమిషన్‌ను ఏర్పాటు చేసిందని వాదించారు. నివేదిక ప్రభుత్వానికి అనుకూలంగా రూపొందించారని నివేదికలో తమ ప్రతిష్టకు భంగం కలిగించే విధంగా ఆరోపణలు చేయడం, తమకు సరైన నోటీసులు ఇవ్వకపోవడం, సాక్షులను ప్రశ్నించే అవకాశం కల్పించకపోవడం సహజ న్యాయ సూత్రాలకు వ్యతిరేకమని కేసీఆర్ తరపు లాయర్ వాదించారు.అడ్వొకేట్ జనరల్ సుదర్శన్ రెడ్డి ప్రభుత్వం తరపున వాదనలు వినిపించారు. కమిషన్ నివేదిక ఆధారంగా 60 పేజీల సమగ్ర నివేదిక రూపొందించినట్లు కోర్టుకు తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విలేకరుల సమావేశంలో నివేదిక వివరాలను ప్రకటించారని, ఈ నివేదికను త్వరలో అసెంబ్లీలో చర్చించేందుకు ప్రభుత్వం సన్నాహాలు చేస్తోందని తెలిపారు. పిటిషనర్లు తియన కేసీఆర్, హరీశ్ రావు అసెంబ్లీ సభ్యులుగా ఉన్నందున, చర్చలో వారి అభిప్రాయాలను వ్యక్తం చేసే అవకాశం ఉంటుందని తెలిపారు. కాళేశ్వరం ప్రాజెక్టులోని మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీల నిర్మాణంలో లోపాలు, డిజైన్ సమస్యలు ఉన్నాయని నేషనల్ డామ్ సేఫ్టీ అథారిటీ నివేదిక స్పష్టం చేసిందని అందుకే కమిషన్ ఏర్పాటైందని ప్రభుత్వం తెలిపింది. కమిషన్ 16 నెలల పాటు విచారణ జరిపి, 116 మందిని ప్రశ్నించి, జులై 31, 2025న 665 పేజీల నివేదికను ప్రభుత్వానికి సమర్పించిని తెలిపారు.విచారణలో ఈ నివేదికపై చర్యలు తీసుకుంటారా అని న్యాయమూర్తి ప్రశ్నించారు. ఇంకా ఎలాంటి చర్యలు తీసుకోలేదని, అసెంబ్లీలో చర్చించిన తర్వాతే ప్రభుత్వం నిర్ణయం తీసుకుంటుందన్నారు. కమిషన్ నివేదికను ఎప్పుడు అసెంబ్లీలో పెడతారని హైకోర్టు ప్రశ్నించింది. ప్రభుత్వాన్ని అడిగి చెబుతానని లాయర్ చెప్పారు. శుక్రవారం లేదా సోమవారం చెబుతానని చెప్పడంతో నేటి కల్లా చెప్పాలని తదుపరి విచారణను శుక్రవారానికి వాయిదా వేశారు.కాళేశ్వరం రిపోర్టులో కేసీఆర్, హరీష్ రావుతో పాటు అప్పటి ఆర్థిక మంత్రిగా చేసిన ఈటల రాజేందర్ పై కూడా చర్యలు తీసుకోవాలని సిఫారసులు ఉన్నాయి. అలాగే నిబంధనలు ఉల్లంఘించిన అధికారులపైనా చర్యలు తీసుకోవాలని సిఫారసు చేశారు. ఈ నివేదికను ప్రతి ఎమ్మెల్యేకు ఇస్తామని.. అసెంబ్లీతో పాటు మండలిలోనూ కూలంకుషంగా చర్చిద్దామని రేవంత్ ప్రకటించారు. ఈ చర్చకు కేసీఆర్ కూడా రావాలన్నారు. చర్చించిన తర్వాత ఏం చర్యలు తీసుకోవాలన్న సభే నిర్ణయిస్తుందని సీఎం రేవంత్ చెబుతున్నారు. ఇదే వాదనను హైకోర్టుకు అడ్వకేట్ జనరల్ తెలిపే అవకాశం ఉంది.

# ముఖ్యమంత్రిపై దాడి ఎఫెక్ట్

న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్) ఢిల్లీ ముఖ్యమంత్రి రేఖా గుప్తాపై దాడి జరిగిన 24 గంటల్లోనే కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఢిల్లీ పోలీస్ విభాగానికి కొత్త అధిపతిని నియమిస్తూ గురువారం ఉత్తర్వులు జారీ చేసింది. సీనియర్ ఐపీఎస్ అధికారి సతీశ్ గోల్చాను ఢిల్లీ నూతన పోలీస్ కమిషనర్‌గా నియమిస్తూ కేంద్ర హెూం మంత్రిత్వ శాఖ ప్రకటించింది. ప్రస్తుతం ఢిల్లీ జైళ్ల శాఖ డైరెక్టర్ జనరల్‌గా సేవలు అందిస్తున్న సతీశ్ గోల్చా 1992 బ్యాచ్‌కు చెందిన ఐపీఎస్ అధికారి. ఆయన నియామకానికి సంబంధించిన ఉత్తర్వులను హెూం మంత్రిత్వ శాఖ నేడు (ఆగస్టు 21) విడుదల చేసింది. "సమర్థ అధికారి ఆమోదంతో సతీశ్ గోల్చాను ఢిల్లీ పోలీస్ కమిషనర్ పదవిలో నియమించడం జరిగింది. ఆయన బాధ్యతలు స్వీకరించిన నాటి నుంచి తదుపరి ఉత్తర్వులు వెలువడే వరకు ఈ పదవిలో కొనసాగుతారు" అని ఆ ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. ఆగస్టు 1న తాత్కాలిక కమిషనర్‌గా బాధ్యతలు చేపట్టిన ఎస్‌బీకే సింగ్ స్థానంలో గోల్చా నియమితులయ్యారు. కాగా, బుధవారం సివిల్ లైన్స్‌లోని తన అధికారిక నివాసంలో ప్రజా వినతుల స్వీకరణ కార్యక్రమంలో పాల్గొన్న ముఖ్యమంత్రి రేఖా గుప్తాపై దాడి జరిగిన విషయం తెలిసిందే.

# బీజేపీ భావజాల శత్రువు, డీఎంకే రాజకీయ శత్రువు

నుండి పోటీ చేస్తామని విజయ్ తెలిపారు. ఈ సభకు రాష్ట్రవ్యాప్తంగా వేలాది మంది మద్దతుదారులు భారీఎత్తున హాజరయ్యారు. పార్టీ స్థాపించిన తర్వాత ఏర్పాటు చేసిన రెండో పెద్ద రాష్ట్ర స్థాయి సమావేశం ఇదే కావడం గమనార్హం. ముఖ్యంగా తన రాజకీయం గురించి వివరిస్తూ విజయ్ ఉపమానాలు వాడారు. "సింహం ఒకటే ఉంటుంది. అది గర్జించినప్పుడు ఎనిమిది కిలోమీటర్ల దూరం వరకు ప్రతిధ్వనిస్తుంది. నక్కలు ఎన్నో ఉన్నా రాజు మాత్రం సింహమే" అని అన్నారు. ఇది తన పార్టీ ప్రత్యేకతను సూచిస్తుందని వ్యాఖ్యానించారు. 2026లో టీవీకే పార్టీ అన్ని నియోజకవర్గాల్లో పోటీ చేస్తుందని పరోక్షంగా సూచించారు.విజయ్ మాట్లాడుతూ బీజేపీ మన భావజాల శత్రువు, డీఎంకే మన రాజకీయ శత్రువు అని స్పష్టంగా ప్రకటించారు. టీవీకే పార్టీ ఎవరికీ భయపడదని, అవినీతి గుంపుల కింద నడిచే సంస్థ కాదని ఆయన స్పష్టం చేశారు. ఫాసిస్ట్ బీజేపీని, విషపూరిత డీఎంకేను ఎదుర్కోవడానికి తమిళులు సిద్ధంగా ఉన్నారని ఆయన పిలుపునిచ్చారు. ఏ బానిస పొత్తులోనూ చేరాల్సిన అవసరం లేదని తమ పొత్తు స్వార్థపూరితం కాదని ఆత్మగౌరవంతో కూడినది అవుతుందని అన్నారు. అలానే ప్రధాని నరేంద్ర మోడీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వంపై విజయ్ విరుచుకుపడ్డారు. కచ్చతీవు దీవిని తమిళ మత్స్యకారులకు తిరిగి ఇవ్వాలని డిమాండ్ చేశారు. నీట్ పరీక్షను రద్దు చేయాలని మరోసారి స్పష్టం చేశారు. మత్స్యకారుల అరెస్టులు సహా పలు అంశాలను కేంద్రం నిర్లక్ష్యం చేస్తోందని విమర్శించారు.

### డీఎంకే పాలనపై విమర్శలు..

స్టాలిన్ అంకుల్ మహిళలకు రూ.1,000 ఇస్తే సరిపోతుందా.? ఏడుస్తున్న ఆ మహిళల శబ్దాలు మీకు వినిపిస్తున్నాయా? రైతులు, మత్స్యకారులు మోసపోతున్నారు. మీరు చాలా తప్పు చేస్తున్నారు" అని ఆయన ఘాటుగా విమర్శించారు. అంతే కాకుండా ఎంజీఆర్ మరణానంతరం తొలిసారిగా అన్నాడీఎంకేను విజయ్ బహిరంగంగా విమర్శించారు. ఎంజీఆర్ స్థాపించిన పార్టీని ఎవరు రక్షిస్తున్నారు? ఇప్పుడు పార్టీ ఏ స్థితిలో ఉంది అనేది చెప్పనవసరం లేదు అని అన్నారు. ఒక రాజకీయ నాయకుడు నిజాయితీగా ఉన్నాడా అనేదే ముఖ్యం. అతను నటుడా కాదా అనేది పెద్ద విషయం కాదు. రాజకీయ నాయకులందరూ తెలివైన వారు కాదు, నటులందరూ వెర్రివారు కాదు" అని విజయ్ స్పష్టం చేశారు. తన రాజకీయ ప్రయాణం ప్రారంభం నుండి ఎదురైన అనుభవాలను గుర్తుచేసుకున్న విజయ్, ప్రజల కోసం మాత్రమే రాజకీయాల్లోకి వచ్చానని అన్నారు. నాకు వేరే పని లేదు, ప్రజలే నా శక్తి నేను ఎప్పటికీ ప్రజల పక్షాన నిలబడతాను అని విజయ్ బహిరంగ సభలో స్పష్టం చేశారు.

# ఆక్రమణలపై ఉక్కుపాదం

ఈ కూల్చివేతలు జరిగాయి. మొత్తం 16,000 చదరపు గజాల విస్తీర్ణంలోని అక్రమ కట్టడాలను హైడ్రా అధికారులు జేసీబీల సహాయంతో నేలమట్టం చేశారు. ఈ స్థలంలో కబ్జాకు గురైన 8,500 చదరపు గజాల విస్తీర్ణంలోని రెండు పార్కులు, 5,000 చదరపు గజాల రోడ్లతో పాటు, 300 గజాల ప్రభుత్వ స్థలంలో అక్రమంగా నిర్మించిన హెూటల్ షెడ్లను కూడా తొలగించారు. 'ప్రజావాణి' కార్యక్రమానికి వచ్చిన ఒక ఫిర్యాదు ఈ భారీ ఆపరేషన్‌కు కారణమైంది. జూబ్లీ ఎన్‌క్లేవ్ లేఅవుట్‌లోని పార్కును జైహింద్ రెడ్డి అనే వ్యక్తి కబ్జా చేశారంటూ స్థానికులు హైడ్రాకు ఫిర్యాదు చేశారు. దీంతో రంగంలోకి దిగిన అధికారులు క్షేత్రస్థాయిలో విచారణ జరిపి, ఆక్రమణలు నిజమేనని నిర్ధారించుకున్నారు. హైడ్రా కమిషనర్ రంగనాథ్ ఆదేశాల మేరకు గురువారం ఈ కూల్చివేతలను చేపట్టారు. భూమిని స్వాధీనం చేసుకున్న అనంతరం, పార్కుల చుట్టూ అధికారులు ఫెన్సింగ్ ఏర్పాటు చేసి, ప్రభుత్వ స్థలం అని తెలిపే బోర్డులను ఏర్పాటు చేశారు. ఈ కబ్జాలకు పాల్పడిన వారిపై పోలీస్ కేసులు కూడా నమోదు చేయనున్నట్లు అధికారులు స్పష్టం చేశారు. ఈ లేఅవుట్‌కు 1995లో అనుమతులు రాగా, 2006లో ప్రభుత్వం దీనిని రెగ్యులరైజ్ చేసింది.

## భద్రాచలం వద్ద 51.8

# అడుగులకు చేరిన నీటిమట్టం

భద్రాచలం (ప్రశ్న న్యూస్) భద్రాచలం వద్ద గోదావరి నది నీటిమట్టం 51.8 అడుగులకు చేరింది. ఎగువ ప్రాంతాల నుంచి వస్తున్న భారీ వరద, కురుస్తున్న విస్తారమైన వర్షాల కారణంగా గోదావరి ఉద్ధృతంగా ప్రవహిస్తోంది. నీటిమట్టం క్రమంగా పెరుగుతూ గురువారం సాయంత్రానికి 52 అడుగులకు చేరువైంది. భద్రాచలం నుంచి ఇతర ప్రాంతాలకు వెళ్లే ప్రధాన రహదారులపై వరద నీరు చేరడంతో రాకపోకలు నిలిచిపోయాయి. భద్రాచలంలోని స్నానఘట్టాల వద్ద వరద ఉద్ధృతి అధికంగా ఉంది. గోదావరి నీటిమట్టం 53 అడుగులకు చేరితే మూడో ప్రమాద హెచ్చరిక జారీ చేస్తారు. ప్రస్తుతం రెండో ప్రమాద హెచ్చరిక కొనసాగుతోంది. ఛత్తీస్‌గఢ్, చర్ల, దుమ్ముగూడెం, కూనవరం రహదారులపై నీరు నిలవడంతో రాకపోకలు నిలిచిపోయాయి. లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు హెచ్చరించారు.

## కరెంట్ కష్టాలతో

# అల్లాడుతున్న పాక్

కరాచీ (ప్రశ్న న్యూస్) పాకిస్థాన్‌ను రుతుపవన వర్షాలు ముంచెత్తుతున్నాయి. ముఖ్యంగా సింధ్ ప్రావిన్స్ రాజధాని కరాచీ నగరం జలదిగ్బంధంలో చిక్కుకుంది. కుండపోత వర్షాల కారణంగా నగరంలో బుధవారం నాటికి 11 మంది ప్రాణాలు కోల్పోగా, మరో 10 మంది గాయపడినట్లు స్థానిక మీడియా సంస్థ దున్యా న్యూస్ తెలిపింది

. వర్షాల ధాటికి నగరంలో విద్యుత్ వ్యవస్థ కుప్పకూలింది. దీంతో లక్షలాది మంది ప్రజలు రెండు రోజులుగా అంధకారంలోనే జీవనం సాగిస్తున్నారు. కరాచీలోని నార్త్ నాజిమాబాద్, గులిస్థాన్-ఎ-జౌహర్, డిఫెన్స్ వ్యూ, సుర్జాని, కోరంగి వంటి అనేక ప్రాంతాల్లో 48 గంటలకు పైగా విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. కొన్నిచోట్ల 45 గంటలుగా కరెంట్ లేకపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. గులిస్థాన్-ఎ-జౌహర్ ప్రాంతంలో 32 గంటలుగా విద్యుత్ లేకపోవడంతో స్థానికులు రోడ్లపైకి వచ్చి నిరసన తెలిపారు. ఇదే పరిస్థితి హైదరాబాద్ నగరంలోనూ నెలకొంది. లతీఫాబాద్, ఖాసిమాబాద్ ప్రాంతాల్లో 90 శాతం మేర విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడినట్లు జియో న్యూస్ వెల్లడించింది. వరద నీరు ఇళ్లలోకి చేరడంతో సుర్జాని ప్రాంతంలోని అనేక కుటుంబాలు ఇళ్ల పైకప్పులపైనే తలదాచుకోవాల్సిన దయనీయ పరిస్థితి ఏర్పడిందని సింధ్ గవర్నర్ కమ్రాన్ టెసోరి ఆవేదన వ్యక్తం చేశారు.

నగరంలో విద్యుత్ సంక్షోభమే అతిపెద్ద సవాలుగా మారిందని ఆయన అన్నారు. తమ గవర్నర్ హౌస్ ఫిర్యాదుల విభాగానికి ఒక్కరోజులోనే 11,000కు పైగా ఫిర్యాదులు అందాయని, వాటిలో అధికశాతం కరెంట్ కోతలకు సంబంధించినవేనని తెలిపారు. మరోవైపు, వర్షాల కారణంగా నగరంలోని ప్రధాన రహదారులన్నీ నీట మునిగాయని కరాచీ ట్రాఫిక్ పోలీసులు తెలిపారు. రాబోయే రోజుల్లో రుతుపవనాల తదుపరి దశ మరింత విధ్వంసం సృష్టించవచ్చని అధికారులు హెచ్చరిస్తుండటంతో ప్రజలలో ఆందోళన నెలకొంది.

# హద్దు మీరితే చట్టపరమైన చర్యలు

ముందు ఆమదాలవలస, గుంటూరు ఈస్ట్, అనంతపురం ఎమ్మెల్యేల వివాదాస్పద ప్రవర్తనపై అసంతృప్తి వెలిబుచ్చారు. అనంతపురం ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ జూనియర్ ఎన్టీఆర్, మంత్రి నారా లోకేష్‌పై చేసిన వివాదాస్పద ఆడియో వ్యాఖ్యలు సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి, దీనిపై చంద్రబాబు తీవ్రంగా స్పందించారు.చంద్రబాబు ప్రతి ఆరు నెలలకు ఎమ్మెల్యేలు, ఎంపీల పనితీరును సమీక్షిస్తున్నారు. ప్రజల నుంచి, పార్టీ కార్యకర్తల నుంచి సేకరించిన ఫీడ్‌బ్యాక్ ఆధారంగా సర్వేలు నిర్వహిస్తున్నారు. ఎమ్మెల్యేలతో ముఖాముఖి సమావేశాలు కూడా నిర్వహిస్తున్నారు. 21 నియోజకవర్గాల ఎమ్మెల్యేలతో ఇప్పటికే సమావేశాలు నిర్వహించారు ఎమ్మెల్యేలను ప్రజలతో సన్నిహితంగా ఉండాలని, పార్టీకి మంచి పేరు తీసుకురావాలని సూచిస్తున్నారు. గత వైసీపీ ప్రభుత్వంలో జరిగిన అవినీతి, వనరుల దోపిడీ వల్ల ప్రజలు ఆ పార్టీకి ఎన్నికల్లో గుణపాఠం చెప్పారని, టీడీపీ అదే తప్పిదం చేయకూడదని హెచ్చరిస్తూ వస్తున్నారు.ప్రజల విశ్వాసాన్ని కాపాడుకోవడం, కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించడం ఎమ్మెల్యేల బాధ్యత అని ప్రతి సందర్భంలోనూ చెబుతున్నారు.

పార్టీలో అంతర్గత విభేదాలు, గ్రూపు తగాదాలు పార్టీ ఇమేజ్‌కు నష్టం కలిగిస్తాయని, అటువంటి చర్యలను సహించేది లేదని స్పష్టం చేస్తున్నారు. జనసేన పార్టీ అధ్యక్షుడు పవన్ కళ్యాణ్, బీజేపీ నాయకులను కూడా తమ ఎమ్మెల్యేల పనితీరును సమీక్షించాలని సూచించారు. కొందరు జనసేన ఎమ్మెల్యేలపై కూడా అవినీతి ఆరోపణలు ఉన్నాయని, వారిని పవన్ కళ్యాణ్ క్రమశిక్షణలోకి తీసుకురావాలని గతంలో సూచించారు

.కూటమి ఎమ్మెల్యేలు 164 మంది ఉన్నారు. అదే సమయంలో నియోజకవర్గాల్లో వైసీపీకి చెందిన వారు కూడా టీడీపీ ఎమ్మెల్యేలతో కుమ్మక్క రాజకీయాలు చేస్తున్నారని అందుకే ఎమ్మెల్యేలుక ఎదురులేకుండా పోయిందన్న ఆరోపణలు వస్తున్నాయి. ఈ క్రమంలో వారు చట్టవిరుద్ధమైన పనులు చేస్తూ, అహంకారం చూపిస్తూ మీడియాలో హైలెట్ అవుతున్నారు. ఇది టీడీపీకి చెడ్డపేరు తెస్తోందని చంద్రబాబు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

# నారాయణపూర్ రిజర్వాయర్ నింపకుంటే ఆందోళన తప్పదు

- ఎల్లంపల్లి నీరు వృథా.. రైతులు దాహార్తిలో
- చొప్పదండి మాజీ ఎమ్మెల్యే : సుంకె రవిశంకర్
- భూ నిర్వాసితుల హామీలు ఎక్కడ ? - రవిశంకర్ ప్రశ్న





గంగాధర (ప్రశ్న న్యూస్)ఎల్లంపల్లి ప్రాజెక్టు నుంచి లక్షల క్యూసెక్కుల నీరు వృథా అవుతుంటే, రైతులు సాగునీటి కోసం ఎదురుచూస్తున్నారు. ఈ పరిస్థితిని కళ్లారా చూసి బిఆర్ఎస్ సీనియర్ నేత, చొప్పదండి మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. గురువారం నారాయణపూర్ రిజర్వాయర్‌ను రైతులు, పార్టీ నాయకులతో కలిసి పరిశీలించిన ఆయన మాట్లాడుతూ, "ఇప్పుడే రెండు పంపులు ఆన్ చేస్తే, మూడు నాలుగు రోజుల్లోనే రిజర్వాయర్ నిండిపోతుంది. దాంతో గంగాధర,చొప్పదండి, రామడుగు, మల్యాల, మేడిపల్లి,వేములవాడ తదితర మండలాల్లోని 1.50 లక్షల ఎకరాలకి సాగునీరు అందుతుంది" అని వివరించారు."గాంధీభవన్‌లో మాటల యుద్ధం మానుకో %–% రైతుల కోసం పని చేయి" ప్రభుత్వాన్ని, స్థానిక ఎమ్మెల్యే మేడిపల్లి సత్యంను లక్ష్యంగా చేసుకుని సుంకె మండిపడ్డారు. "గాంధీభవన్‌లో కూర్చొని ప్రెస్ మీట్లు పెడుతూ పెద్ద పెద్ద మాటలు మాట్లాడితే అభివృద్ధి రాదు. రైతులు నీళ్ల అడుగుతున్నారు, నువ్వు గాడిద మాటలు మాట్లాడుతున్నావ్. యూరియా కోసం రైతులు తిరుగుతుంటే నువ్వు ఎక్కడ?" అని ప్రశ్నించారు.భూ నిర్వాసితులకు హామీలు ఏమయ్యాయి? "ఎల్లంపల్లి ప్రాజెక్టు భూ నిర్వాసితులకు ఇచ్చిన హామీలు ఎక్కడ? ప్రజలు నిన్ను గెలిపించింది బోగట్టా మాటలు చెప్పమని కాదు" అంటూ సుంకె మండిపడ్డారు. తక్షణమే నారాయణపూర్ రిజర్వాయర్ నింపాలి. లేదంటే రైతుల కోసం ఉద్యమిస్తాం అని మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ హెచ్చరించారు.

# గో వృషభ పూజా పర్వదినం... పోలాల అమావాస్య"

భిన్నసంస్కృతులు, భాషలు, ధర్మాలు, ప్రజల కేంద్రస్థానమై, అఖండ మరియు అవిభాజ్యమైన సంస్కృతికి మూలాధారమైన భారతావని ప్రాచీన కాలంనుండీ వ్యవసాయ ప్రధాన దేశం కావడం గ్రామీణులలో అధిక సంఖ్యాకులు రైతుల కావడం, ఎడ్లు మరియు నాగళ్ళతో విడదీయరాని బంధం, అనుబంధాన్ని ఏర్పరచుకున్న రైతు వాటికి కృతజ్ఞతను ప్రకటించే వారసత్వ ఆచార క్రమంలో, ఏటా శ్రావణ మాస ముగింపు దినమైన అమావాస్యను 'పోలాల అమావాస్య'గా పండగ జరుపుకోవడం అనాదిగా వస్తున్న సత్సాంప్రదాయం. దీనిని గో, వృషభ ఉద్దిష్టమైన పర్వదినంగా భావిస్తారు. శ్రావణ కృష్ణ అమావాస్యను తెలుగు ప్రజలు "పోలామావాస్య లేక పోలాలామావాస్య"గా వ్యవహరిస్తారు. "పోల' అనగా కడుపునిండా మేతమేసి నీరు త్రాగి పనిపాట లేకుండిన ఎద్దు అని అర్థం. "అమా" అంటే అమావాస్య. పోలాలామావాస్య అంటే ఎద్దులను బాగా మేపే అమావాస్య అని అర్థం. పౌరాణిక గాథ ప్రకారం అంధకాసురుడు అనే రాక్షసుడు బ్రహ్మను గూర్చి తపస్సుచేసి, అనేక వరాలు పొంది, వరగర్వం చేత ఒకసారి పార్వతిని కామించడం జరిగింది. శివుడు భూలోకానికి వెళ్ళిన వేళ కనిపెట్టి, అంధకాసురుడు పార్వతి వద్దకు వెళ్ళి తన దుష్టచింతను తెలిపాడు. అదిగాంచి వాకిట కావలిగల నంది అంధకునితో యుద్ధానికి తలపడ్డాడు. ఇంతలో శివుడు వచ్చి విషయం తెలుసు కుని అంధకాసురిని సంహరించాడు. ఈసదర్భంలో నందికేశ్వరుడు చేసిన సాయానికి మెచ్చి శివుడు, నందిని ఏదైనా వరం కోరుకో మన్నాడు. శిలాదుడు పొలము కెక్కిరిస్తూండగా ఆది వృషభ రూపమున నేను, ఆయనకు దొరికిన రోజు శ్రావణ బహుళ అమావాస్య కనుక, ఆనాడు వృషభ పూజ చేస్తే ఫల ప్రదమయ్యేట్లు అనుగ్రహించ మమని వేడుకోగా శివుడు అనుగ్రహించాడని తెలుస్తున్నది. మాళవదేశంలో 'పోల' పండువగా, మహారాష్ట్రలో 'పిఠోరి అమావాస్యగా, ఆంధ్రదేశంలో 'పోలాంబ' వ్రతాచరణలు ఆచరణలో ఉన్నాయి. అలాగే పోలాల అమావాస్యతో ముడివడియున్న "పోలాంబ లేక పోలకమ్మ, పోలేరమ్మ" పేరుతో దేవీ పూజలు ఆచరించే నేపథ్యంలో, పెళ్లయి చాలా కాలమయినా సంతానం కలుగని స్త్రీలు, సంతానవతులైన స్త్రీలు ఈ వ్రతాన్ని ఆచరించడం సాంప్రదాయమై ఉంది. పిల్లలకు అకాల మృత్యు భయముండ కుండా పూజలు నిర్వహిస్తారు. సంతానం ఆయురారోగ్యాలతో ఉండటానికి కారణమైన గ్రామ దేవతల కరుణా కటాక్షాలు ఉండాలని, అందుకే మన పెద్దలు గ్రామ దేవతలను ప్రసన్నం చేసుకోవడానికి పండుగల రూపాలలో ఎన్నో అవకాశాలు కల్పించారు. మరి అటువంటి గ్రామ దేవతలలో పోలేరమ్మ ఒక ముఖ్యమైన దేవత. పోలాల అమావాస్య భక్తి శ్రద్ధలతో జరుపుకుని, అమ్మవారుగా కొలవబడే గౌరీదేవిని పూజించి, పిల్లలకు పసుపు కొమ్ము కట్టిన తోరములను కట్టే కార్యక్రమాలు ఆచరిస్తారు. పోలాల అమావాస్య వేడుకల నిర్వహణ సనాతన ఆచారంగా వస్తున్నది. పూజచేసే చోట ఆవుపేడతో అలికి, వరిపిండితో అందమైన ముగ్గువేసి, ఒక కందమొక్కను వుంచి, పసుపుకొమ్ము కట్టిన నాలుగు తోరాలను అక్కడ వుంచి, ముందుగా వినాయకుని పూజించి, తర్వాత ఆ కంద మొక్కలోకి మంగళగౌరీ దేవిని, సంతానలక్ష్మీ దేవినిగాని ఆవాహనచేసి షోడశోపచారాలతో అర్చించి, తొమ్మిది పూర్ణం, బూరెలు, గారెలు, తొమ్మిది రకాల కూరగాయలతో చేసిన పులుసు ఆమెకు నైవేద్యంగా సమర్పిస్తారు. తర్వాత బహు సంతానవతి అయిన పెద్ద ముత్తయిదువును పూజించి, కొత్తచీర, రవికల గుడ్డ పెట్టి, నైవేద్యం పెట్టని తొమ్మిది పూర్ణంబూర్లు, ఒక తోరాన్ని అమ్మవారికి వాయనంగా సమర్పించి దీవెనలు అందుకుంటారు. ఇలా చేస్తే పిల్లలు మృత్యువాత పడకుండా కలరా, మలేరియా , మశూచి మొదలైన వ్యాధులు రాకుండా పోచక్క తల్లి పిల్లలను కాపాడుతుందని విశ్వాసం.పోలాల అమావాస్య నాడు వ్యవసాయం కలవారు ఎద్దులకు పూజ చేస్తారు. వ్యవసాయం లేనివారు ఎద్దు బొమ్మలు మట్టితో చేసి వాటికి పూజ చేస్తారు. ఏరువాక (జ్యేష్ట) పౌర్ణమి నుండి వ్యవసాయ పనులతో తీరిక ఉండని ఎద్దులకు ఆటవిడుపుగా, రైతులు ఎద్దుల నాలుకలకు ఉప్పురాచి, నాగలి కట్టక, వ్యవసాయ పనులకు తాత్కాలికంగా విశ్రాంతి నొసంగి, ఎడ్లను రంగు రంగులతో అందంగా, ఆకర్షణీయంగా తీర్చిదిద్ది, అలంకరించి ,"వృషభోత్సవాన్ని" ఆనందోత్సాహాల మధ్య జరుపు కుంటారు. గ్రామదేవతను ఆరాధిస్తూ ... వ్యవసాయానికి సహకరించే పశు వులను పూజించే పర్వదినం కనుక ఇది ఎక్కువగా గ్రామీణ ప్రాంతాల్లో కనిపిస్తుంది. పోలాల అమావాస్య సందర్భంగా గృహిణులు మట్టితో ఎడ్లను, పశువుల కాపరి మృణ్మయ మూర్తులను తయారు చేసి, పూజలు నిర్వహిస్తారు. సర్వ బాధల, సకల రోగాల నివారణార్థం మరియు సర్వజనులు సుఖ శాంతులలో వర్ధిల్లాలని గ్రామ దేవతయైన పోచమ్మను ప్రార్థించి, ఆరాధించి, సువాసినులను తమ ఇళ్ళకు విందులకు ఆహ్వానించి, పోచమ్మతల్లి ప్రతిరూపా లాగా భావించి, కైమోడ్పులు, భోజన తాంబూల దక్షిణ, కట్నకానుకలతో సంతృప్తి పరచే ప్రత్యేక కార్యక్రమాలను భక్తిశ్రద్ధలతో ఆచరిస్తారు. ఈసందర్భంగా ముత్తయిదువలు పోటీలుపడి వంటకాలు తయారు చేయడం సనాతన ఆచారంలో భాగం.

# బ్రిటిషర్లకు సింహ స్వప్నం

విప్లవ వీరుడు అల్లూరి సీతారామరాజు గురించి తెలియని వారుండరు. మన్యం ప్రజల కోసం అలుపెరగని పోరాటం చేసి, వారి కోసం ప్రాణ త్యాగం చేసిన అమరుడైన అల్లూరి, అక్కడి ప్రజలకు దైవ సమానుడై, భారత స్వాతంత్ర్యం కోసం పోరాడిన యోధుడుగా, మన్యం వీరుడుగా, అగ్గి పిడుగుగా ప్రసిద్ధి గాంచిన పోరాట యోధుడు సీతారామరాజు. మన్యం ప్రజల హక్కుల కోసం, స్వాతంత్ర్యం కోసం పోరాడి 27 ఏళ్ల చిన్న వయసులోనే ప్రాణ త్యాగం చేసిన విప్లవ జ్యోతి అల్లూరి. ఆయన ఒక మహోజ్వల శక్తి. ఆయన జరిపిన సాయుధ పోరాటం స్వాతంత్ర్య ఉద్యమంలో ఒక ప్రత్యేక అధ్యాయం. మన్యం వాసుల కష్టాలను కడతేర్చటానికి, తెల్లదొరల దోపిడీని ఎదుర్కోవడానికి గిరిజనులకు అండగా నిలిచి పోరాటానికి సిద్ధ మై, చుట్టుపక్కల 30, 40 గ్రామాల ప్రజలకు రాజు నాయకుడయ్యాడు. పోలీసు స్టేషన్లపై దాడి చేసి ఆయుధాలు ఎత్తుకెళ్ళడంతో విప్లవం ప్రారంభమైంది. 1922 ఆగస్టు 19న మహారుద్రాభిషేకం చేసి చింతపల్లి పోలీసు దోపిడీకి నిశ్చయించుకొన్నారు. 1922 ఆగష్టు 22న మన్యంలో తిరుగు బాటు ప్రారంభం అయింది. రంపచోడవరం ఏజన్సీలోని చింతపల్లి పోలీసు స్టేషనుపై 300 మంది విప్లవ వీరులతో రాజు దాడిచేసి, రికార్డులను చింపివేసి, తుపాకులు, మందుగుండు సామాగ్రిని తీసుకు వెళ్ళారు. మొత్తం 11 తుపాకులు, 5 కత్తులు, 1390 తుపాకీ గుళ్ళు, 14 బాయొనెట్లు తీసుకువెళ్ళారు. ఏమేం తీసుకు వెళ్ళారో రికార్డు పుస్తకంలో రాసి, రాజు సంతకం చేసాడు. అదే ఉత్సాహంతో మరుసటి రోజే శరభన్నపాలెం వెళ్ళి, భోజనాలు చేసి ఆ రాత్రే ఆగష్టు 23న – కృష్ణదేవు పేట పోలీసు స్టేషనును ముట్టడించి, ఆయుధాలను తీసుకు వెళ్ళారు. ముందుగా పోలీసులను భయపెట్టి బయటకు పంపేశారు. 7 తుపాకులు, కొన్ని మందుగుండు పెట్టెలు మాత్రం లభించాయి. ఆగష్టు 24న – వరుసగా మూడవ రోజు – రాజవొమ్మంగి పోలీసు స్టేషనుపై దాడి చేసారు. అయితే ఈసారి పోలీసుల నుండి కొద్దిపాటి ప్రతిఘటన ఎదురైంది. అక్కడ ఆయుధాలు దోచుకోవడమే కాక, అక్కడ బందీగా ఉన్న వీరయ్య దొరను కూడా విడిపించారు. ఈ మూడు దాడులలోను మొత్తం 26 తుపాకులు, 2500కు పైగా మందుగుండు సామాగ్రి వీరికి వశమయ్యాయి. రామరాజు పోరాటంలో అత్యంత సాహసో పేతమైనది అడ్డతీగల పోలీసు స్టేషనుపై అక్టోబర్ 15న జరిపిన దాడి. మొదటి దాడులవలె కాక ముందే సమాచారం ఇచ్చి మరీ చేసిన దాడి ఇది. అక్టోబర్ 19న రంపచోడవరం స్టేషనును పట్టపగలే ముట్టడించారు. 4మాసాల విరామం తర్వాత1923 ఏప్రిల్ 17న రాజు కొద్దిమంది అనుచరులతో అన్నవరంలో ప్రత్యక్షమయ్యాడు. రాజు బృందం స్టేషనుకు వెళ్ళారు. విప్లవకారులు 1923 జూన్ 10న ధారకొండ, కొండకంబేరు మీదుగా మల్కనగిరి వెళ్ళి పోలీసు స్టేషను, ట్రెజరీపై దాడి చేసారు .2-9-1923న రామవరం ప్రాంతానికి కమాండర్‌గా ఉన్న అండర్‌వుడ్ సైనికులకు, మన్యం వీరులకు భీకరమైన పోరాటం జరిగింది. సెప్టెంబర్ లో రాజు ముఖ్య అనుచరుడైన గాము మల్లుదొర పోలీసులకు దొరికి పోయాడు. సెప్టెంబరు 22న విప్లవ కారులు పాడేరు పోలీస్ స్టేషన్‌పై దాడి చేశారు. అక్టోబరు 26న గూడెం సైనిక స్థావరంపై దాడి చేశారు.

మన్యం ప్రజలు ఎన్ని బాధలు పడుతున్నారో వివరించి, వారికి ఈ బాధలనుండి విముక్తి ప్రసాదించడానికి తాను లొంగి పోవాలని నిశ్చయించు కున్నట్లు చెప్పాడు. తనను ప్రభుత్వానికి పట్టి ఇచ్చినవారికి పదివేల రూపాయల బహుమతి లభిస్తుందని, కనుక తనను ప్రభుత్వానికి పట్టి ఇమ్మని కోరాడు. కాని తాను అటువంటి నీచమైన పని చేయ జాలనని మునసబు తిరస్కరించాడు. తరువాత,1924 మే 7న కొయ్యూరు గ్రామ సమీపం నుండి, ఒక పశువుల కాపరి ద్వారా తనున్న చోటును పోలీసులకు కబురు పంపాడట. ఏటి ఒడ్డున స్నానం చేస్తూ ఉండగా పోలీసులు చుట్టుముట్టి రాజును బంధించారు. కొయ్యూరులో విడిది చేసి ఉన్న మేజర్ గుడాల్ వద్ద రాజును హాజరు పరిచారు. బందీగా ఉన్న అల్లూరి సీతారామ రాజును (ఒక చెట్టుకు కట్టివేసి) ఏ విచారణ లేకుండా గుడాల్ కాల్చి చంపాడు.

# ఆదరణ కరువైన తోలుబొమ్మలాట

సినిమాలు, టి.వి.లు లేని రోజుల్లో వృత్తి కళాకారుల ప్రదర్శనలకు ప్రజలు బ్రహ్మరథం పట్టేవారు. అలిసి పోయిన పల్లె ప్రజలకు జానపదుల ప్రదర్శనలు సేదతీర్చేవి. గ్రామాల్లో జానపద కళాకారులు వివిధ రకాలైన ప్రదర్శనలు ఇచ్చేవారు. ముందు తరాలవి శ్రమైక జీవన విధానం. కష్టజీవులే ఎక్కువ మంది. రోజంతా కాయకష్టం చేసి ఇళ్లకు చేరిన వారి అలసట తీర్చి వారికి సాంత్వన చేకూర్చే కళా రూపాలే జనపదాలు. అలాంటి వాటిలో తోలు బొమ్మలాట ప్రధానమైనది. తోలు బొమ్మలాట ఒక జానపద కళారూపం. తాను స్వయంగా అనుకరించలేని జానపదుడు కావ్యాల్లోనూ, పురాణాల్లోను వర్ణింపబడిన పాత్రల ఆహార్య విశేషాలను స్వయంగా సృష్టించు కున్నాడు. తన భాషతో ఆ మూగ చిత్రాలకు ప్రాణం పోశాడు. రకరకాల విన్యాసాలను వాటి చేత చేయించాడు. తాను స్వయంగా వెనుకనుండి ఈ పాత్రలను కదిలించాడు. కదులుతున్న ఆ జీవంలేని బొమ్మలతో జీవ నిబద్ధమైన ఒక దృశ్యాన్ని ప్రదర్శించడంలోనే జానపదుడి కళాత్మకత దాగి ఉంది. సుసంపన్న మైన హిందూ ఇతిహాసాలను తెర మీదకి తెచ్చిన ఒక గొప్ప ప్రక్రియ తోలు బొమ్మలాట. ఒక సామూహిక సంగీత, నాట్య ప్రదర్శన కళారూపమైన తోలు బొమ్మలాట, జానపదుని మొదటి రంగస్థల ప్రదర్శన కళారూపాన్ని గుర్తించవచ్చు. పూర్వం రాజాస్థానాల లోని పండితులు తమ ప్రభువులను సంతోష పెట్టడానికి బొమ్మలను తయారు చేసి మానవులుగా నటింపచేస్తే సృజనాత్మకంగా ఉంటుందని భావించి తోలు బొమ్మలను తయారుచేసి, తెల్లటి పంచెను తెరగా అమర్చి, దానిపైన దీపం కాంతిలో బొమ్మల నీడలను పడేటట్లు చేసి బొమ్మలాటను ప్రదర్శించేవారు. ఈ విధంగా తోలు బొమ్మలాట పుట్టిందని, ఈ ఆట పండితుల చేత మెరుగులు దిద్దుకున్నదని, చెప్పడానికి అమర కోశం లోని శ్లోకాలను నిదర్శనంగా పేర్కొనవచ్చు. మహా భారతంలో తోలు బొమ్మలాట ప్రస్తావన ఉంది. భగవద్గీతలో సత్వ, తమో, రజో గుణాలు మూడు దారాలని, అవి పరమాత్ముని చేత మానవ జీవన గమనంలో లాగబడు తుంటాయని చెప్పబడింది. మానవుడు బొమ్మ అయితే అతనికున్న సూత్రాలు ఈ మూడు గుణాలు. ఆడించేవాడు జగన్నాటక సూత్రధారి అన్న అర్థంలో ఉన్న ఈ భాగం తోలు బొమ్మలాటలకు సంబంధించిన ప్రస్తావన. భారతీయ జానపద ప్రదర్శన కళల్లో అతి ప్రాచీనమైన దృశ్య రూపకానికి చెందినది తోలు బొమ్మలాట. క్రీ.పూ 3 వ శతాబ్దం నాటికే తెలుగు దేశంలో తోలు బొమ్మలాట ప్రచారంలో ఉన్నట్లు తెలుస్తోంది. చరిత్రకారుల ప్రకారం తోలు బొమ్మలు క్రీ.పూ 2500 సం.నకు పూర్వం, పురాతన నాగరికత అయిన హరప్పా, మొహంజోదారో కొన్ని వేల కిలోమీటర్ల వరకూ వ్యాపించినట్లు చెపుతారు. క్రీ.పూ 3 వ శతాబ్దానికి చెందిన అశోకుని శిలా శాసనాల్లో జంబూ ద్వీపానికి బొమ్మలాట ప్రదర్శన రంగంగా ఆపాదించారు. పతంజలి మహాభాష్యంలో తన కాలపు వినోద సాధనాలను వివరిస్తూ మూడు ప్రధానమైన వాహికలను వివరిస్తూ వాటిలో బొమ్మలాట ఒక ప్రధనమైన వాహిక అని వివరించారు.తేరి గాథ అను బౌద్ధ గ్రంథంలో బొమ్మలాటకు సంబంధించిన ప్రస్తావన ఉంది. వాత్సాయనుని కామసూత్రాల్లో బొమ్మలలోని రకాలు, బొమ్మలాటల్లోని తేడాలు చర్చింప బడినాయి. కన్యలను ఆకర్షించడానికి బొమ్మలాటల ప్రదర్శన అవసరమని వాత్సాయనుని వివరణ.? నాటకానికి, తరువాత పరోక్షంగా తోలుబొమ్మలాట సినిమాకు మూలమైంది. కదలికలోని ఆనందం కనుక్కున్న మనిషి ఆలోచనలో నుండి పుట్టిందే బొమ్మలాట. స్థిరత్వం నుండి చలనం వైపుకు పయనించడంలో భాగంగా ప్రాచీన మానవుడు బొమ్మలాటను సృష్టించు కున్నాడు. కథ చెప్పడం మొదలైన తరువాత ఆ కథలోని పాత్రలు తెరమీద కనిపిస్తే, నటిస్తే చూడాలన్న జనపదుడి తపనలో నుండి బొమ్మలాట పుట్టింది. బొమ్మలతో ఆడుకోవడం అతి ప్రాచీన కళ. కొయ్యబొమ్మ లాటలు, కట్టెబొమ్మ లాటలు, తొడుగు బొమ్మలాటలు, తళ్ళబొమ్మ లాటలు, బుట్టబొమ్మ లాటలు, తోలుబొమ్మ లాటలు అని బొమ్మలాటలు అనేకము ఉన్నాయి. రంగస్థలంపై పొడవాటి గుంజలపై తెల్లటి వస్త్రాన్ని లేదా పంచెను ముందు భాగంలో గట్టిగా లాగి కడతారు. తెర భూమి నుండి నిలువుగా ఉండకుండా కొంచెం ఏటవాలుగా కడతారు. ఈ విధంగా కట్టడం వల్ల బొమ్మలను ఆడించే టప్పుడు బొమ్మలకు కాళ్ళు అడ్డు తగలకుండా ఉంటుంది. తోలు బొమ్మల ప్రతిబింబాలు సరిగ్గా తెరపై పడడానికి తెరలోపలి నుండి పూర్వం కాగడాలు ఉపయోగించేవారు. విద్యుత్ సౌకర్యం అభివృద్ధి చెందిన తర్వాత ఎక్కువ కాంతిని ఇచ్చే విద్యుత్ బల్బులను వాడుతున్నారు. ప్రదర్శన సంబంధమైన కదలికలకు అనుగుణంగా ప్రధాన గాయకుడు పాడుతూ వుంటే, మిగిలిన వారు వంతలుగా పాడుతారు. వంతల్లో స్త్రీలు ప్రధానంగా ఉంటారు. రాగం తీయడం, ముక్తాయింపు, సంభాషణ ధోరణిలో స్త్రీగొంతు ముఖ్యపాత్ర వహిస్తుంది. స్త్రీ పాత్రలకు స్త్రీలే పాడతారు. తోలు బొమ్మలాటలో సామాజిక స్థితిగతులకు దర్పణంగా నిలిపి, పాత్రల ద్వారా సమాజంలో ఉండే దురాచారాలను, మూఢ నమ్మకాలను ఎండగడతారు. ఇందులో సామెతలు, లోకోక్తులు, పొడుపు కథలు, నీతికథలు మొదలైనవి చోటు చేసుకుంటాయి.

# కవ్వాల్‌లో పల్లె దవాఖాన కావాలి

మంచిర్యాల,: జన్నారం మండలంలోని కవ్వాల్ గ్రామ ప్రజలు తమ గ్రామంలో పల్లె దవాఖాన ఏర్పాటు చేయాలని కోరారు. ఉమ్మడి కవ్వాల్ గ్రామపంచాయతీలో సుమారు 3600 మంది జనాభా ఉన్నారని, సబ్ సెంటర్ కామన్ పల్లిలో ఉండటం వల్ల డయాబెటిస్, బీపీ రోగులు, వృద్ధులు మందుల కోసం ఎక్కువ దూరం వెళ్లలేని పరిస్థితి ఉందని తెలిపారు. ప్రభుత్వం స్పందించి వెంటనే పల్లె దవాఖానను ఏర్పాటు చేయాలని వారు విజ్ఞప్తి చేశారు.

# పబ్జీ ఆడొద్దని మందలించిన తండ్రి..

## కొడుకు సూసైడ్

నిర్మల్, : పబ్జీ ఆడొద్దని తండ్రి మందలించడంతో కొడుకు ఆత్మహత్య చేసుకున్న విషాద ఘటన నిర్మల్ జిల్లా భైంసాలో చోటు చేసుకుంది. హైదరాబాద్‌కు చెందిన ఖేతి సంతోష్ కుటుంబం భైంసాకు వలస వెళ్లి చిరు వ్యాపారం చేసుకుంటున్నారు. ఆయన కుమారుడు రిషేంద్ర (13) పబ్జికి బానిసయ్యాడు. పబ్జీ ఆడొద్దని తండ్రి మందలించడంతో మనస్తాపం చెంది ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నారు.

# ఉరి వేసుకుని యువకుడి ఆత్మహత్య

ఆసిఫాబాద్, : ఆసిఫాబాద్ పట్టణంలోని శివకేశవ మందిర్ కాలనీలో నివాసం ఉంటున్న రాజస్థాన్ రాష్ట్రానికి చెందిన ముకేష్ నాయక్ (30) గురువారం ఇంట్లో ఫ్యాన్ కు ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. స్థానికులు పోలీసులకు సమాచారం అందించగా, కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. మృతికి గల కారణాలు ఇంకా తెలియాల్సి ఉంది.

# నిద్రలోనే పాముకాటు..

## 11 ఏళ్ల విద్యార్థి మృతి

సిర్పూర్, : కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా పెంచికలపేట మండలం ఎల్లూరు గ్రామానికి చెందిన 11 ఏళ్ల కొడుప నవదీప్ అనే విద్యార్థి రాత్రి ఇంట్లో నిద్రిస్తున్నప్పుడు పాము కాటుకు గురయ్యాడు. కాగజ్ నగర్ ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రథమ చికిత్స అనంతరం మంచిర్యాల ఆసుపత్రికి తరలించే క్రమంలో బాలుడు మృతి చెందాడు. సిర్పూర్ టి మండలం గిరిజన బాలుర ఆశ్రమ పాఠశాలలో ఆరో తరగతి చదువుతున్న నవదీప్, ఇటీవల హోమ్ సిక్ లో భాగంగా సొంత గ్రామానికి వచ్చాడు. బాలుడి మృతితో తల్లిదండ్రులు తీవ్ర విషాదంలో మునిగిపోయారు.

# ఇందిరమ్మ కాలనీలో

## డబుల్ బెడ్ రూమ్ గృహ ప్రవేశం



జగిత్యాల, : జగిత్యాల అర్బన్ హౌసింగ్ ఇందిరమ్మ కాలనీలో మిట్టపల్లి సాయిప్రసాద్-నాగరాణి దంపతుల డబుల్ బెడ్ రూమ్ గృహ ప్రవేశ కార్యక్రమంలో జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ పాల్గొన్నారు. 21/8/2025న జరిగిన ఈ కార్యక్రమంలో ఆయన నూతన గృహ యజమానులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్పర్సన్ అడువాల జ్యోతి లక్ష్మణ్ కూడా పాల్గొన్నారు.

# ములకలపల్లి మీదుగా భద్రాచలం ప్రయాణం

భద్రాచలం, : వెంకటాపురం టు తిమ్మంపేట ములకలపల్లి మార్గం మూసివేయబడటంతో, భద్రాచలం వెళ్లేవారు ములకలపల్లి మీదుగా పాల్వంచ, భద్రాచలం మార్గాన్ని ఉపయోగించాలని సూచించబడింది. తప్పనిసరిగా ప్రయాణించాల్సిన వారు ఈ ప్రత్యామ్నాయ రోడ్డు మార్గాన్ని అనుసరించవచ్చు.

# మూడవ ప్రమాద హెచ్చరికకు చేరువలో గోదావరి

కొత్తగూడెం, : భద్రాచలం గోదావరి ఉధృతి క్రమక్రమంగా పెరుగుతుంది. రాత్రి 48 అడుగులు దాటడంతో జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ రెండో ప్రమాద హెచ్చరిక జారీ చేశారు. కాగా, గురువారం ఉదయం 9 గంటలకు నీటిమట్టం 50.90 అడుగుల వద్ద ప్రవహిస్తోంది. నీటి ప్రవాహం ఇలాగే కొనసాగితే 53 అడుగుల వద్ద మూడో ప్రమాద హెచ్చరిక జారీ చేశారు.

# ఆగస్టు 28 వరకు బీఏఎస్ దరఖాస్తులు



ఇల్లందు, : భద్రాచలం ఐటీడీఏ పీఓ బి. రాహుల్ ఒక ప్రకటనలో, ఖమ్మం జిల్లాలోని బెస్ట్ అవైలబుల్ స్కూళ్లలో 3, 5, 8వ తరగతుల్లో మిగిలిన సీట్లను కోయ, గోండు, నాయకపోడు వంటి గిరిజన విద్యార్థులతో భర్తీ చేయనున్నట్లు తెలిపారు. 3వ తరగతిలో నాలుగు, 5, 8 తరగతుల్లో రెండేసి సీట్లు ఖాళీగా ఉన్నాయని, ఈనెల 30న లాటరీ ద్వారా విద్యార్థులను ఎంపిక చేస్తారని, ఒక కుటుంబం నుంచి ఒకరికి మాత్రమే అవకాశం ఉంటుందని, అర్హులైన విద్యార్థులు ఈనెల 28లోగా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

# గోదావరి ఉధృతి..

## దుమ్ముగూడెంలో రాకపోకలకు అంతరాయం

పినపాక, : తూరుబాక వద్ద తాత్కాలిక డైవర్షన్ రహదారిపై వరద నీరు చేరడంతో వాహనాల రాకపోకలు పూర్తిగా నిలిచిపోయాయి. భద్రాచలం నుంచి దుమ్ముగూడెం, చర్ల, వెంకటాపురం మండలాలకు ఈ రహదారే ప్రధాన మార్గం. అధికారులు వాహనాలను ఆంధ్రలోని ఎటపాక నుంచి ములకపాడు వరకు మళ్లించారు. గోదావరి వరద పెరగడంతో పర్ణశాలకు వెళ్లే ప్రధాన రహదారిపై నీరు నిలిచి రాకపోకలు స్తంభించాయి.

## గిరిజన బాలికల పాఠశాల సందర్శించిన ఎమ్మెల్యే ఆదినారాయణ

అశ్వారావుపేట, అశ్వారావుపేట నియోజకవర్గం దమ్మపేట మండలం పెద్దగొల్లగూడెం గిరిజన బాలికల ఆశ్రమ ఉన్నత పాఠశాలను ఎమ్మెల్యే జారె ఆదినారాయణ గురువారం సందర్శించారు. పాఠశాల ఆవరణలో ఉపాధ్యాయులతో కలిసి మొక్కలు నాటి, విద్యార్థులకు అందిస్తున్న విద్యావిధానం గురించి తెలుసుకున్నారు. విద్యార్థులతో కలిసి అల్పాహారం చేస్తూ, వారికి అందిస్తున్న భోజన నాణ్యతను స్వయంగా తనిఖీ చేశారు. విద్యార్థులకు అసౌకర్యం కలిగితే బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.



మన వంటింట్లో ఎన్నో సహజ ఔషధాలు దాగున్నాయి.. మీరు తరచుగా జలుబు, ఇన్ఫెక్షన్లతో బాధపడుతుంటే.. పచ్చి వెల్లుల్లి మీకు అద్భుతంగా సహాయపడుతుంది. దీనికి బలమైన యాంటీ బాక్టీరియల్, యాంటీవైరల్ లక్షణాలు ఉన్నాయి. దీనిని రెగ్యులర్‌గా తీసుకోవడం వల్ల ఎన్నో సమస్యల నుంచి బయటపడొచ్చు. వెల్లుల్లిలో ఎన్నో ఔషధ గుణాలు దాగున్నాయి.. వెల్లుల్లి మన ఆహార రుచిని పెంచడమే కాకుండా.. ఇది అనేక అద్భుతమైన ఆరోగ్య ప్రయోజనాలను కలిగి ఉన్న సహజ సూపర్‌ఫుడ్ కూడా.

## రెండే రెండు రెబ్బలు తింటే
# డాక్టర్‌తో పని ఉండదిక..

వెల్లుల్లిని ఉడికించి తిన్నా.. లేదా పచ్చిగా.. ఇలా ఎలా తిన్నా మంచిదే.. కానీ పచ్చి వెల్లుల్లి తినడం వల్ల మీకు మరిన్ని పోషకాలు లభిస్తాయని ఆయుర్వేద నిపుణులు చెబుతున్నారు. మీ రోగనిరోధక శక్తిని పెంచడం నుండి గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరచడం వరకు, ఇది మీ శరీరానికి మంచిదిగా చెబుతున్నారు. అందుకే.. మీ దినచర్యలో పచ్చి వెల్లుల్లిని చేర్చుకుంటే అద్భుతమైన ప్రయోజనాలను పొందవచ్చు. వెల్లుల్లిలో విటమిన్లు, ఖనిజాలు, ఇతర పోషకాలు సమృద్ధిగా ఉంటాయి. ఇది విటమిన్ సి, విటమిన్ బి6, మాంగనీస్, ఇతర పోషకాలకు మంచి వనరు. ఇది తక్కువ కేలరీలు కలిగి ఉంటుంది.. ఆరోగ్యానికి చాలా ఉపయోగకరంగా ఉంటుందని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. మీరు తరచుగా జలుబు, ఇన్ఫెక్షన్లతో బాధపడుతుంటే, పచ్చి వెల్లుల్లి మీకు సహాయపడుతుంది. ఇది బలమైన యాంటీ బాక్టీరియల్, యాంటీవైరల్ లక్షణాలను కలిగి ఉంటుంది.. ఇది మీ శరీరం వ్యాధులతో పోరాడటానికి సహాయపడుతుంది. ఒక అధ్యయనం ప్రకారం, పచ్చి వెల్లుల్లిలో అల్లిసిన్ అనే సమ్మేళనం ఉంటుంది. ఇది మీ రోగనిరోధక శక్తిని పెంచుతుంది. హానికరమైన బ్యాక్టీరియాను దూరంగా ఉంచుతుంది. పోషకాహార నిపుణుల ప్రకారం.. వెల్లుల్లి క్రమం తప్పకుండా తినడం వల్ల జలుబు, ఫ్లూ, ఇతర ఇన్ఫెక్షన్ల తీవ్రత తగ్గుతుంది. అధిక రక్తపోటు సైలెంట్ కిల్లర్.. అయితే.. పచ్చి వెల్లుల్లి దానిని నియంత్రణలో ఉంచడంలో సహాయపడుతుంది. వెల్లుల్లి రక్త నాళాలను సడలించి రక్త ప్రసరణను మెరుగుపరుస్తుందని, తద్వారా గుండె జబ్బుల ప్రమాదాన్ని తగ్గిస్తుందని అధ్యయనాలు చెబుతున్నాయి. వెల్లుల్లి హృదయ సంబంధ సమస్యలను నివారించడంలో ప్రభావవంతంగా ఉంటుందని పరిశోధనలు సూచిస్తున్నాయి. ఇది చెడు కొలెస్ట్రాల్‌ను తగ్గిస్తుంది.. మంచి కొలెస్ట్రాల్‌ను స్థిరంగా ఉంచుతుంది.. తద్వారా మొత్తం గుండె ఆరోగ్యాన్ని ప్రోత్సహిస్తుంది. మన శరీరం నిరంతరం ఆహారం, కాలుష్యం, ఇతర వనరుల నుండి విష పదార్థాలకు గురవుతూ ఉంటుంది. పచ్చి వెల్లుల్లి హానికరమైన పదార్థాలను బయటకు పంపడం ద్వారా మీ కాలేయాన్ని శుభ్రపరచడంలో సహాయపడుతుంది. ఇందులో సల్ఫర్ సమ్మేళనాలు కూడా ఉంటాయి. ఇవి హెవీ మెటల్ పాయిజనింగ్ నుంచి రక్షించాయి. కాలేయం, మూత్రపిండాలు వంటి అవయవాలకు జరిగే నష్టాన్ని తగ్గిస్తాయి. ఆరోగ్యకరమైన ప్రేగు మొత్తం ఆరోగ్యానికి చాలా ముఖ్యం. వెల్లుల్లి జీర్ణక్రియను మెరుగుపరచడంలో ముఖ్యమైన పాత్ర పోషిస్తుంది. ఇది జీర్ణ ఎంజైమ్‌ల ఉత్పత్తిని పెంచుతుంది, ఇది మీ శరీరం ఆహారాన్ని మరింత సమర్థవంతంగా జీర్ణం చేసుకోవడానికి సహాయపడుతుంది. అలాగే, దాని యాంటీ బాక్టీరియల్ లక్షణాలు హానికరమైన గట్ బాక్టీరియాను నియంత్రణలో ఉంచుతాయి. మంచి బ్యాక్టీరియా పెరుగుదలకు మద్దతు ఇస్తాయి. డాక్టర్ బన్సాల్ ప్రకారం.. వెల్లుల్లిలో ఫ్రీ రాడికల్స్‌తో పోరాడే యాంటీఆక్సిడెంట్లు ఉంటాయి. ఈ ఫ్రీ రాడికల్స్ కణాల నష్టం.. వృద్ధాప్యానికి కారణమవుతాయి. పచ్చి వెల్లుల్లిని క్రమం తప్పకుండా తీసుకోవడం వల్ల కడుపు.. కొలొరెక్టల్ క్యాన్సర్ వంటి కొన్ని క్యాన్సర్ల ప్రమాదాన్ని తగ్గించవచ్చని పరిశోధనలు చెబుతున్నాయి. ఇది కణ ఉత్పరివర్తనను నిరోధిస్తుంది. కణితి పెరుగుదలను నెమ్మదిస్తుంది. పచ్చి వెల్లుల్లి రెండు రెబ్బలను ఉదయాన్నే తింటే చాలా మంచిది.. అయితే.. పచ్చి వెల్లుల్లి ఘాటైన రుచి మీకు నచ్చకపోతే.. ఈ చిట్కాలను అనుసరించండి. దానిని కోసి లేదా చూర్ణం చేసి తినడానికి ముందు 10 నిమిషాలు అలాగే ఉంచండి. ఇది అల్లిసిన్ మొత్తాన్ని సక్రియం చేస్తుంది. ఘాటైన రుచిని సమతుల్యం చేయడానికి తేనెతో కలపండి. తేలికపాటి రుచి కోసం స్మూతీలు లేదా సలాడ్లలో జోడించండి.

## నిద్రలో అకస్మాత్తుగా
# ఊపిరి ఆగిపోయినట్లు అనిపిస్తుందా?



ఇది నిశబ్దంగా మన నిద్రను భంగం కలిగిస్తుంది. తద్వారా దీర్ఘకాలిక అలసటకు దారితీస్తుంది. శ్వాస అకస్మాత్తుగా ఆగిపోయినప్పుడు వెంటనే మెలకువ వచ్చేస్తుంది. సరైన నిద్ర లభించదు. ఫలితంగా, పొద్దున్నే లేచిన తర్వాత తలనొప్పిగా ఉండడం, నీరసం, మూడ్ సరిగా ఉండకపోవడం. నిద్ర లేమికీ, శారీరక మానసిక ఆరోగ్యానికీ మధ్య ఉన్న సంబంధం గురించి అవగాహన ఏర్పడవలసిన అవసరాన్ని గతంలో కరోనా మహమ్మారి తెలియజేసింది. ఈ రోజుల్లో చాలా మందికి రకరకాల అనారోగ్య సమస్యలు వెంటాడుతున్నాయి. ప్రతి ఒక్కరికి నిద్ర అవసరం. నిద్రలేమి వల్ల ఎన్నో అనారోగ్య సమస్యలు వస్తుంటాయి. ప్రతి ఒక్కరికి సరైన నిద్ర లేకుంటే డయాబెటిస్‌తో పాటు కార్డియో వాస్క్యులర్ డిసీజెస్, బ్లడ్ ప్రెషర్ ఇష్యూస్, మెంటల్ హెల్త్ ఇష్యూస్ వంటివాటికి కారణం కావచ్చు. నిద్రిస్తున్న సమయంలో గొంతు భాగంలో ఉన్న కండరాలు ఎక్కువగా రిలాక్స్ అవుతాయి. దీంతో నాలుక లేదా టాన్సిల్స్ లాంటి మృదు కణ జాలాలు ఉండే భాగాలు గాలి వెళ్లే ద్వారాన్ని అడ్డుకుంటాయి. దీన్నే అబ్?స్ట్రక్టివ్? స్లీప్? ఆప్నియా అంటాం. ఈ బ్లాకేజీ కండిషన్? కొన్ని సెకండ్ల నుంచి ఒక నిమిషం పాటు ఉంటుంది. ఈ సమయంలో మెదడుకు ఆక్సిజన్ తక్కువ అందుతుంది. అలాగే ఊపిరి పీల్చుకోవడంలో ఇబ్బందిగా మారుతుంది. ఇది కొన్ని క్షణాలపాటే ఉండడం వల్ల దీనిని పెద్దగా ఎవరు గమనించి ఉండదరు. ఇది గాఢనిద్రలోకి వెళ్లకుండా అప్పుడప్పుడు అకస్మాత్తుగా మెలకువ వస్తూ ఉంటుంది. తద్వారా శరీరానికి సరిపడా నిద్ర ఉండదు. ఊపిరి తీసుకోవడంలో కలిగే ఈ ఇబ్బందులు లేదా ఆప్నియాలు ఒక్కరాత్రిలోనే పది నుంచి వందలసార్లు కూడా వస్తాయి. చాలా మందికి నిద్రలో గురక వస్తుంటుంది. దీని వల్ల చాలా మందికి ఇబ్బందిగా ఉంటుంది. దాంతో పక్కనవాళ్లు ఇబ్బంది పడడం సహజం. కానీ, గురక వల్ల ఎంతసేపు నిద్రపోయినా వాళ్లకు విశ్రాంతి తీసుకున్నట్టు అనిపించదు. కానీ, ఈ సమస్యను చాలామంది గుర్తించరు. తమంతట తాముగా గుర్తించలేరు కూడా. దీనిని అబ్‌స్ట్రక్టివ్ స్లీప్ ఆప్నియా (ఒఎస్?ఎ) అంటారు. ఇది నిశబ్దంగా మన నిద్రను భంగం కలిగిస్తుంది. తద్వారా దీర్ఘకాలిక అలసటకు దారితీస్తుంది. శ్వాస అకస్మాత్తుగా ఆగిపోయినప్పుడు వెంటనే మెలకువ వచ్చేస్తుంది.

సరైన నిద్ర లభించదు. ఫలితంగా, పొద్దున్నే లేచిన తర్వాత తలనొప్పిగా ఉండడం, నీరసం, మూడ్ సరిగా ఉండకపోవడం, డిప్రెషన్ వంటివి కూడా కలుగవచ్చు. నిద్ర లేమి సమస్య పెరుగుతున్న కొద్దీ బ్రెయిన్ తో చేసే పనుల్లో సామర్థ్యం తగ్గుతుందని తెలుస్తోంది. పైగా రోజులు గడిచే కొద్దీ ఇది ఇంకా పెరుగుతూనే ఉంటుంది. అంతేకాదు ముున్ముందు మరిన్ని సమస్యలు చుట్టుముట్టే ప్రమాదం ఉందని, ఇదో సంకేతామని వైద్యులు చెబుతున్నారు. కానీ మన శరీరంలో అప్పుడప్పుడు ఏర్పటే సంకేతాలను అర్థం చేసుకుంటే జీవితాన్ని మరింత ముందుకు తీసుకెళ్లవచ్చని వైద్యులు చెబుతున్నారు.

# అల్లం-నిమ్మకాయ టీతో ఆ సమస్యలకు చెక్..

కొంతమంది తిన్న తర్వాత కడుపులో అసౌకర్యానికి గురవుతారు. కడుపు ఫుల్ అయినప్పుడు లేదా కారంగా ఉండే ఆహారం తిన్నప్పుడు ఇలాంటి సమస్య తలెత్తుతుంది. కానీ అలాంటి సమయంలో మీ కడుపును కూల్ చేయడానికి, ఆహారాన్ని వేగంగా జీర్ణం చేయడానికి కొన్ని మార్గాలు ఉన్నాయి. అల్లం-నిమ్మకాయ టీ అనేది రుచికరమైన, ఆరోగ్యకరమైన డ్రింక్. ఇది అనేక ప్రయోజనాలను కలిగి ఉంది. ఇది జీర్ణక్రియను మెరుగుపరచడంలో, రోగనిరోధక శక్తిని పెంచడంలో, నొప్పి నుండి ఉపశమనం పొందడంలో సహాయపడుతుంది. అల్లం-నిమ్మకాయ టీ ఈ సమస్యలకు చక్కని పరిష్కారం. జీర్ణక్రియకు సహాయపడటం నుండి రోగనిరోధక శక్తిని పెంచడం వరకు ఈ టీ ఉపయోగపడుతుంది. ఇది చర్మ ఆరోగ్యాన్ని మెరుగుపరచడానికి కూడా మంచిది. ఆమ్లతను తగ్గించడానికి, బరువు తగ్గడానికి లేదా కడుపులో కలిగే ఏదైనా అసౌకర్యాన్ని తొలగించడానికి అల్లం-నిమ్మకాయ టీ చాలా బాగా పనిచేస్తుంది. అల్లం జీర్ణ ఎంజైమ్‌లను ప్రేరేపిస్తుంది. గ్యాస్, విరేచనాలు, ఆమ్లత్వం వంటి సమస్యలను తగ్గిస్తుంది. నిమ్మకాయ కాలేయాన్ని డిటాక్స్‌పై చేయడంలో, పిత్త ఉత్పత్తిని పెంచడంలో సహాయపడుతుంది. ఇది కొవ్వులను మరింత సమర్థవంతంగా తొలగించడంలో కూడా సహాయపడుతుంది. కలిపి తీసుకున్నప్పుడు, ఇది జీర్ణవ్యవస్థను మెరుగుపరుస్తుంది. భోజనం తర్వాత బద్ధకాన్ని నివారిస్తుంది. బరువు తగ్గాలనుకునే



వారికి కూడా ఇది చాలా మంచిది. నిపుణుల అభిప్రాయం ప్రకారం.. అల్లం జీవక్రియను పెంచుతుంది. శరీరం కొవ్వును మరింత సమర్థవంతంగా కరిగించడానికి సహాయపడుతుంది. సిట్రిక్ యాసిడ్ అధికంగా ఉండే నిమ్మకాయ డిటాక్స్‌పైకి మద్దతు ఇస్తుంది. కోరికలను నియంత్రిస్తుంది. భోజనం తర్వాత క్రమం తప్పకుండా తీసుకుంటే, ఇది ఆరోగ్యకరమైన బరువును నిర్వహించడానికి మీకు సహాయపడుతుంది. చలికాలంలో లేదా అతిగా తిన్న తర్వాత మనం తరచుగా నీరు త్రాగడం మర్చిపోతాము. అల్లం-నిమ్మకాయ టీ హైడ్రేషన్‌ను పెంచడంతో పాటు అదనపు ప్రయోజనాలను అందిస్తుంది. ముఖ్యంగా శీతాకాలంలో దాహం తక్కువగా ఉన్నప్పుడు, ద్రవ సమతుల్యతను కాపాడుతుంది. డీహైడ్రేషన్ ప్రమాదాన్ని



## రాత్రిపూట పెరుగు తింటే
# సమస్యలా..?

పెరుగు శరీరానికి మంచిది. జీర్ణక్రియను మెరుగుపరచడానికి, రోగనిరోధక శక్తిని పెంచడానికి, పేగు ఆరోగ్యానికి పెరుగు మంచిది. పెరుగులో కాల్షియం, ప్రోటీన్ కూడా అధికంగా ఉంటాయి. ఇది ఎముకలు, కండరాలకు ప్రయోజనకరంగా ఉంటుంది. కానీ రాత్రిపూట పెరుగు తినవచ్చా..? ఆహార నియంత్రణ ఆరోగ్యానికి చాలా ముఖ్యమైన అంశం. మనం చాలా రుచికరమైన ఆహారాలను తగ్గించాల్సి రావచ్చు. రాత్రిపూట పెరుగు తినడం కూడా నివారించాల్సిన వాటిలో ఒకటి. పెరుగు చాలా మందికి ఇష్టం. అన్నింటికంటే, ఒక కప్ పెరుగు తినాలని ప్రతి ఒక్కరికి ఉంటుంది.

కానీ రాత్రిపూట పెరుగు తినడం ఆరోగ్యానికి అంత మంచిది కాదు. రాత్రిపూట పెరుగు తినడం వల్ల జీర్ణ సమస్యలు ఉన్నవారికి మరిన్ని సమస్యలు రావచ్చు. ఇందులో కొవ్వు, ప్రోటీన్ ఉంటాయి. రాత్రిపూట జీవక్రియ తక్కువగా ఉంటుంది కాబట్టి, జీర్ణం కావడం కూడా కష్టం.ఆయుర్వేదం ప్రకారం.. పెరుగు శరీరంలో కఫాన్ని పెంచుతుంది. కఫం సాధారణంగా రాత్రిపూట ఎక్కువగా కనిపిస్తుంది. ఈ సందర్భంలో పెరుగుతో తినడం వల్ల మరిన్ని సమస్యలు వచ్చే అవకాశం ఉంది. అయితే ఈ సమస్యలు అందరికీ ఒకేలా ఉండకపోవచ్చు. ఉబ్బసం, దగ్గు, జలుబు ఉన్నవారు రాత్రిపూట పెరుగు తినకుండా ఉండాలి.

ఉదయం లేదా భోజనంతో పెరుగు తినడం ఉత్తమం. సరైన సమయంలో తీసుకుంటే పెరుగు శరీరానికి మంచిది. పెరుగు జీర్ణక్రియను మెరుగుపరచడానికి, రోగనిరోధక శక్తిని పెంచడానికి, పేగు ఆరోగ్యాన్ని పెంచడానికి మంచిది. పెరుగులో కాల్షియం, ప్రోటీన్ కూడా ఎక్కువగా ఉంటుంది. ఇది ఎముకలు, కండరాలకు ప్రయోజనకరంగా ఉంటుంది. పెరుగు జుట్టు, చర్మ ఆరోగ్యానికి కూడా మంచిది. పెరుగు ప్రోబయోటిక్స్‌కు కూడా మూలం. ఇంట్లో తయారుచేసిన తాజా పెరుగు తీసుకోవడం మంచిది. పెరుగు సాధారణంగా అందరికీ ప్రయోజనకరంగా ఉన్నప్పటికీ, పాల ఉత్పత్తులకు అలెర్జీ ఉన్నవారు దీనిని నివారించడం మంచిది. మూత్రపిండాల సమస్యలు లేదా అధిక కొలెస్ట్రాల్ ఉన్నవారు పెరుగును మితంగా మాత్రమే తినాలి.

# వర్షాకాలంలో ఆకుకూరలు తింటున్నారా..?

ఆకుకూరలు ఆరోగ్యానికి మంచివనే విషయం దాదాపు అందరికీ తెలిసిందే. ఆకు కూరలలో మన ఆరోగ్యానికి మేలు చేసే ఎన్నో పోషకాలు నిండి ఉంటాయి. అందుకే నిత్యం ఏదో ఒక ఆకుకూరను ఆహారంలో భాగం చేసుకోవాలని నిపుణులు చెబుతుంటారు. అయితే, వర్షాకాలంలో ఆకు కూరలు తినటం మంచిదేనా..? వర్షాకాలంలో ఆకుకూరలు తినకూడదని ఇంట్లో పెద్దలు తరచూ చెబుతుంటారు. వర్షాకాలంలో ఆకు కూరలు తింటే కడుపు నొప్పి, విరేచనాలు అవుతాయని చెబుతుంటారు. అయితే, ఇవన్నీ అపోహలు మాత్రమే అని పోషకాహార నిపుణులు చెబుతున్నారు. కూరగాయలతో పోలిస్తే ఆకుకూరలు భూమికి దగ్గరగా పెరుగుతాయి. వర్షపు జల్లుల వల్ల బ్యాక్టీరియా, ఫంగస్ సులభంగా వృద్ధి చెందుతాయి. అంతేకాకుండా ఆకుకూరలపై మట్టి, కీటకాలు లేదా వాటి గుడ్లు ఉండే అవకాశం ఉంటుంది. కాబట్టి వీటన్నింటిని కారణాలుగా పేర్కొంటూ ఆకుకూరలు తింటే ఆరోగ్య సమస్యలు వస్తాయని చెబుతుంటారు. వర్షాకాలంలో మన శరీరానికి అవసరమయ్యే కాల్షియం, మెగ్నీషియం, ఐరన్, ఫోలిక్ ఆమ్లాలు ఆకుకూరల నుంచి ఎక్కువ మొత్తంలో లభిస్తాయని నిపుణులు చెబుతున్నారు. అందుకే, రోజువారీ ఆహారంలో 50 గ్రాముల చొప్పున ఏదో ఒక ఆకుకూరని చేర్చుకోవాలని సూచిస్తున్నారు. ఆకు కూరలు వండేముందు ఉప్పు లేదా వెనిగర్ కలిపిన నీటితో రెండు లేదా మూడు సార్లు బాగా కడిగి ఎక్కువసేపు ఉడికించాలని నిపుణులు చెబుతున్నారు. ఈ కాలంలో పచ్చి ఆకుకూరలు తినడం కంటే, వాటిని బాగా ఉడికించి తినడం మంచిదని, ఇలా చేయడం వల్ల అందులో ఉండే సూక్ష్మజీవులు నశిస్తాయని చెబుతున్నారు. ఆకులు కొనే ముందు కొన్ని జాగ్రత్తలు తీసుకోవాలని నిపుణులు చెబుతున్నారు. మురికిగా లేదా వాడిపోయిన వాటిని కొనుగోలు చేయకుండా, తాజాగా కనిపించే ఆకుకూరలనే ఎంచుకోవాలని సలహా ఇస్తున్నారు. వీలైతే సేంద్రీయ పద్ధతిలో పండించిన ఆకుకూరలను ఎంచుకోవడం మంచిదని, ఎందుకంటే వాటిపై రసాయన అవశేషాలు తక్కువగా ఉంటాయని పేర్కొన్నారు.



# ప్రతిపక్షాల దుష్ప్రచారాలను తిప్పి కొట్టాలి

**- కాంగ్రెస్ విజయమే లక్ష్యం - అద్దంకి దయాకర్**

**- కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష్యంగా పని చేస్తాం**

**- బోయినిపల్లి సెస్ డైరెక్టర్ : కొట్టెపల్లి సుధాకర్**

**-అద్దంకి దయాకర్ కు సుధాకర్ ఘన సన్మానం**

**- రాజన్న లడ్డూ ప్రసాదం అందజేత**



బోయినిపల్లి (ప్రశ్న న్యూస్) రాజన్న సిరిసిల్ల జిల్లా కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమీక్షా సమావేశం గురువారం అంగరంగ వైభవంగా జరిగింది. ఈ సమావేశానికి కాంగ్రెస్ పార్టీ ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఇంచార్జి ,ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్, ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్,సిరిసిల్ల నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కేకే మహేందర్ రెడ్డి, జిల్లా పార్టీ అగ్రనేతలు,ముఖ్య కార్యకర్తలు అధికసంఖ్యలో హాజరయ్యారు.ఈ సందర్భంగా రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు ఎంపీపీలు, జడ్పీటీసీలు,ఎంపీటీసీలు గెలిచేలా అందరూ సమిష్టిగా కృషి చేయాలని అద్దంకి దయాకర్ పిలుపునిచ్చారు.ప్రతిపక్ష పార్టీలు చేస్తున్న దుష్ప్రచారాన్ని తిప్పికొట్టాలని ఆయన కార్యకర్తలకు సూచించారు.ఈ సమావేశంలో బోయినిపల్లి సెస్ డైరెక్టర్, ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ కమిటీ జిల్లా సభ్యులు కొట్టెపల్లి సుధాకర్ హాజరై,అద్దంకి దయాకర్ ను ప్రత్యేకంగా శాలువాతో ఘనంగా సన్మానించి, వేములవాడ రాజన్న లడ్డూ ప్రసాదం అందజేశారు. ఈ సందర్భంగా సుధాకర్ మాట్లాడుతూ, "రాజన్న సిరిసిల్ల జిల్లాలో కాంగ్రెస్ పార్టీ బలోపేతం,గెలువు కోసం మా శక్తి మేర కృషి చేస్తామని, స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధించేలా కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష్యంగా ప్రతి గ్రామంలో బలమైన బృందాలను ఏర్పరుస్తాం" అని తెలిపారు.ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ, "ప్రజల్లో కాంగ్రెస్ పార్టీపై నమ్మకం పెరిగింది. మనం సమిష్టిగా కృషి చేస్తే స్థానిక సంస్థల ఎన్నికల్లో ఘనవిజయం సాధించగలం" అని అన్నారు.ఈ కార్యక్రమంలో పార్టీ అగ్రనేతలు,ముఖ్య కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# ఆరు కాలం కష్టపడి చేను, సెల్కా దున్ని సాగు చేసుకుంటే

**బతుకు జీవుడని కాలం వెళ్లబుచ్చుకునే శ్రమజీవుల పత్తి చేన్లు**

**పంట పొలాలు నీట మునిగాయి**

**పోతారం రైతుల పంటల పొలాల్లోకి చేరిన గోదావరి నీరు**

**దీంతో నష్టపోయిన రైతన్నలు**

**ప్రభుత్వం ఆదుకోవాలని రైతుల వేడుకోలు**



మంథని ప్రతినిధి ( ప్రశ్న న్యూస్) మంథని మండలం లోని పోతారం, విలోచవరం, ఖానాపూర్, కాన్సాయిపేట ఉప్పట్ల మొదలగు గ్రామాల ప్రజలు నాలుగు రోజుల నుండి కురుస్తున్న భారీ వర్షాల వల్ల మూడు ప్రాజెక్టుల గేట్లు అకస్మాత్తుగా తెరవడంతో లోతట్టు గోదావరి నది తీరా పరివాహక ప్రాంతంలో పత్తి చేనులో పంట పొలాలు ఉండడంతో అన్ని నీట మునిగాయి నేలను నమ్ముకొని కుంటో సెంటు ఉన్న భూమిని దున్నుకొని బతుకుతున్న క్రమంలో ఇలాంటి అకాల వర్షాలు ప్రకృతి వైపరీత్యాలు సంభవించడంతో రైతులకు నోటికాడి పంట అందినట్టే. అంది గోదావరి వరద నీట ముంచడంతో అప్పో, సప్పో, చేసి వ్యవసాయాన్ని నమ్ముకొని పంటలు వేస్తే రైతులకు ఈ వరద వల్ల నోట్లో మట్టి కొట్టినట్లే ప్రభుత్వం రైతుల నష్టపరిహారం చెల్లించకపోతే రైతులకు ఆత్మహత్యలే శరణ్యం. ఇకనుండి అయినా అధికారులు స్పందించి ఈ పంటలకు నష్టపరిహారం చెల్లించి రైతులను ఆదుకోవాలని ప్రజలు కోరుతున్నారు ఒకవేళ పంట పొలాలు పత్తి చేనులు పాడైన దుస్థితిని చూసి రైతులు కన్నీరు మున్నీరై గగ్గోలు పెట్టుకుంటున్నారు. తక్షణమే అగ్రికల్చర్ ఏవో, ఎమ్మార్వో, ఆర్డీవో, కలెక్టర్ స్పందించి రైతులు నాదుకోవాలని . రైతులు విజ్ఞప్తి చేస్తున్నారు గత వారం రోజులుగా కురుస్తున్న భారీ వర్షాల కారణంగా మంథని మండలంలోని రైతుల పంటల పొలాలు పత్తి చేనులు నీట మునిగాయి.దీంతో రైతుల పంట పొలాలకు అపార నష్టం వాటిల్లింది. మంథని మండలంలోని పోతారం గ్రామ శివారులోని రైతులకు చెందిన వరి, పత్తి పంట పొలాలు నీట మునిగాయి. దీంతో దాదాపు 50 మందికి పైగా రైతుల పంట పొలాలు 150 ఎకరాల వరకు నీట మునగడంతో నష్టం వాటిల్లింది.ఎల్లంపల్లి ప్రాజెక్టు ,సుందిల్ల బ్యారేజ్ ల నుండి నీటిని వదలడంతో నది వరద ప్రవాహం ఎక్కువ కావడంతో నీరు పంట పొలాల్లో నిలించింది. దీంతో పంట పొలాలకు తీవ్ర నష్టం ఏర్పడింది. పంట పొలాల్లో నిల్వ ఉంచిన ఎరువులు , పిచికారి మందులు, సామాగ్రి నీటిలో మునగడంతో రైతులకు తీరని నష్టం వాటిల్లింది. దీంతో రైతులకు కన్నీరు మిగిలింది.నష్టపోయిన రైతులకు ప్రభుత్వం నష్ట పరిహారం అందజేసి ఆదుకోవాలని రైతులు తమ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

# అన్నం పారవేయడం వద్దు - పంచిపెట్టుటే ముద్దు

**- మిగిలిన ఆహారం - ఆకలితో ఉన్నవారికి ఆశీర్వాదం**

**- మై వేములవాడ ట్రస్ట్ ఆధ్వర్యంలో 400 మందికి అన్నదానం**



వేములవాడ (ప్రశ్న న్యూస్)వేములవాడ పట్టణానికి చెందిన ప్రముఖ వైద్యుడు డా. ముస్కు ఆనంద రెడ్డి కి చెందిన గురువారం నిర్వహించిన ఓ ఫంక్షన్‌లో మిగిలిన ఆహారాన్ని వినియోగిస్తూ,గురువారం సాయంత్రం రాజన్న ఆలయం వద్ద 400 మంది పేదలకు, అన్నార్థులకు,యాచకులకు, భక్తులకు అన్నదాన సేవా కార్యక్రమాలు నిర్వహించారు.ఈ సందర్భంగా మై వేములవాడ చారిటబుల్ ట్రస్ట్ నిర్వాహకులు డాక్టర్ మధు మహేష్ మాట్లాడుతూ, "మీ ఇంట్లో లేదా ఫంక్షన్ హాల్లో మిగిలిన కూరగాయల వంటకాలను పారవేయకుండా మాకు సమాచారం ఇవ్వండి. మేము అవసరమైన చోటుకు పంపిస్తాం" అని కోరారు. "అన్నం పారవేయడం వద్దు %-% పంచిపెట్టుటే ముద్దు",మిగిలిన ఆహారం ఆకలితో ఉన్నవారికి ఆశీర్వాదం అనే నినాదంతో "మై వేములవాడ చారిటబుల్ ట్రస్ట్" పనిచేస్తోందన్నారు.ఈ కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు మధు మహేష్, వొద్యాల వేణు,గజ్జెల శ్రీనివాస్, నక్క వేణు,పసుల శ్రీధర్, గుమ్మి పవన్ కుమార్,వాసాల రవి,శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల వివరాలన్నీ 'అపార్'లోనే

**ఆధార్ లాగా అపార్ కార్డు జారీ**

**విద్యార్థులకు శాశ్వత గుర్తింపు ప్రత్యేక నెంబరు**

**విద్య, అడ్మిషన్లు, ఉపకార వేతనాలు**

**ఇది ఎకో సిస్టమ్ రిజిస్ట్రీగా పనిచేస్తుంది**

**తల్లిదండ్రుల అనుమతి తప్పనిసరి**

**బ్యాంకు ఖాతా,డిజీ లాకర్తో అనుసంధానం**

**అన్నీ ఇందులోనే కార్యాచరణ చేపట్టిన విద్యాశాఖ అధికారులు**

**విద్యార్థులకు చాలా ఉపయోగం : శంకరయ్య, మండల విద్యాశాఖ అధికారి**






మేడ్చల్ (ప్రశ్న న్యూస్) ఆధార్ తరహాలో విద్యార్థులకు సంబంధించిన అకాడమిక్ వివరాలన్నింటినీ పొందుపరుస్తూ అపార్ (ఆటోమేటెడ్ పర్మినెంట్ అకడమిక్ అకౌంట్ రిజిస్ట్రీ)కు రూపకల్పన చేసింది. కేంద్ర ప్రభుత్వం. వన్ నేషన్.. వన్ స్టూడెంట్ ఐడీ పేరిట... కేంద్ర విద్యాశాఖ...12 అంకెలతో కూడిన కార్డును కేటాయిస్తోంది. మేడ్చల్ మండలంలోని విద్యార్థులకు అపార్ కార్డు ఇచ్చేందుకు అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. దేశంలోని పౌరులందరికీ ఆధార్ గుర్తింపు కార్డు ఇస్తున్నట్టుగా విద్యార్థులందరికీ "అపార్" పేరుతో ఒకొత్త ఐడీ కార్డును కేంద్రం జారీచేస్తోంది. జాతీయ విద్యా విధానం(ఎన్ఎస్ఈపీ) 2020లో భాగంగా ఇండియా అంతటా ఉన్న విద్యార్థుల కోసం ఈ సరికొత్త ఐడీ కార్డును ప్రారంభించింది. ఇంతకీ అపార్ కార్డు అంటే ఏమిటి ? ఎలా రిజిస్ట్రేషన్ చేసుకోవాలి ? ఏ విధంగా డౌన్ లోడ్ చేసుకోవాలి ? ఈ కార్డు వల్ల కలిగే ప్రయోజనాలేంటి ? అనే వివరాలు ఇప్పుడు తెలుసుకుందాం.!

### ఏమిటీ కార్డు.?

అపార్ (అపార్ అంటే..ఆటోమేటెడ్ పర్మనెంట్ అకడమిక్ అకౌంట్ రిజిస్ట్రీ కార్డు) అనేది ప్రత్యేకంగా విద్యార్థుల కోసం రూపొందించబడింది. దేశవ్యాప్తంగా ప్రభుత్వ, ప్రైవేటు, కార్పొరేట్ విద్యాసంస్థల్లో విద్యాభ్యాసం చేస్తున్న ప్రతి ఒక్కరికీ ఈ కార్డు ఉండేలా ప్రభుత్వం చర్యలు చేపట్టింది. కేజీ నుంచి పీజీ వరకు చదువుతున్న విద్యార్థులకు ఇకపై ఆధార్ తరహాలోనే అపార్ కార్డు (ఆటోమేటెడ్ పర్మినెంట్ అకడమిక్ అకౌంట్ రిజిస్ట్రీ) ఇస్తున్నారు. వన్ నేషన్-వన్ ఐడీ అనే కాన్సెప్ట్ ఈ అపార్ కార్డుల జారీ జరగనుంది. దీనినే వన్ నేషన్..వన్ స్టూడెంట్ ఐడీకార్డు అని కూడా పిలుస్తారు. భారత ప్రభుత్వం ఈ కార్డులను జారీ చేసేందుకు అకడమిక్ బ్యాంక్ ఆఫ్ క్రెడిట్స్(ఏబీసీ)ని ప్రారంభించింది.

### ఇది ఎకో సిస్టమ్ రిజిస్ట్రీగా పనిచేస్తుంది..

దీనిని ఎడ్యూలాకర్గా సూచిస్తారు. కేంద్ర విద్యా మంత్రిత్వశాఖ వీటిని జారీచేస్తోంది. దేశవ్యాప్తంగా అన్ని ప్రైవేట్, ప్రభుత్వ పాఠశాలలు లేదా కళాశాలలో చదువుతున్న విద్యార్థుల కోసం రూపొందించిన డిజిటల్ ఐడీ కార్డు అపార్. ఈ కార్డు ద్వారా విద్యార్థులు తమ అకడమిక్ క్రెడిట్లు, డిగ్రీలు, ఇతర సమాచారాన్ని ఆన్లైన్ ద్వారా ఈజీగా సేకరించుకోవచ్చు. అపార్ ఐడీకార్డు అనేది జీవిత కాల ఐడీ నెంబర్. ఈ కార్డు విద్యార్థుల విద్యాప్రమాణం, విజయాలను ఎప్పటికప్పుడు నమోదు చేయడంతో పాటు ట్రాక్ చేస్తుంది. అలాగే ఒకస్కూల్ నుంచి మరొక స్కూల్కు బదిలీ అవ్వడాన్ని సులభతరం చేస్తుంది. ప్రీ ప్రైమరీ నుంచి ఉన్నత విద్య వరకు ప్రతి విద్యార్థికీ స్కూల్స్, కాలేజీలు ఈ అపార్ కార్డును జారీ చేస్తాయి. అన్నీ ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు, కళశాలల్లో చదివే విద్యార్థులకు శాశ్వత గుర్తింపు ప్రాతిపదికన ప్రత్యేక నెంబరును కేటాయించే ప్రక్రియను ప్రారంభించింది. ప్రతివిద్యార్థికి అపార్ (ఆటోమేటెడ్ పర్మినెంట్ అకడమిక్ అకౌంట్ రిజిస్ట్రీ) అందించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. ఇప్పటికే పాఠశాలలు,కళాశాలలు యాజమాన్యాలు కార్యాచరణ చేపట్టాయి.

### మొదటి విడతలో ఇలా..

ఆధార్ తరహాలో గుర్తింపు సంఖ్యను కేటాయించేందుకు 9నుంచి ఇంటర్ వరకు విద్యార్థుల వివరాలను యూ డైస్ ప్లస్లో అప్లోడ్ చేస్తారు. విధ్యార్థులు జన్మించిన తేదీ, లింగం, క్యూఆర్ కోడ్, ఫొటో, 12 అంకెల ప్రత్యేక నెంబరు, మార్కులు, గ్రేడు, ఉపకారవేతనం, వ్యక్తిగత, విద్యా సంబంధిత వివరాలు, క్రీడల్లో సాధించిన విజయాలు తదితర వివరాలతో డిజిటల్ కార్డులో భద్రంగా ఉంటాయి.ఈ కార్డును స్కాన్ చేస్తే మొత్తం వివరాలు వెంటనే తెలుసుకునే సదుపాయం కలుగుతుంది.

### తల్లిదండ్రుల అనుమతి తప్పనిసరి..

అపార్ ఐడీ కార్డు నమోదు కోసం విద్యార్థులు తప్పనిసరిగా ఆధార్ కార్డును కలిగి ఉండాలి. పాఠశాలలు, కళాశాలలు అపార్ ఐడీకార్డుని జారీ చేసే ముందు విద్యార్థుల తల్లిదండ్రుల అనుమతి తీసుకోవాలి. తల్లిదండ్రుల సమ్మతి పొందిన తర్వాతే స్కూల్స్, కాలేజీలు అపార్ ఐడీ కార్డును జారీ చేస్తాయనే విషయం గుర్తుంచుకోవాలి.

### బ్యాంకు ఖాతా,డిజీ లాకర్తో అనుసంధానం..

అపార్ కార్డు విద్యార్థి బ్యాంకు ఖాతా,డీజీ లాకర్ తో అనుసంధానమై ఉంటుంది. డీజీ లాకర్ ద్వారా వివరాలు నమోదు చేస్తే విద్యార్థి పేరుతో అపార్ కార్డు వస్తుంది. దీన్ని నేరుగా డౌన్లోడ్ చేసుకోవచ్చు. తద్వారా వివిధ విద్యాసంస్థల్లో ప్రవేశాలు, ప్రవేశ పరీక్షల్లో వివరాల నమోదు, ధ్రువీకరణ తదితరాలు అన్నీ సులభంగా పూర్తి చేసేందుకు వీలుంది. ఉపకార వేతనాల మంజూరు, ఉద్యోగాల భర్తీ వంటి సందర్భాల్లో కూడా ఈకార్డు కీలకం కానుంది. విద్యార్థుల ప్రవేశాలకు సంబంధించి విద్యాసంస్థలలో ఆధార్ కార్డులోని వివరాలను నమోదు చేస్తున్నారు. పాఠశాల విద్యాశాఖ, ఇంటర్ బోర్డు నిర్వహిస్తున్న యూ డైస్ ప్లస్ వెబ్సైట్లో ఇప్పటికే ప్రతి విద్యార్థికి పెన్ (పర్మినెంట్ ఎడ్యుకేషన్ నెంబరు) ఉంది. దీని ఆధారంగానే విద్యార్థులకు ప్రవేశాలు కల్పించడం, టీసీలు జారీ చేయడం తదితర కార్యకలాపాలు కొనసాగుతున్నాయి. ఇకపై ఆపార్ తోనే అన్నీ నిర్వహించనున్నారు.విద్యార్థులకు చాలా ఉపయోగం.. శంకరయ్య, మండల విద్యాశాఖ అధికారివిద్యార్థుల వివరాలన్నీ ఒకే ఐడీలో నమోదవుతాయి. ప్రతి విద్యార్థి అపార్ కార్డు కోసం నమోదు చేసుకోవాలి. కేజీ నుంచి పీజీ వరకు చదువుతున్న వారికి గుర్తింపు నెంబరు ఇస్తారు. ఒక్కసారి ఆపార్ నెంబరు పొందితే అందులో అన్ని వివరాలు ఉంటాయి. నకిలీ సర్టిఫికెట్లకు అవకాశం ఉండదు. ఇప్పటికే ప్రధానోపాధ్యాయులకు, ప్రిన్సిపాల్లకు విద్యార్థుల వివరాలు నమోదు చేయాలని ఆదేశాలు జారీ చేశాం

# బీఆర్ఎస్ పదేళ్లు,ప్రజా ప్రభుత్వం 20 నెలలు - కానీ సమస్యలు యధాతథం

**- బోయినిపల్లి ప్రజల సమస్యలు పరిష్కరించండి**

**- బీజేపీ డిమాండ్**

**- మండలంలోని సమస్యలను వెంటనే పరిష్కరించాలని తహశీల్దార్ కు వినతిపత్రం అందజేత**

**- భాజపా మండలాధ్యక్షులు : ఎడపల్లి పరశురాములు**



బోయినిపల్లి (ప్రశ్న న్యూస్)రాజన్న సిరిసిల్ల జిల్లా,బోయినిపల్లిమండలంలో పరిష్కారం కావాల్సిన ప్రధాన సమస్యలను తక్షణమే తీర్చాలని డిమాండ్ చేస్తూ భారతీయ జనతా పార్టీ మండల శాఖ అధ్యక్షులు ఎడపల్లి పరశురాములు ఆధ్వర్యంలో నాయకులు గురువారం స్థానిక తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగాబీజేపీ మండల అధ్యక్షులు ఎడపల్లి పరుశరాములు మాట్లాడుతూ, "బీఆర్ఎస్ పార్టీ 10 ఏళ్ల పాలనలో పట్టించుకోని సమస్యలు, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 20 నెలలు గడిచినా పరిష్కరించలేకపోతోంది. ముఖ్యంగా బోయినిపల్లి-వేములవాడ రహదారిలో గంజి వాగు వద్ద హై-లెవెల్ బ్రిడ్జి నిర్మాణ పనులు ఆగిపోయాయి. పిల్లర్లు వేసి పనులు వదిలేశారు. దీంతో వేములవాడ రాజన్న ఆలయానికి వెళ్లే భక్తులు, ఉద్యోగులు,విద్యార్థులు,వివిధ అన్ని రంగాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు" అని ఆవేదన వ్యక్తం చేశారు.జిల్లా కలెక్టర్,చొప్పదండి ఎమ్మెల్యే మేడిపెల్లి సత్యం గతంలో హామీ ఇచ్చినా పనులు మొదలు కాలేదని విమర్శించారు. వెంటనే బ్రిడ్జి పనులు పూర్తి చేయడంతో పాటు మండలంలో ఉన్న లో-లెవెల్ వంతెనలను హై- లెవెల్ వంతెనలుగా నిర్మించాలని, ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు మట్టి,ఇసుక కొరత లేకుండా చూడాలని,సమస్యలను పరిష్కరించని యెడల తీవ్ర స్థాయిలో ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు.తహశీల్దార్ కు వినతిపత్రం అందజేసిన వారిలో భాజపా మాజీ మండల అధ్యక్షుడు గుడి రవీందర్ రెడ్డి,జిల్లా కౌన్సిల్ సభ్యులు ఉదారి నరసింహాచారి,బీజేపీ నాయకులు బొంగాని అశోక్ గౌడ్, జువ్వెత్తుల శ్రీనివాస్ రెడ్డి, సారంపల్లి రాజు, తుమ్మనపల్లి కిరణ్, అమిరిశెట్టి గంగయ్య, బోగోజి గంగాధర్ చారి, తదితర నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

# గణేష్ ఉత్సవాల సమావేశం

**- గణేష్ మండపాలకు పోలీస్ శాఖ అనుమతులు తప్పనిసరి**

**- మండపాల వద్ద అవాంఛనీయ సంఘటనలు జరిగితే నిర్వాహకులదే బాధ్యత**

**- ప్రజలకు ఇబ్బంది కలగకుండా మండపాలను ఏర్పాటు చేయాలి**



నాగారం( ప్రశ్న న్యూస్) నాగారం, దమ్మాయిగూడ పురపాలక సంఘాల పరిధిలో గణేష్ మండపాల ఏర్పాటు, నిమజ్జన ఏర్పాట్లపై సమన్వయ సమావేశం స్టార్ ఫంక్షన్ హాల్లో నిర్వహించడం జరిగింది. కొద్ది రోజుల్లో వచ్చే వినాయక చవితి సందర్భంగా గణేష్ మండపాలు, నిమజ్జన ఏర్పాట్ల పై నాగారం స్టార్ ఫంక్షన్ హాల్లో సమన్వయ సమావేశం జరిగిందని, ఈ సమావేశం మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు, కీసర ఆర్ డి వో పర్యవేక్షణలో జరిగింది. నాగారం మున్సిపల్ కమిషనర్ ఎస్ భాస్కర్ రెడ్డి, దమ్మాయిగూడ మున్సిపల్ కమిషనర్ ఎన్ వెంకట్ రెడ్డి సంయుక్త ఆధ్వర్యంలో అధికారులు, కమిటీ ప్రతినిధులు, ప్రజాప్రతినిధులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.ప్రధాన అంశాలు గణేష్ మండపాలకు మున్సిపల్ పోలీస్ శాఖల ముందస్తు అనుమతి తప్పనిసరని తెలిపారు. విద్యుత్ భద్రత, అగ్ని ప్రమాద నియంత్రణ పరికరాలు, జనరేటర్లు, సౌండ్ సిస్టమ్లపై కచ్చితమైన నిబంధనలు పాటించాలని,అనుమతి లేకుండా ఏర్పాటైన మండపాలపై చట్టపరమైన చర్యలు తప్పవని అన్నారు.నిమజ్జనం కోసం ట్రాఫిక్ శాఖ ప్రత్యేక రూట్ మ్యాప్, డ్రోన్ కెమెరాల నిఘా, పోలీస్ పికెట్లు, ఫస్ట్ ఎయిడ్ సెంటర్లు ఏర్పాటు, ఇరిగేషన్ శాఖ నిమజ్జన కుంటల పరిశుభ్రత, నీటి మట్టం, భద్రతా పర్యవేక్షణ, మత్స్య శాఖ చేపల సంరక్షణ చర్యలు, పెద్ద విగ్రహాల నిమజ్జనం కోసం ప్రత్యేక క్రేన్లు, బార్జిలు సిద్ధం చేయాలని అధికారులకు ఆదేశాలు జరిచేశారు.కీసర ఆర్ డి వో మాట్లాడుతూ ఇది ప్రభుత్వ బాధ్యత కాదు, మండపాల నిర్వాహకులు, కాలనీ సంఘాలు సమానంగా సహకరించాలి, చట్టబద్ధంగా చర్యలు తీసుకుంటే వేడుకలు మరింత సజావుగా సాగుతాయి అని అన్నారు. ఈ సమావేశంలో మండప నిర్వాహకులు, కాలనీ సంఘాల ప్రతినిధులు తమ సమస్యలను తెలియజేసి, వాటికి తగిన పరిష్కారం అందిస్తామని మున్సిపల్ అధికారులు హామీ ఇచ్చారని, పూర్తిగా మంచి వాతావరణంలో ఈ సమావేశం ముగిసింది. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీల అధికారులు, పోలీస్ అధికారులు, కాలనీ వాసులు, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలల్లో సమస్యలు తీవ్రం - వెంటనే చర్యలు తీసుకోవాలి

**- ఏఐఎస్‌బీ రాష్ట్ర నాయకులు**

**- అతికం రాజశేఖర్ గౌడ్**



గంగాధర (ప్రశ్న న్యూస్) ప్రభుత్వ పాఠశాలల్లో నెలకొన్న సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని ఆల్ ఇండియా స్టూడెంట్స్ బోర్డ్ రాష్ట్ర నాయకులు అతికం రాజశేఖర్ గౌడ్ డిమాండ్ చేశారు.కరీంనగర్ జిల్లాలోని పలు పాఠశాలలను ఆయన గురువారం సందర్శించి విద్యార్థులు, ఉపాధ్యాయులతో మాట్లాడారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను స్వయంగా పరిశీలించారు. పాఠశాలల్లో అటెండర్లు లేకపోవడం వల్ల నిర్వహణలో ఆటంకాలు వస్తున్నాయని, శుభ్రత సమస్యలు ఎదురవుతున్నాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థుల భవిష్యత్తు దృష్ట్యా అన్ని ఖాళీ పోస్టులను తక్షణమే భర్తీ చేయాలని, హామీలను అమలు చేసి చిత్తశుద్ధి చూపించాలని ఆయన కోరారు. విద్యా రంగం బలోపేతానికి ప్రభుత్వ ప్రయత్నాలు స్పష్టంగా కనిపించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు వేణు, గణేష్, సురేష్, మహేష్ తదితర నాయకులు పాల్గొన్నారు.

# విప్ ఆది సమక్షంలో కాంగ్రెస్‌లో చేరిన రేగులపాటి కృష్ణదేవరావు

- రాష్టంలో రేవంత్ రెడ్డి నాయకత్వంలో సంక్షేమాభివృద్ధి పట్ల ఆకర్షితుడినయ్యాను
- కాంగ్రెస్ పార్టీ బాధ్యతలను సమర్ధవంతంగా నిర్వహిస్తాను
- రుద్రవరం సింగిల్విండో చైర్మన్ : రేగులపాటి కృష్ణదేవరావు




వేములవాడ (ప్రశ్న న్యూస్ రాజన్న సిరిసిల్ల జిల్లా, వేములవాడ అర్బన్ మండలంలోని రుద్రవరం సింగిల్ విండో చైర్మన్ రేగులపాటి కృష్ణదేవరావు గురువారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. జిల్లా కాంగ్రెస్ పార్టీ సమీక్షా సమావేశంలో ప్రభుత్వ విప్,వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్,కాంగ్రెస్ పార్టీ సిరిసిల్ల నియోజకవర్గం ఇంచార్జి కేకే మహేందర్ రెడ్డి సమక్షంలో ఆయనకు కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి ఆహ్వానం పలికారు.ఈ సందర్భంగా కృష్ణదేవరావు మాట్లాడుతూ, "నాయకత్వం అంటే ప్రజల్లో ఉండటం,వారి సమస్యలు తెలుసుకోవడం.గతంలో గెలిచిన ఎమ్మెల్యేలు ప్రజలకు అందుబాటులో లేకపోయారు. అయితే ప్రస్తుత ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ప్రతీ క్షణం ప్రజలతో మమేకమై, స్థానికంగాఉంటూ ప్రజల సమస్యలు పరిష్కరిస్తున్నారు.తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు,అభివృద్ధి నన్ను ఆకట్టుకున్నాయి. రాబోయే రోజుల్లో పార్టీ నాకు అప్పగించే బాధ్యతలు సమర్ధంగా నిర్వర్తిస్తూ ప్రజలకు సేవ చేస్తాను" అని కృష్ణదేవరావు పేర్కొన్నారు.

# సైబర్ మోసానికి గురై ఖాతా నుంచి రూ.53 లక్షల పోగొట్టుకున్న కోరుట్ల వాసి

ఖాతా నుంచి రూ. 21 లక్షల పోగొట్టుకున్న జగిత్యాలకు చెందిన బాదితుడు

సైబర్ మోసాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండండి : తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో డైరెక్టర్ శికాగోయల్, జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్

సైబర్ క్రైమ్ డి.ఎస్.పి వెంకటరమణ నేతృత్వంలోని స్పెషల్ టీమ్, స్పెషల్ ఆపరేషన్

నకిలీ బ్యాంక్ ఖాతాలు, బిజినెస్ అండ్ ఇన్వెస్ట్మెంట్, ట్రేడింగ్ పేరు తో సైబర్ మోసం

ముగ్గురు సైబర్ క్రిమినల్స్ అరెస్ట్




జగిత్యాల జిల్లా (ప్రశ్న న్యూస్) జగిత్యాల జిల్లాలోని కోరుట్లకి చెందిన బాదితుడు బిజినెస్ అండ్ ఇన్వెస్ట్మెంట్, ట్రేడింగ్ పేరు తో సైబర్ మోసానికి గురై ఖాతా నుంచి 53 లక్షల రూపాయలు పోగొట్టుకోవడం జరిగింది,జగిత్యాల పట్టణం కి చెందిన మరో బాదితుడు తన ఖాతా నుంచి 21 లక్షల రూపాయలు పోగొట్టుకోవడం జరిగింది. పై బాదితులు ఇద్దరు తాము మోసపోయారని విషయం తెలుసుకొని సైబర్ క్రైమ్ పోలీసులను ఆశ్రయించడం జరిగింది. ఈ విషయాన్ని తీవ్రంగా పరిగణించిన పోలీసులు తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో డైరెక్టర్ శికాగోయల్, జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఆదేశాల మేరకు సైబర్ క్రైమ్ డి.ఎస్.పి వెంకటరమణ నేతృత్వంలోని స్పెషల్ టీమ్ కోరుట్ల సీ.ఐ సురేష్, బుగ్గారం ఎస్సై సతీష్, సైబర్ క్రైమ్ ఎస్సైలు కృష్ణ, దినేష్ కుమార్, సిబ్బంది స్పెషల్ ఆపరేషన్ లో పోలీస్ బృందాన్ని ప్రత్యేకంగా ఏర్పాటు చేసి లోతైన విచారణ మొదలు పెట్టిన క్రమంలో స్టాక్ మార్కెట్ బిజినెస్ అండ్ ఇన్వెస్ట్మెంట్, ట్రేడింగ్ పేరు సైబర్ మోసానికి పాల్పడిన నిందితులకు చెందిన బ్యాంక్ ఖాతాలను గుర్తించడం జరిగింది. ఈ యొక్క నిందితులు కర్ణాటక రాష్ట్రంలోని బెంగళూర్ లో ఉన్నట్లు గుర్తించి అక్కడికి వెళ్లి పక్క ప్రణాళికతో అదుపులోకి తీసుకోవడం జరిగింది. ఒక్కొక్కరి ఖాతాను పరిశీలించి స్టాక్ మార్కెట్ బిజినెస్ అండ్ ఇన్వెస్ట్మెంట్, ట్రేడింగ్ పేరుతో జరుగుతున్న మోసలను తెలుసుకోవడం జరిగింది. ఈ యొక్క ముగ్గురు నిందితులు కలకత్తా లో ఓ ముఠా ద్వారా ట్రాన్సాక్షన్ చేస్తున్నట్లు గుర్తించడం జరిగింది.

# నేడే వేములవాడలో ఉచిత మెగావైద్య శిబిరం

- టియుడబ్ల్యుజె యూనియన్ వేములవాడ ప్రెస్ క్లబ్- మెడికవర్ ఆసుపత్రి సంయుక్త ఆధ్వర్యంలో ప్రత్యేక వైద్య సేవలు
- పేద,మధ్యతరగతి ప్రజలకు వరంగా ఉచిత వైద్య శిబిరం
- పట్టణ ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి
- టియుడబ్ల్యుజె హెచ్-143 యూనియన్ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు మహమ్మద్ రఫీ పిలుపు



వేములవాడ (ప్రశ్న న్యూస్) రాజన్న సిరిసిల్ల జిల్లా,వేములవాడ పట్టణంలో నేటి శుక్రవారం మెగా ఉచిత వైద్య శిబిరం నిర్వహించబడుతోంది. వేములవాడ ప్రెస్ క్లబ్- మెడికవర్ హాస్పిటల్ సంయుక్త ఆధ్వర్యంలో జరుగుతున్న ఈ శిబిరాన్ని మహాలింగేశ్వర గార్డెన్,రెండవ బైపాస్ రోడ్ వద్ద ఏర్పాటు చేశారు. శిబిరం ఉదయం 9.30 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు కొనసాగనుందని టీయూడబ్ల్యూజే హెచ్- 143 యూనియన్ వేములవాడ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు మహమ్మద్ రఫీ వెల్లడించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ "ప్రస్తుత పరిస్థితుల్లో ప్రైవేట్ ఆసుపత్రుల్లో వైద్య పరీక్షలు చేయించుకోవడానికి భారీగా ఖర్చు అవుతుంది. ఈ నేపథ్యంలో పేద, మధ్యతరగతి ప్రజలకు ఉచిత వైద్య సేవలు అందించాలనే లక్ష్యంతో ఈ శిబిరం ఏర్పాటు చేస్తున్నాం" అని ఎండి రఫీ తెలిపారు.

### ప్రత్యేక అతిథులు హాజరు

ఈ కార్యక్రమానికి టీయూడబ్ల్యూజే హెచ్- 143 యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు,మాజీ ప్రెస్ అకాడమీ చైర్మన్ అల్లం నారాయణ, స్థానిక ఎమ్మెల్యే, రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, రాష్ట్ర ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి మారుతి సాగర్ ముఖ్య అతిథులుగా హాజరుకానున్నారు.

### ప్రజలకు పిలుపు

"ఈ శిబిరం ద్వారా పట్టణ ప్రజలకు ఉపయోగం కలగాలి. అందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి" అని మహమ్మద్ రఫీ పిలుపునిచ్చారు.

# "2"మావోయిస్టులు,"40" ఏళ్ల విప్లవ ఉద్యమం..సిపి

- రాచకొండ సిపి ముందు లొంగిపోయిన ఇద్దరు మావోయిస్టులు
- ఇద్దరు కాకరాల సునీత, చెన్నూరు హరీష్ లు మావోయిస్టు పార్టీ కేంద్ర కమిటీ సభ్యులు
- కాకరాల సునీత అలియాస్ బద్రి సీనియర్ స్టేట్ కమిటీ మెంబర్





హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) రాచకొండ సీపీ సుధీర్ బాబు మీడియా సమావేశంలో మాట్లాడుతూ తెలంగాణ పోలీసులు కృషి వల్ల ఓ మావోయిస్టు స్టేట్ కమిటీ మెంబర్ తో పాటు ఏరియా కమిటీ మెంబర్ లొంగిపోయారన్నారు. లొంగిపోయిన వారిలో స్టేట్ కమిటీ మెంబర్ కాకరాల సునీత అలియాస్ బద్రి ఏరియా కమిటీ మెంబర్ హరీష్ ఉన్నారు.లొంగిపోయిన సునీత పార్టీ సిద్ధాంత కర్తగా, పార్టీ బ్యాక్ బోన్ గా పని చేశారు.పార్టీ బలోపేతానికి ఆమె కృషి చేశారు.పార్టీలో కొత్తగా రిక్రూట్మెంట్ అయిన వారికి పార్టీ భావజాలం గురించి బోధన(క్లాసులు)చేసేవారు.సునీత మొత్తం ఐదు ఎన్కౌంటర్ లలో పాల్గొన్నారు.క్రాంతి అనే మావోయిస్టు పార్టీ మ్యాగజీన్ కు ఆర్టికల్స్ రాశారు.సునీత పై ఇరవై లక్షల రివార్డ్ ఉంది.ఆ రివార్డ్ ఆమెకు ఇచ్చేస్తాం.జనజీవన స్రవంతిలోకి రావాలన్న పోలీసుల విజ్ఞప్తి మేరకు ఇద్దరు మావోయిస్టు లొంగిపోయారు.మావోయిస్టులు తమ గ్రామాలకు తిరిగి వస్తే, తెలంగాణ ప్రభుత్వం వారికి పునరావాసం కల్పిస్తుంది.మావోయిస్టులు స్వతంత్ర జీవితాన్ని గడపడానికి ప్రభుత్వం వారికి అన్ని విధాలుగా మద్దతు ఇస్తుంది.ప్రస్తుత యువతరం మావోయిస్టులకు దూరంగా ఉంది.పార్టీలోకి నియామకాలు దాదాపు పూర్తిగా ఆగిపోయాయి,ఏ విద్యార్థి కూడా మావోయిస్టు పార్టీలో చేరడం లేదు.మావోయిజం ఒక కాలం చెల్లిన భావజాలం, మావోయిస్టులకు ఇదే మా విన్నపం "ఆయుధాలు వదిలి రహస్య జీవితాన్ని వదిలివేయండి - ప్రజల ప్రధాన స్రవంతిలో చేరండి"సునీత చెల్లెలు మాధవి కూడా ఇంకా మావోయిస్టు పార్టీలో ఉన్నారు.ఆమెను కూడా జన జీవన స్రవంతిలోకి రావాలని కోరుతున్నాం.ప్రభుత్వం తీసుకున్న చర్యల వల్ల మావోయిస్టులు జన జీవన స్రవంతిలోకి కలవడానికి ముందుకు వస్తున్నారు. జన జీవన స్రవంతిలోకి వచ్చే వారికి వారిపై ఉన్న రివార్డులు వారికే ఇస్తాం వారికి పునరావాసం కల్పిస్తాం.ఇప్పటి వరకు 387మంది జన జీవన స్రవంతిలో కలిశారు.ఇతర రాష్ట్రాలతో పోలిస్తే మన రాష్ట్రంలో తీసుకునే చర్యలుయూత్ ఇప్పుడు మావోయిస్టు పార్టీ వైపు వెళ్లడం లేదు.కాకరాల సునీత వయస్సు 62.40 ఏళ్ల విప్లవ ఉద్యమం లో పనిచేసిన సునీత. 1985 సంవత్సరంలో రాజమండ్రిలో ఇంటర్మీడియట్ పూర్తి చేసిన సునీత.విద్యార్థినిగా ఉన్న సమయంలో రాడికల్ స్టూడెంట్ యూనియన్ కి ఆకర్షితురాలు అయ్యింది.సునీత తండ్రి కాకరాల సత్యనారాయణ విప్లవ రచయితల సంఘంలో పనిచేశారు.అలనాటి ప్రముఖ సినిమా రచయితగా ఉన్నారు.వీరి ఇంటికి తరచూ విప్లవ ఉద్యమ నాయకులు గద్దర్. వరవర రావులు వస్తుండేవారు.అందులో భాగంగానే మావోయిస్టు పార్టీకి ఆకర్షితురాలు అయిన సునీత.1986 నుండి 1990 వరకు విజయవాడ టౌన్ సెంట్రల్ ఆర్గనైజర్ గా పనిచేసిన సునీత.విజయవాడలో పనిచేస్తున్న సమయంలో మావోయిస్టు నేత టిఎల్ఎన్ చలంతో పరిచయం, అనంతరం చలంతో వివాహం.1990 నుండి 1992 వరకు గుంటూరు సెంట్రల్ ఆర్గనైజర్ గా పనిచేసిన సునీత.1992 నుండి 2001 వరకు నల్లమల్ల డివిజనల్ కమిటీలో పనిచేసిన సునీత.తెలంగాణ,ఆంధ్రప్రదేశ్, ఒరిస్సా రాష్ట్రాల బోర్డర్ లలో కీలకంగా పనిచేసారు.2001 నుండి 2006 వరకు డివిజనల్ కమిటీ మెంబర్ గా పనిచేసారు.వలిగొండ, భైరవకోన, పూజారిగూడ, కూటుల్ లతో పాటు మొత్తం 5 ఎన్ కౌంటర్స్ లో పాల్గొన్నారు.2006 నుండి 2025 వరకు దండకారణ్యం లో కీలకంగా సునీత,చలం దంపతులు పార్టీ బలోపేతం కోసం పనిచేసారు.సునీత భర్త చలం 2025 జూన్ 5 న అన్నపురం నేషనల్ పార్క్ ఎన్ కౌంటర్ లో భర్త చలం మృతి చెందాడు.మావోయిస్టు భావజాల వ్యాప్తికి,కీలక మావోయిస్టు అగ్రనేతలతో కలిసి వీరు పనిచేసారు.

ఆరోగ్య ఇతర కారణాల వల్ల వారు జానజీవన స్రవంతిలో కలిశారు.

### - చెన్నూరి హరీష్ ఏ రామన్న ఏ శ్రీను ఏరియా కమిటీ సభ్యుడిగా పనిచేశాడు

భూపాలపల్లి జిల్లా రేగొండ మండలం రంగయ్యపల్లి గ్రామానికి చెందినవాడు.

2006లో,ఏటూరునాగారంలోని బిసి వెల్ఫేర్ హాస్టల్‌లో 10వ తరగతి చదువుతున్నప్పుడు, ఆయన మావోయిస్టు పార్టకి ఆకర్షితుయ్యాడు.మే-2015 లో,అతను అశ్వినిని వివాహం చేసుకున్నాడు.2010 నుండి 2017 వరకు,ఆర్థిక సమస్యల కారణంగా హరీష్ వేర్వేరు ప్రదేశాలలో పనిచేశాడు. 2017లో,అతను సిపి బాటాలో చేరి దాదాపు ఒక నెల పాటు పనిచేశాడు,ఆ తర్వాత అతను పార్టీని విడిచిపెట్టాడు.నవంబర్ 2018లో,తన భార్యకు విడాకులు ఇచ్చిన తర్వాత హరీష్ సిపిఐ (మావోయిస్ట్)లో చేరడానికి ప్రయత్నించాడు.ఆ సమయంలో భద్రాచలంలో అరెస్టు చేయబడి,నెల రోజులు వరంగల్ జైలులో ఉన్నాడు. ఆ సమయంలో జైలులో, అతను టిపిఎఫ్ కి చెందిన మంచు రమేష్‌తో పరిచయం ఏర్పడింది.2019లో జైలు నుంచి విడుదలైన తర్వాత మంచు రమేష్ పిలుపు మేరకు అతను టీపీఎఫ్ కార్యాలయంలో పనిచేశాడు.2020 జూన్‌లో పోలీసులు టీపీఎఫ్ కార్యాలయంపై దాడి చేసి మంచు రమేష్,కృష్ణ, మద్దిలేటిపై కేసులు నమోదు చేసి అరెస్టు చేశారు.డిసెంబర్ 2020లో విజయేందర్ పిలుపు మేరకు దామోధర్, బడే చొక్కా రావు,టిఎస్సీఎం బృందంలో చేరారు.దామోదర్ బృందంలో కొన్ని రోజులు పనిచేసిన తర్వాత హరీష్ చర్ల ఎల్ఓఎస్ (స్థానిక ఆర్గనైజింగ్ స్క్వాడ్)కు బదిలీచేయబడ్డాడు,అక్కడ అతను ఆరు నెలలు పనిచేశాడు.జూలై -2021లో,ఆయనను కేఎం డీవీసికి బదిలీ చేసి నేషనల్ పార్క్ ప్రాంతానికి పంపారు,అక్కడ ఆయన ఎస్సీఎంలోని మైలారపు అడెల్లు,భాస్కర్ బృందం కింద మంగి-ఇంద్రవెల్లి ఏరియా దళంలో చేరారు.అక్కడ ఆయన పార్టీ సభ్యుడిగా పార్టీ సభ్యత్వం పొందారు.భాస్కర్ సూచనల మేరకు, నవంబర్ 2021లో,అతను, మంగి-ఇంద్రవెల్లి ప్రాంత దళంతో కలిసి ఆదిలాబాద్‌కు వచ్చాడు.డిసెంబర్ 2021 చివరి వారంలో,వారు నేషనల్ పార్క్ ప్రాంతానికి తిరిగి వచ్చారు.మళ్ళీ, భాస్కర్ సూచనల మేరకు,అక్టోబర్ 2022లో హరీష్,మంగి-ఇంద్రవెల్లి ప్రాంత దళంతో కలిసి ఆదిలాబాద్‌కు వచ్చాడు.అక్టోబర్ 2022 చివరి వారంలో,వారు నేషనల్ పార్క్ ప్రాంతానికి తిరిగి వచ్చేశారు.2022న హరీష్ నేషనల్ పార్క్ ప్రాంతంలోని టెకమెట్టా వద్ద జరిగిన ఎన్‌కౌంటర్‌లో పాల్గొన్నాడు. ఈ సంఘటనలో,భాస్కర్, డిసిఎంతో ఉన్న అనిత,అశోక్, పిఎంతో ఉన్నవారు మరణించారు.హరీష్ కుడి కాలుకు బుల్లెట్ గాయం జరిగింది.తరువాత మే 2023 నుండి నవంబర్ 2024 వరకు,అతను నేషనల్ పార్క్ ఏరియా కమిటీ యొక్క టైలరింగ్ బృందంలో పనిచేశాడు.మే -2024లో, ఆయనకు ఏరియా కమిటీ సభ్యుడిగా (ఏసిఎం)పదోన్నతి లభించింది.2025 జూన్ లో హరీష్ నేషనల్ పార్క్ ప్రాంతంలోని ఇర్పగుట్ట వద్ద జరిగిన ఎన్‌కౌంటర్‌లో పాల్గొన్నాడు.ఈ సంఘటనలో, భాస్కర్, టిఎస్సీఎం మరో ముగ్గురు కార్యకర్తలు మరణించారు.జనజీవన స్రవంతిలోకి రావాలన్న పోలీసుల విజ్ఞప్తి మేరకు ఇద్దరు మావోయిస్టు లొంగిపోయారు. మావోయిస్టులు తమ గ్రామాలకు తిరిగి వస్తే, తెలంగాణ ప్రభుత్వం వారికి పునరావాసం కల్పిస్తుంది.మావోయిస్టులు స్వతంత్ర జీవితాన్ని గడపడానికి ప్రభుత్వం వారికి అన్ని విధాలుగా మద్దతు ఇస్తుంది.ప్రస్తుత యువతరం మావోయిస్టులకు దూరంగా ఉంది.పార్టీలోకి నియామకాలు దాదాపు పూర్తిగా ఆగిపోయాయి,ఏ విద్యార్థి కూడా మావోయిస్టు పార్టీలో చేరడం లేదు.మావోయిజం ఒక కాలం చెల్లిన భావజాలం,మావోయిస్టులకు ఇదే మా విన్నపం "ఆయుధాలు వదిలి రహస్య జీవితాన్ని వదిలివేయండి - ప్రజల జానజీవన స్రవంతిలో చేరండి"

అంటూ అధికారులు తెలిపారు.

# బోర్డు కఠిన చట్టాలకు ప్రజల కళ్లల్లో కన్నీళ్లు..మన్నె క్రిశాంక్



కంటోన్మెంట్ (ప్రశ్న న్యూస్) సికింద్రాబాద్ కంటోన్మెంట్ బోర్డు అధికారుల నిర్ణయాలు అమాయక ప్రజల పాలిట శాపంగా మారాయని పికెట్లో ఉన్న తన కార్యాలయంలో విలేకరుల సమావేశంలో బిఆర్ఎస్ సోషల్ మీడియా కన్వీనర్ మన్నె క్రిశాంక్ పేర్కొన్నారు.సికింద్రాబాద్ కంటోన్మెంట్ బోర్డులో అప్రజాస్వామిక పాలన నడుస్తుందని మన్నె క్రిశాంక్ అన్నారు. కంటోన్మెంట్ లోని భవన నిర్మాణదారులకు కఠినమైన చట్టాలను తీసుకువచ్చి ప్రజలకు ఇబ్బందులకు గురి చేస్తున్నారని తెలిపారు. కంటోన్మెంట్లో సామాన్య ప్రజానీకం ఇల్లు నిర్మించుకోవాలంటే అనేక ఇబ్బందులు ఎదుర్కోవాల్సిన దుస్థితి ఏర్పడిందని అన్నారు. కంటోన్మెంట్లో సొంతింటి కలలు సాకారం చేసుకోవాలనుకుంటున్న వారి కలలకు కంటోన్మెంట్ బోర్డు నియమనిబంధనలతో తూట్లు పొడుస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.కంటోన్మెంట్ నియోజకవర్గంలో నూతనంగా భవన నిర్మాణాలు చేపట్టే కంటోన్మెంట్ పౌరులకు కంటోన్మెంట్ బోర్డు ద్వారా నియమ నిబంధనల అనుసారం భవన నిర్మాణ అనుమతులు మంజూరు చేయడంలో రాజకీయ నాయకుల ప్రమేయం ఎక్కువవుతున్నట్లు ఆయన తెలిపారు.బోర్డులో ఉన్న అధికారుల కంటే రాజకీయ నాయకులే తమ స్వార్థం కోసం ప్రజల నడ్డి విరిచే విధంగా భవన నిర్మాణాలలో కొత్త విధానాలను అమలుపరుస్తున్నారని అన్నారు.గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో జిహెచ్ఎంసిలో టిఎస్బిపాస్ కింద అనుమతులు మంజూరయ్యాయని అధికారుల,రాజకీయ నాయకుల ప్రమేయం లేకుండానే నిష్పాక్షికంగా ప్రజలకు అనుమతులు లభించేవని అన్నారు.నూతన భవన నిర్మాణ అనుమతులలో మార్టేజ్ విధానాన్ని తీసుకురావడం వల్ల ప్రజలకు క్లిష్టతరంగా మారిందన్నారు.మార్ట్ గేజ్ విధానం మూలంగా ప్రజలను ఇబ్బందులకు గురిచేసి రాజకీయ నాయకుల చుట్టూ ప్రదక్షిణాలు చేసే విధంగా అవినీతిని ప్రోత్సహించే పద్ధతిని వెంటనే తీసివేయాలని డిమాండ్ చేశారు.మార్టేజ్ విధానం అమలు వల్ల నిర్మాణాన్ని కుదిరించడంతో అప్రజాస్వామికంగా నడుస్తున్న కంటోన్మెంట్ బోర్డు పరిపాలన లో తీసుకు వస్తున్న నూతన చట్టాలను అమలుపరచడం వల్ల ప్రజలు తీవ్రంగా నష్టపోతున్నారని అన్నారు. జిహెచ్ఎంసి తరహా చట్టాలను తీసుకువచ్చి ప్రజల కోసం సులభతరం చేయాల్సిన బాధ్యత ఇటు బోర్డు అధికారులు,అటు ప్రభుత్వాలపై ఉందని గుర్తు చేశారు.ప్రజలకు ఇబ్బంది కలిగించే మార్టి గేజ్ విధానాన్ని కాంగ్రెస్ ఎమ్మెల్యే,భాజాపా నామినేటెడ్ సభ్యురాలు అంగీకరించడం చూస్తుంటే వారి అవగాహన రాహిత్యం స్పష్టమవుతుందని ఆయన ఈ సందర్భంగా వివరించారు. ప్రజలంటే అంత చులకననా..సికింద్రాబాద్ కంటోన్మెంట్ బోర్డు పరిధిలో సుమారు నాలుగున్నర లక్షల మంది ప్రజలు నివసిస్తున్న విషయం విదితమే!లక్షల జనాభాలో దాదాపు పేద మధ్యతరగతి కుటుంబాల్లో ఉన్న వారు డెబ్బై శాతం ఉన్నట్లు సమాచారం.అందులో నిరుపేదల కళ ఇంటి నిర్మాణం.ఉదహారణకు బోర్డు పరిధిలో ఉన్న సగటు వ్యక్తికి 150 గజాల స్థలం ఉంది అనుకుంటే, దాంట్లో నూతనంగా ప్రవేశపెట్టిన బిల్డింగ్ బైలాస్ నియమ నిబంధనల ప్రకారం పది శాతం తాకట్టు పెడుతే మిగిలేది ఎంత అని ప్రశ్నించారు బిఆర్ఎస్ సోషల్ మీడియా కన్వీనర్ మన్నె క్రిశాంక్.అసలు కంటోన్మెంట్ ఇంజనీరింగ్ విభాగానికి చెందిన అధికారులు ప్రజాభిప్రాయంఏమైనా పరిగణనలోకి తీసుకున్నారా.?

లేక పక్కనే ఉన్న జిహెచ్ఎంసి అధికారులతో సమీక్ష సమావేశాలు నిర్వహించి ఏమైనా నిర్ణయాలు తీసుకున్నారా.?అసలు జిహెచ్ఎంసి పరిధిలో టౌన్ ప్లానింగ్ అధికారులు 222 స్కేర్ మీటర్ల ప్లాటులో 10/శాతం తనఖ పెట్టుకొని అనుమతులు మంజూరు చేస్తారు.కానీ సికింద్రాబాద్ కంటోన్మెంట్ బోర్డు అధికారులు మాత్రం 111 స్కేర్ మీటర్ల ప్లాటులో 10 శాతం స్థలాన్ని గిరివి పెట్టుకొని అనుమతులు మంజూరు చేస్తే మిగిలిన జాగాలో సదరు వ్యక్తి ఏ విధంగా తన సొంతింటి కళ నేరవెర్చుకుంటాడని సూటిగా బోర్డు అధికారులను, రాజకీయ నాయకులను ప్రశ్నించారు క్రిశాంక్ .కనీసం అవగాహన లేకుండా బోర్డు రేగ్యూలేషన్ పాస్ చేయడం సరైన విధానం కాదన్నారు.

చివరగా జిహెచ్ఎంసి, హెచ్ఎండిఏ తరహాలో భవన నిర్మాణాల అనుమతులు మంజూరు చేస్తే బాగుంటుందని ఆయన అభిప్రాయపడ్డారు.

మరో విషయం ఏమిటంటే అభం శుభం తెలియని అమాయకులు కంటోన్మెంట్ నియోజకవర్గంలో రాజకీయ నాయకుల వద్ద ఉన్న మధ్యవర్తిత్వం వహించే వ్యక్తులను ఆశ్రయించక తప్పడం లేదని ఆవేదన వ్యక్తంచేశారు.బోర్డు పరిధిలో సంపన్నులు, సామాన్యుల మధ్య తేడాలు చూపిస్తూ నిర్ణయాలు తీసుకోవడం సరైన విధానం కాదన్నారు. ఇప్పటికైనా కంటోన్మెంట్ ఉన్నత అధికారులు స్పందించి సామాన్యులకు బాసటగా నిలవాల్సిన బాధ్యత ఉందన్నారు.

# మంత్రి ఫరూక్ తో వక్ఫ్ బోర్డ్ చైర్మన్ అబ్దుల్ అజీజ్ భేటీ

- వక్ఫ్ ఆస్తులు ముస్లిం సమాజ ప్రయోజనానికి ఉపయోగపడే విధంగా చర్యలు.
- వక్ఫ్ బోర్డ్ అభివృద్ధి, ఆస్తుల పరిరక్షణ, ముస్లిం ల సంక్షేమం పై చర్చ.
- రాష్ట్ర వ్యాప్తంగా స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ ల ఏర్పాటుపై విస్తృత చర్చ.



అమరావతి (ప్రశ్న న్యూస్) రాష్ట్ర మైనార్టీ శాఖ మంత్రి నశ్యం మొహమ్మద్ ఫరూక్ ను ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వక్ఫ్ బోర్డ్ చైర్మన్ అబ్దుల్ అజీజ్ తాడేపల్లి లోని మంత్రి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారిరువురూ వక్ఫ్ బోర్డ్ అభివృద్ధి, వక్ఫ్ ఆస్తుల పరిరక్షణ, ముస్లిం లకు సంక్షేమ కార్యక్రమాలపై సవివరంగా చర్చించారు. వక్ఫ్ ఆస్తులు ముస్లిం ల సమాజ భవిష్యత్తుకు మూలస్తంభాలని అబ్దుల్ అజీజ్ పేర్కొన్నారు. వక్ఫ్ ఆస్తులు ముస్లిం సమాజ ప్రయోజనానికి ఉపయోగపడే విధంగా చర్యలు తీసుకోవాల్సిన అవసరాన్ని మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. ముస్లిం మహిళలకు ఉపాధి అవకాశాలు కల్పించే విధంగా రాష్ట్రవ్యాప్తంగా స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ ల ఏర్పాటు ప్రణాళికపై విస్తృతంగా చర్చించారు. మహిళలకు వృత్తి ఆధారిత శిక్షణ ఇవ్వడం ద్వారా స్వయం ఉపాధి అవకాశాలు పెరుగుతాయని అబ్దుల్ అజీజ్ తెలిపారు. ముస్లిం విద్యార్థుల భవిష్యత్తు దృష్ట్యా, నూతన విద్య పథకాన్ని తీసుకువచ్చి వారిలో సమర్థత ను పెంచాలని సూచించారు. అన్నిటికి సానుకూలంగా స్పందించిన మంత్రి ఫరూక్ వక్ఫ్ బోర్డ్ అభివృద్ధి కోసం, ముస్లిం ల సంక్షేమం కోసం అన్ని విధాల సహకారం అందిస్తామని తెలిపారు. వక్ఫ్ బోర్డ్ భవిష్యత్తు, మైనారిటీల కు విద్యా ఉపాధి రంగాల్లో అవకాశాలు సృష్టించే దిశగా ముందుకు సాగుదామని భరోసా కల్పించారు.

# ఏకగ్రీవంగా ఎన్నికైన కేఎస్ఆర్ టౌన్ షిప్ నూతన కమిటీ



కీసర(ప్రశ్న న్యూస్) కీసర మండలం దమ్మాయిగూడ మున్సిపాలిటీ 6వ వార్డ్ న్యూ కుందనపల్లి లోని కేఎస్ఆర్ టౌన్ షిప్ నూతన కమిటీ ఏకగ్రీవంగా ఎన్నికైంది. ఈ సందర్భంగా అధ్యక్షుడిగా పసుపులేటి ప్రతాప్, ప్రధాన కార్యదర్శిగా వెంకట్ రామ్ రెడ్డి, కోశాధికారిగా సుబుంకర్ పవన్ తో పాటు మొత్తం 21 మంది సభ్యులతో కొత్త కమిటీ ఏర్పడనుంది. ఈ కమిటీ 2025-27 రెండు సంవత్సరాల కాలపరిమితి వరకు కాలనీ అభివృద్ధి కోసం కృషి చేయనుంది. ఈ ఎన్నికలకు ఎన్నికల అధికారి ఎమ్.ఎస్ చారీ ఎన్నికల అధికారిగా వ్యవహరించారు. నూతనంగా ఎన్నికైన అధ్యక్షుడు పసుపులేటి ప్రతాప్ మాట్లాడుతూ కమిటీపై నమ్మకం ఉంచి ఏకగ్రీవంగా ఎన్నుకున్నందుకు కాలనీవాసులకు కృతజ్ఞతలు. రాబోయే రెండు సంవత్సరాల పాటు కేఎస్ఆర్ టౌన్షిప్ అభివృద్ధి కోసం కృషి చేస్తాం. మౌలిక వసతుల సమస్యలు, రోడ్లు, పారిశుధ్యం, పార్కులు, భద్రతా సౌకర్యాలు వంటి అంశాలను ముఖ్యంగా పట్టించుకుంటాం అని తెలిపారు.ఈ సందర్భంగా కాలనీవాసులు నూతన కమిటీ ఎన్నికలను హర్షాతిరేకాలతో స్వాగతించారు.

# ఆయిల్ పామ్ సాగు పై రైతులకి అవగాహనా సదస్సు



ధర్పల్లి (ప్రశ్న న్యూస్) నిజామాబాద్ జిల్లా ధర్పల్లి మండలం లోని దుబ్బాక గ్రామం లో ఆయిల్ పామ్ సాగు పై అవగాహనా కార్యక్రమం కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం లో మండల వ్యవసాయ అధికారి వెంకటేష్ మాట్లాడుతూ రైతులు ఆయిల్ పామ్ సాగు చేయడం వాళ్ళ మంచి లాభాలు పొందవచ్చని తెలిపారు. ఒక ఎకరం వరి కి అవసరమయ్యే నీటితో 3 ఎకరాల ఆయిల్ పామ్ సాగు చేయవచ్చని తెలిపారు. ఆయిల్ పామ్ పంట నాటిన 4 సంవత్సరాల నుండి ఎకరానికి 10 టన్నుల వరకి దిగుబడి వస్తుంది ప్రస్తుతం టన్నుకు 18000 రూపాయల ధర ఉంది కావున రైతులు వరి కి బదులుగా ఆయిల్ పామ్ సాగు చేకోవడం వలన అధిక లాభాలు పొందవచ్చని తెలిపారు. ఆయిల్ పామ్ సాగు చేసే రైతులకి డ్రిప్ పరికరాలు సబ్సిడీ ద్వారా అందిస్తూ ఎకరానికి 4200/- రూపాయలు ఒక సంవత్సరానికి 4సంవత్సరాల వరకి రైతులకి ఆయిల్ పామ్ లో అంతర పంటల సాగు కి పెట్టుబడి ఇవ్వడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమం లో(ఎ ఇ ఓ) లు మధుసూదన్,స్నేహలత ఆయిల్ పామ్ కంపెనీ క్లస్టర్ ఆఫీసర్ భూమేష్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# గంగపురిలో హనుమాన్ యువజన సంగం ఎన్నిక.

**బత్తుల సత్యనారాయణ ఆధ్వర్యంలో.**



మంథని ప్రతినిధి ( ప్రశ్న న్యూస్) మంథని మున్సిపల్ పరిధిలోని గంగపురిలో హనుమాన్ యువజన సంగం ఆధ్వర్యంలో కమిటీ సభ్యులను ఎన్నుకున్నారు అధ్యక్షులుగా చిప్ప అజయ్, ఉపాధ్యక్షులుగా అడిచర్ల హరికృష్ణ, ప్రధాన కార్యదర్శిగా పోరండ్ల సాగర్, కోశాధికారిగా చిప్ప బాలకృష్ణ, ఆర్గనైజర్ గా మెండ వెంకటేష్ ఈ కార్యక్రమంలో పాల్గొన్న పద్మశాలి కుల సంగం పెద్ద మనిషి బత్తుల సత్యనారాయణ ఆధ్వర్యంలో ఈ సంఘం ఎన్నిక కావడం హర్షించదగ్గ విషయం అని గంగపురి ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపాలిటీని కార్పొరేట్ స్థాయిలో తీర్చిదిద్దుతాం: ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి.



శ్రీకాళహస్తి(ప్రశ్న న్యూస్) శ్రీకాళహస్తి పట్టణంలోని మున్సిపాలిటీ కార్యాలయంలో మున్సిపాలిటీ పరిధిలో పనిచేసే పారిశుధ్య కార్మికులకు యూనిఫామ్, నిత్యవసర వస్తువులు, పారిశుధ్య కిట్లను స్థానిక శాసనసభ్యులు బొజ్జల సుధీర్ రెడ్డి గురువారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా బొజ్జల సుధీర్ రెడ్డి మాట్లాడుతూ పురపాలక సంఘంలో పనిచేసే పారిశుధ్య కార్మికులకు 7 లక్షల 90 వేల రూపాయలతో యూనిఫామ్ నిత్యవసర వస్తువులు కిట్లను పంపిణీ చేయడం చాలా సంతోషంగా ఉందన్నారు. శ్రీకాళహస్తి పురపాలక సంఘాన్ని కార్పొరేట్ స్థాయిలో అభివృద్ధి చేయడానికి కృషి చేస్తున్నామని తెలియజేశారు. పారిశుధ్య కార్మికులకు ఆధునిక యంత్రాలను కూడా అందుబాటులోకి తీసుకువస్తామన్నారు. మున్సిపాలిటీ పరిధిలో అనుమతి లేని అక్రమ కట్టడాలపై చర్యలు తీసుకోవాలన్నారు. ఆర్టీసీ బస్టాండ్ నుండి మున్సిపల్ కార్యాలయం వరకు డబల్ రోడ్డు ఏర్పాటు చేయడానికి కార్యాచరణ సిద్ధం చేయాలన్నారు. ఆ రోడ్డు మార్గం గుండా సీసీ కెమెరాలు కూడా ఏర్పాటు చేయాలని తెలిపారు. శ్రీకాళహస్తి పట్టణాన్ని అభివృద్ధి చేయడానికి కావలసిన నిధులను కూడా రాష్ట్ర ప్రభుత్వం తరఫున తీసుకురావడానికి సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు.

# బోనాల ఉత్సవంలో సీపీ సుధీర్ బాబు



మహేశ్వరం (ప్రశ్న న్యూస్) మహేశ్వరం మండల కేంద్రంలోని పోచమ్మ బోనాలను గురువారం మహేశ్వరం గ్రామస్తులు ఘనంగా నిర్వహించారు. ఈ బోనాల ఉత్సవాలలో రాచకొండ సీపీ సుధీర్ బాబు, మహేశ్వరం జోన్ డీసీపీ సునీత రెడ్డి, ఏసీపీ జానకీ రెడ్డి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మహేశ్వరం సీఐ వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# వినాయక నవరాత్రోత్సవాలపై పకడ్బందీ ప్రణాళిక - అధికారులకు విప్ ఆది ఆదేశాలు

**- గణేష్ ఉత్సవాలపై కలెక్టర్, ఎస్పీతో సమీక్షా సమావేశం**



వేములవాడ (ప్రశ్న న్యూస్)ఈనెల ఆగస్టు 27 నుంచి సెప్టెంబర్ 6 వరకు జరిగే వినాయక నవరాత్రి ఉత్సవాలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ సంబంధిత అధికారులకు ఆదేశించారు.గురువారం



వేములవాడలోని దేవాలయ గెస్ట్ హౌస్‌లో జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, ఎస్పీ మహేష్ బీ గీతేతో కలిసి సమీక్ష సమావేశం నిర్వహించిన ఆయన మాట్లాడుతూ, నిమజ్జన సమయంలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పకడ్బందీ చర్యలు తీసుకోవాలని సూచించారు. ఆలయ గుడి చెరువులో నిమజ్జనం భక్తి వాతావరణంలో, అంగరంగ వైభవంగా జరగేలా చూడాలని అధికారులను ఆదేశించారు.నిమజ్జనం కోసం పెద్ద క్రేన్లు, లైటింగ్, త్రాగునీటి సరఫరా, బ్యారికేడ్లు,గజ ఈతగాళ్లు, సీసీ కెమెరాలు,కంట్రోల్ రూమ్ వంటి అన్ని సదుపాయాలు అందుబాటులో ఉండాలని విప్ సూచించారు. నవరాత్రి ఉత్సవాల సందర్భంగా డీజేలు, క్రాకర్స్‌కు అనుమతి ఇవ్వరాదని స్పష్టం చేశారు.జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, గణేష్ మండపాల వివరాలకు జిపిఎస్ జియో ట్యాగింగ్ చేయాలని, రూట్ మ్యాప్ ఫైనల్ చేయడంతో పాటు నిమజ్జన ప్రాంతాల్లో రోడ్డు మరమ్మతులు వెంటనే పూర్తి చేయాలని తెలిపారు. అలాగే లిక్కర్ షాపులు, బెల్ట్ షాపులు నిమజ్జన రోజున మూసివేయాలని ఆదేశించారు.అనంతరం ఎస్పీ మహేష్ బీ గీతే మాట్లాడుతూ, విగ్రహాల రవాణా రూట్‌లలో కేబుల్ వైర్లు, విద్యుత్ తీగలు అడ్డు రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. నిమజ్జనం సజావుగా జరిగేలా సమగ్ర భద్రతా ఏర్పాట్లు చేస్తామని అన్నారు.సమీక్ష అనంతరం అధికారులు నిమజ్జన పాయింట్లను పరిశీలించి, ఏర్పాట్లపై సూచనలు అందించారు.

# ప్రైవేటు ఆసుపత్రిలో ఆరోగ్యశ్రీ పథకం కింద చేరితే ఒక్క పైసా కూడా చెల్లించవద్దు

**- జిల్లా ఆరోగ్యశ్రీ టీం లీడర్ సురేష్**

**-ఆరోగ్యశ్రీ పథకం కింద ప్రైవేటు ఆసుపత్రి వాళ్ళు డబ్బులు తీసుకుంటే ఈ నెంబర్ కు ఫోన్ చేయాలి : 0918328623131**

**-ఆర్థికంగా వెనుకబడిన వారికి చికిత్స నిమిత్తం సహాయం చేసే పథకం ఆరోగ్యశ్రీ**

**-రోగనిర్ధారణ పరీక్షలు, చికిత్స, శస్త్రచికిత్సలు, మందులు, ఆసుపత్రిలో చేరినప్పుడు అయ్యే ఖర్చులు ఆరోగ్యశ్రీలో కవర్ అవుతాయి**

**-డిశ్చార్జ్ అయిన తర్వాత కూడా, ఒక నిర్దిష్ట కాలం వరకు మందులు, తదుపరి పరీక్షలకు ఆర్థిక సహాయం లభిస్తుంది**

జగిత్యాల జిల్లా(ప్రశ్న న్యూస్) తెలంగాణలో ఆర్థికంగా వెనుకబడిన వ్యక్తులు మరియు కుటుంబాలకు కీలకమైన సహాయం అందించడానికి ఆరోగ్యశ్రీ పథకం రూపొందించబడింది. సమగ్ర ఆరోగ్య బీమా కవరేజ్ ద్వారా, అవసరమైన వారికి అవసరమైన వైద్య చికిత్సలను అందుబాటులోకి తీసుకురావడంలో ఇది కీలక పాత్ర పోషిస్తుంది .ఇది కుటుంబానికి రూ. 10 లక్షల బీమా మొత్తంతో వివిధ రకాల క్లిష్టమైన, ప్రాణాంతక పరిస్థితులను కవర్ చేస్తుంది.

అందరికీ వైద్యం
హెల్త్ కేర్ ట్రస్ట్
రాజీవ్ ఆరోగ్యశ్రీ

ఆరోగ్యశ్రీ పథకం కింద వర్తించే వ్యాధులు..ఆరోగ్యశ్రీ పథకం క్యాన్సర్, గుండె సంబంధిత వ్యాధులు, కిడ్నీ సమస్యలు, నరాల సంబంధిత వ్యాధులు, ఎముకలు మరియు కీళ్ళ సంబంధిత సమస్యలు, జీర్ణశయాంతర వ్యాధులు వంటి ప్రధాన వ్యాధుల చికిత్సలతో సహా 1,700 వైద్య విధానాలను కవర్ చేస్తుంది.ఈ పథకం కింద, నవజాత శిశువులలో కొన్ని రుగ్మతలు కూడా కవర్ చేయబడతాయి.రోగనిర్ధారణ పరీక్షలు, చికిత్స, శస్త్రచికిత్సలు, మందులు, మరియు ఆసుపత్రిలో చేరినప్పుడు అయ్యే ఖర్చులు కూడా ఆరోగ్యశ్రీలో కవర్ అవుతాయి.ఆరోగ్యశ్రీ పథకం కింద చికిత్స పొందిన రోగులకు, డిశ్చార్జ్ అయిన తర్వాత కూడా, ఒక నిర్దిష్ట కాలం వరకు మందులు మరియు తదుపరి పరీక్షలకు ఆర్థిక సహాయం కూడా లభిస్తుంది.

# కొత్త కమిషనర్ కు సన్మానం



మేడ్చల్( ప్రశ్న న్యూస్) గుండ్ల పోచంపల్లి మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సాయి పేట శ్రీనివాస్ ఆధ్వర్యంలో గుండ్ల పోచంపల్లి మున్సిపల్ కు నూతన కమిషనర్‌గా నియమితులైన వెంకట గోపాల్ ను కాంగ్రెస్ నేతలు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాలతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ మల్లేష్ ముదిరాజ్, మాజీ సర్పంచ్ బండారి నరేందర్, కందాడి నరేందర్ రెడ్డి, బైరి ఈశ్వర్, రమణారెడ్డి, కౌకుంట్ల బాబు రెడ్డి, ఏ బ్లాక్ అధ్యక్షురాలు కోమలత, మాజీ కౌన్సిలర్ రాజేందర్ ముదిరాజ్, శ్రీకాంత్ ముదిరాజ్, సాయిపేట మల్లేష్ యాదవ, ఫిలిప్స్, మాజీ కౌన్సిలర్ సుధాకర్, సురేందర్ రెడ్డి, బలరాం రెడ్డి, నాగార్జున రెడ్డి, వినోద్, సంపత్, వీరస్వామి, ఎర్రోళ్ల యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

# తరగతి గదులను ప్రారంభించిన ఎమ్మెల్యే మల్లారెడ్డి



మేడ్చల్( ప్రశ్న న్యూస్)మెడ్చల్ మండలంలోని దబిల్ పూర్ గ్రామంలో వన్ స్కూల్ ఎట్ ఎ టైమ్ ( ఉషాట్) సంస్థ నిర్మించిన ఐదు ఆధునాతన తరగతి గదుల పాఠశాల భవనాన్ని గురువారం మాజీ మంత్రి, మెడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మల్లారెడ్డి మాట్లాడుతూగ్రామీణ విద్యార్థుల కోసం ఉషాట్ సంస్థ చేస్తున్న సేవలు అనిర్వచనీయమైనవని కొనియాడారు. రూ.90 లక్షల వ్యయంతో నిర్మించిన ఈ భవనం విద్యార్థులకు సురక్షితమైన, ఆధునిక అభ్యాస వాతావరణాన్ని కల్పిస్తుందన్నారు. ఒక సంవత్సరం పాటు కృషి చేసి ఈ అద్భుత భవనాన్ని నిర్మించిన ఉషాట్ బృందానికి అభినందనలు తెలిపారు ఈ ప్రాజెక్టు దబిల్ పూర్ గ్రామానికి రావడానికి కృషి చేసిన మాజీ సర్పంచ్ రాజమల్లారెడ్డి, మాజీ మండల పరిషత్ అధ్యక్షురాలు రజిత రాజమల్లారెడ్డి దంపతుల సహకారాన్ని ప్రత్యేకంగా గుర్తు చేశారు.రాజమల్లారెడ్డి దంపతుల నిరంతర శ్రమ లేకపోతే ఈ ప్రాజెక్టు సాధ్యం కాలేదు అని పేర్కొన్నారు. పాఠశాలను జిల్లాలోనే ఆదర్శ పాఠశాలగా తీర్చిదిద్దేందుకు ప్రత్యేక బెంచీలు, కుర్చీలు, లైబ్రరీ వంటి సదుపాయాలు కూడా సమకూర్చాలని ఆయన సూచించారు. ఈ ప్రాజెక్టుకు నిధులు అందించిన జె. నిర్మల పుల్లూర్ (బెంగళూరు), ఓసాట్ డల్లాస్, యూ ఎస్ ఏ, సింక్రాన్ సాఫ్ట్‌వేర్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ కు ఎమ్మెల్యే మల్లారెడ్డి ధన్యవాదాలు తెలిపారు.ఈ సందర్భంగా సంస్థ ప్రతినిధులు మాట్లాడుతూ ఉషాట్ సంస్థ 2003లో యూ ఎస్ ఏ లో స్థాపించబడిందని గ్రామీణ భారతదేశంలో పాఠశాల భవనాలు, తరగతి గదులుటాయిలెట్లు, వంటశాలలు నిర్మించడం ద్వారా విద్యా మౌలిక వసతులను మెరుగుపరుస్తోందని తెలిపారు. ఒడిసి ప్రాజెక్టు ద్వారా డిజిటల్ విద్యను ప్రోత్సహిస్తోందని ప్రస్తుతం భారతదేశంలోని 10 రాష్ట్రాల్లో 1,35,000 మందికి పైగా విద్యార్థులకు సేవలు అందిస్తుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో సంస్థ ప్రతినిధులు నిర్మల జె. పులూరి సింక్రోన్ సాఫ్ట్‌వేర్ ప్రైవేట్ లిమిటెడ్ టీం నరసింహారావు,హెచ్.ఎం. వేణు మాధవ్ మాజీ మండల పరిషత్ అధ్యక్షురాలు రజిత రాజమల్లారెడ్డి,మాజీ సర్పంచ గీత భాగ్యారెడ్డి,రామోదర్ రెడ్డి మేడ్చల్ మున్సిపల్ టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు భాస్కర్ యాదవ్, మాజీ వైస్ ప్రెసిడెంట్ గోపని వెంకటేష్ యాదవ్, మాజీ సర్పంచ్ సంజీవరావు, గౌస్, సత్యనారాయణ, భాస్కర్ యాదవ్, దయానంద్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు విలువలను పాటిస్తూ స్ఫూర్తిదాయకంగా ఉండాలి

**విశ్రాంత సీబీఐ జాయింట్ డైరెక్టర్ లక్ష్మీనారాయణ సూచన**



మేడ్చల్( ప్రశ్న న్యూస్)విద్యార్థులు విలువలను పాటిస్తూ తమ విజ్ఞానంతో సమాజానికి స్ఫూర్తిదాయకంగా ఉండాలని విశ్రాంత సిబిఐ జాయింట్ డైరెక్టర్ వి.వి.లక్ష్మీ నారాయణ పిలుపునిచ్చారు. మేడ్చల్ మున్సిపల్ పరిధిలోని కిష్టాపూర్ లోని మల్లారెడ్డి ఇంజనీరింగ్ అండ్ మేనేజ్మెంట్ సైన్సెన్ (ఎంఆర్ఎం) కళాశాల నూతనంగా ప్రవేశం పొందిన విద్యార్థులకు గురువారం ఓరియంటేషన్ డే కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన వి.వి.లక్ష్మీ నారాయణ మాట్లాడుతూ నేటి పోటీ ప్రపంచంలో ముందుకు సాగాలంటే విద్యార్థులు నూతన దృక్పథంతో ముందుకు సాగాలని అన్నారు. సాంకేతిక రంగం ఎంతో వేగంగా దూసుకుపోతుందని అందుకు అనుగుణంగా విద్యార్థులు అడుగులు వేయాలని సూచించారు. మంచిని స్వీకరిస్తూ చెడును దూరం పెడుతూ నూతనంగా కళాశాలలో ప్రవేశం పొందిన విద్యార్థులు వారి బంగారు భవిష్యత్తుకు ఈ నాలుగు సంవత్సరాలను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. విద్యార్థులు కేవలం విద్యపై మాత్రమే దృష్టిపెట్టకుండా నూతన ఆవిష్కరణలను సృష్టించాలని అన్నారు. నాలుగు సంవత్సరాల ఇంజనీరింగ్ విద్యను విజయవంతంగా పూర్తి చేసి ఒక మంచి విద్యార్థిగా కళాశాల నుండిబయటకు వెళ్లి తల్లిదండ్రులకు, కళాశాలకు, గురువులకు మంచి పేరు తీసుకురావాలని అన్నారు. ఈ కార్యక్రమానికి గౌరవ అతిథిగా హాజరైన జేఎన్టీయూ గణిత శాస్త్ర ఆచార్యులు డాక్టర్ రవీందర్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు సృజనాత్మకతను అభివృద్ధి చేసుకుని చదువుతో పాటు ఇతర రంగాలలో కూడా రాణించాలని అన్నారు.ఽ

ఇంజనీరింగ్ విద్యార్థులు సాంకేతిక జ్ఞానాన్ని పొందితే మంచి భవిష్యత్తు ఉంటుందని పేర్కొన్నారు. ఇంజనీరింగ్ మొదటి సంవత్సరంలో అడుగుపెట్టిన ప్రతి విద్యార్థి తన బంగారు భవిష్యత్తుకు బాటలు వేసే ఈ నాలుగు సంవత్సరాల కాలంను సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ సందర్భంగా విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు ఆహుతులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. అనంతరం అతిథులను కళాశాల ఛైర్మన్ వేముల మల్లారెడ్డి, కార్యదర్శి వేముల కృష్ణారెడ్డి, కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.శ్రీధర్రెడ్డి, డైరెక్టర్లు డాక్టర్ బి.సుబ్బరత్నం, వేముల రాఘవేంద్రరెడ్డి, వేముల భరత సింహారెడ్డిలు శాలువా, మెమొంటోలో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ జీ.సత్యనారాయణ, డాక్టర్ ఎ. మహేల్, డీన్ అకడమిక్స్ డాక్టర్ విశ్వనాథన్, వివిధ విభాగాల అధిపతులు, అధ్యాపకులు, విద్యార్థులు, తల్లిదండ్రులు, కళాశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రేవంత్ ప్రభుత్వంలో
# ఉద్యోగులు పెన్షనర్ల వెతలు

## - తీరుమారని కాంగ్రెస్ పాలన

- పెండింగ్ బిల్లులు వచ్చేనా
- పెండింగ్ డీఏలపై స్పందనేది
- ఊసేలేని పీఆర్సీ
- పాలకుల ఉచ్చులో సంఘాల నాయకులు - నష్టపోతున్న చిరుద్యోగులు.
- ఉద్యోగుల సమస్యలు పరిష్కారమయేనా
- ఈహెచ్ఎస్ స్కీమ్ ఏమాయే





హైదరాబాద్(ప్రశ్న న్యూస్) రాష్ట్రంలో ఉద్యోగులతో పాటు పదవి విరమణ చేసిన పెన్షనర్ల పరిస్థితి అత్యంత దయానీయంగా మారింది. ఉద్యోగులు, పదవి విరమణ చేసిన పెన్షనర్లపై ప్రభుత్వం అనుసరిస్తున్న నిర్లక్ష్య వైఖరి మూలంగా ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్లు సమస్యల సుడిగుండంలో చిక్కుకుని దిక్కుతోచని స్థితిలో కొట్టు మిట్టాడుచున్నారు. బిల్లుల చెల్లింపుల్లో సంవత్సరాల తరబడి జాప్యం, 5 డిఏలు పెండింగ్, ఊసే లేని పీఆర్సీ వంటి సమస్యలు ఉద్యోగులు, పెన్షనర్ల జీవితాలను అస్థిత్వానికి గురిచేస్తున్నాయి. రాష్ట్రంలో ప్రభుత్వ తీరుతో కనివిని ఎరగని రీతిలో ప్రభుత్యోగులు, పెన్షనర్ల ఆర్థిక సమస్యలు తీరే పరిస్థితులు కనుచూపుమేర కనిపించడం లేదని పలువులు విశ్రాంత ఉద్యోగులు తమ ఆవేదనను వ్యక్తం చేసారు. ఉద్యోగ బాధ్యతలు చేపట్టి నిస్వార్థంగా 30-35 సంవత్సరాల పాటు ప్రభుత్వానికి, ప్రజలకు మద్య వారధిగా ఉండి సుధీర్ఘకాలం ప్రభుత్వ పథకాలను, అభివృద్ధి ఫలాలను సవ్యంగా పేదలకు అందేలా సేవలందించి ఉద్యోగ విరమణ చేసిన విశ్రాంత ఉద్యోగులకు పెన్షన్ బెనిఫిట్ల జారీలో సంవత్సరాల తరబడి జాప్యం ఫలితంగా తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నట్టు పలువురు విశ్రాంత ఉద్యోగులు తమ మనోవేధనను వ్యక్తం చేసారు.ఇదిలా ఉండగా రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్లు తాము ఎదుర్కొంటున్న ఆర్థిక సమస్యలను పరిష్కారించాలని అధికారుల చుట్టు కాళ్ళ చెప్పులరిగేలా తిరిగినను ఫలితం లేదని, ముఖ్యంగా పదవీ విరమణ పొందిన తర్వాత అందాల్సిన ప్రయోజనాలు, పెండింగ్‌లో ఉన్న జీతభత్యాలు, డీఏలు, పీఆర్సీ జాప్యం వంటి అంశాలపై వారు తీవ్ర అసంతృప్తిని వ్యక్తం చేసారు.

### ఉద్యోగుల ప్రధాన సమస్యలు..

రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు పదవీ విరమణ చేసిన తర్వాత రావాల్సిన బకాయిలు, ఇతర ఆర్థిక ప్రయోజనాలు సకాలంలో అందక తీవ్ర జాప్యం జరుగుచుండడంతో తవ్ర ఆర్థిక సమస్యలతో కొట్టుమిట్టాడుచున్నామని కొందరు ఉద్యోగులు, పెన్షనర్లు తమ ఆవేదన వ్యక్తంచేసారు గత ప్రభుత్వంలో వేసిన పీఆర్సీ కమీషన్ కు ఆరు నెలల గడువు పెట్టినను, రెండు సంవత్సరాలు దాటినను మళ్ళీమళ్ళీ గడవు పెంచడం తప్ప కమీషన్ రిపోర్ట్ అంశంపై నేటివరకు అతిగతి లేదు. దీంతో వేతన సవరణ, వేతనాల పెంపుదలపై ఉద్యోగులు ఆందోళన చెందుతున్నారు.

### ఆరోగ్య పథకం..

ఉద్యోగులకు సమగ్ర ఆరోగ్య పథకం అమలు చేయాలనే డిమాండ్ చాలా కాలంగా ఉంది. కాని నిమ్మకునీరెత్తిన విధంగా ప్రభుత్వ తీరుతో వేసారిన ఉద్యోగులు ప్రభుత్వ మెండి వైకరి పై ఉద్యమాలకు సిద్దమవుతుండడం గమనార్హం. తమ సమస్యలను వెంటనే పరిష్కరించాలని 50కి పైగా డిమాండ్లను ప్రస్తావిస్తు వేర్వురు ప్రభుత్వ ఉద్యోగుల సంఘాలు ప్రభుత్వంపై ఒత్తిడి పెంచే ప్రయత్నం చేస్తు ప్రత్యక్ష ఆందోళన కార్యక్రమాలు చేపట్టేందుకు కూడా ప్రణాళికలను సిద్దంచేస్తున్నట్లు సమాచారం. ఇక పెండింగ్ డీఏలు, ఈహెచ్ఎస్, ఫిట్‌మెంట్, పాత పెన్షన్ విధానం, 317జీవోపై సమీక్ష వంటి పలు సమస్యల సత్వర పరిష్కారానికి డిమాండ్ చేస్తు ఉద్యోగ సంఘాలన్ని ఏకతాటిపై నిలిచి ప్రభుత్వంపై జంగ్ ప్రకటించేందుకు సమాయత్తమవుచున్నాయని సమాచారం. కాంగ్రెస్ పార్టీ ఆద్వర్యంలో కొత్త ప్రభుత్వం కొలువుదీరి రెండు సంవత్సరాలు పూర్తి చేసుకోబోతున్నను ఉద్యోగులు, పెన్షనర్ల సమస్యలపై మాత్రం దృష్టిపెట్టడం లేదని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఉద్యోగుల అపరిష్కృత సమస్యలు, ప్రధాన డిమాండ్లను వెంటనే పరిష్కరించాలని తెలంగాణ ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్లు డిమాండ్ చేస్తున్నారు. ఈ నేపద్యంలో ప్రభుత్వంపై ఒత్తిడి పెంచే దిశగా ఉద్యోగ సంఘాలు అడుగులు వేస్తున్నాయి.
2024 అక్టోబరులో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉద్యోగ సంఘాల ప్రతినిధులతో సుదీర్ఘంగా సమావేశమై పలు సమస్యలను ప్రస్తావించారు. పెండింగ్ బిల్లులను విడుదల చేసేందుకు హామీ ఇచ్చినట్లు ఉద్యోగ సంఘాల ప్రతినిధులు గుర్తుచేస్తు ఇచ్చిన హామీ ఇప్పటి వరకు కార్యరూపం దాల్చలేదని అసహణం వ్యక్తంచేస్తున్నారు.ప్రతినెలా రూ.650 కోట్ల బకాయిలు చెల్లిస్తామంటు ఆర్థిక మంత్రి భట్టి విక్రమార్క ప్రకటన చేశారు. ఆ ప్రకటనకు అనుగుణంగా ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంతో ఉద్యోగుల సమస్యల పరిష్కారించే విషయంలో ప్రభుత్వ చిత్తశుద్దిని శంకించాల్సి వస్తుందని, 5 డీఏ బకాయిల విడుదల కోసం ఉద్యోగుల డిమాండ్ చేయగా కనీసం కొన్ని డీఏ లైనా క్లియర్ అవతాయని ఆశించిన ఉద్యోగుల ఆశలపై నీళ్ళు చల్లారని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.సీపీఎస్ రద్దుచేసి పాత పెన్షన్ స్కీమ్ ను పునరుద్ధరించాలనే ప్రధాన డిమాండ్ నుసాధ్యమైనంత త్వరగా పరిష్కరించాలని డిమాండ్ చేస్తున్నారు. ఉద్యోగుల ఆరోగ్య రక్షణ పథకం(ఈహెచ్ఎస్) పూర్తి స్థాయిలో అమలు చేయాలని డిమాండ్ చేస్తు అన్ని రకాల మల్టీ స్పెషాలిటీ ఆస్పత్రుల్లో సేవలు అందేలా చూడాలని కోరుతున్నారు. ఇక 51 శాతం పిట్ మెంట్ తో వేతన సవరణ అమలు చేయాలని ప్రభుత్వ ఉద్యోగులు,పెన్షనర్లు డిమాండ్ చేస్తున్నారు. ప్రతి సంవత్సరం సాధారణ బదిలీలను మే, జూన్ మాసాల్లోనే పూర్తి చేయాలని ప్రభుత్వాన్ని కోరుచున్నారు. 317జీవో అమలులో మిగిలిపోయిన సమస్యలను పరిష్కరించి భాధితులకు న్యాయం జరిగేలా చర్యలు చేపట్టాలని కోరుచున్నారు. ప్రభుత్వ అలసత్వంతో అపరిష్కృతంగా ఉన్న తమ 57 డిమాండ్లను తక్షణమే పరిష్కరించాలని, ప్రభుత్వ ఉద్యోగుల డిమాండ్ చేస్తున్నారు.

### గత పాలనలో నిర్వీర్యమైన ఉద్యోగ సంఘాలు..

గత ప్రభుత్వ పాలనలో ఉద్యోగ ఉపాధ్యాయు, పెన్షనర్ల హక్కులను కాలరాచి ఉక్కుపాధంతో అణచివేసే ప్రభుత్వ కుటిల నియంతృత్వ పాలన మూలంగా ఉద్యోగ సంఘాల మనుగడ ప్రశ్నార్థకంగా మారింది. ఫ్రెండ్లీ ప్రభుత్వం మంటు మొసలి కన్నీరు కారుస్తు ఉద్యోగుల గొంతుకోసే చర్యలకు పాల్పడడం గత పాలకుల దాష్టికానికి నిదర్శనం. గత ప్రభుత్వంపై పేరుకు పోయిన అసంతృప్తితో పేకమేడలా కూలిన ప్రభుత్వం స్థానంలో కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంపై ఉద్యోగులు ఉపాద్యాయులు, పెన్షనర్లు ఎన్నో ఆశలు పెట్టుకున్నప్పటికి ప్రభుత్వ ఏర్పడి రెండు సంవత్సరాలు గడుస్తున్నను ఉద్యోగుల సమస్యలపై అతిగతి లేదు. దీంతో ఉద్యోగులకు ప్రభుత్వంపై ఉన్న ఆశలు సన్నగిల్లుతున్న నేపద్యంలో క్రమక్రమంగా అసంతృప్తి జ్వాలలు బహిర్గతమవున్న పరిస్థితులు గోచరిస్తున్నాయి. గత రెండు సంవత్సరాలుగా ఉద్యోగుల సమస్యలపై వార్తలు గుప్పుమనగానే అప్రమత్తమవుచున్న పాలకులు కమిటీలు చర్చలంటు కాలం వెళ్ళబుచి సమస్యను శాంతంగా కోల్డ్ స్టోరేజీలో పెట్టడంలో విజయం సాదిస్తున్నారు. మరి ఇప్పుడిప్పుడే బహిర్గతమవుచున్న ఉద్యోగుల అసంతృప్తి జ్వాలలపై ప్రభుత్వం ఏ విధంగా స్పందిస్తుందో వేచిచూడాల్సిందే.

### పోరాట పటిమను మరిచిన ఉద్యోగ సంఘాలు..

ఉద్యోగుల సమస్యలపై నిరంతరం పోరాటాలు చేస్తు సమస్యల సాధనలో ముందుండే ఉద్యోగ సంఘాల లో పోరాట పటిమ తగ్గిందనడంలో సందేహంలేదు. గత ప్రభుత్వ పాలనలో ఉద్యోగుల హక్కులను కాలరాచి సంఘాలను నిర్వీర్యం చేయడంతో సంఘాల ఆప్పటి నాయకులు స్వప్రయోజనాలతో పాలకుల పంచన చేరడంతో ఉద్యోగ, ఉపాధ్యాయులు, పెన్షనర్లు తీవ్రగా నష్టపోవడమే కాక తమ హక్కులను సైతం కోల్పోయారు. ఇప్పటికైన ఉద్యోగ సంఘాల నాయకులు ఉద్యోగుల సమస్యలపై చిత్తశుద్దితో ముక్తకంఠంగా పోరాటం చేయడ తప్ప సమస్యల పరిష్కారానికి దారిలేదనే సత్యాన్ని గ్రహించి పోరాటాలకు సిద్ధం కావాల్సిన అవసరం ఎంతైనా ఉందని పలువురు ఉద్యోగులు ఉద్యోగ సంఘాల నాయకులను హెచ్చరిస్తున్నారు. ఇదిలాఉండగా ఉద్యోగ సంఘాల నాయకులు సమస్యల పరిష్కారానికై ఆందోళనలకు పిలుపు నిచ్చిన నేపద్యంలో ప్రభుత్వ వైఖరి ఎలా ఉండబోతుందనేది ఆసక్తికరంగా మారింది. ఏది ఏమైన ఉద్యోగ ఉపాధ్యాయ, పెన్షనర్ల అపరిష్కృత సమస్యలపై వెంటనే చర్యలు తీసుకోవాలని ఉద్యోగులు కోరుచున్నారు.

# కలుపు మందులను కట్టడి చేద్దాం

- అధిక మోతాదులో వాడితే పంటలకు తీవ్ర నష్టం
- వానాకాలం సీజన్లో ఊపందుకున్న పంటల సాగు
- కలుపు నివారణకు వ్యవసాయాధికారుల పలు సూచనలు
- కలుపు మందులతో అంతరించిపోతున్న ఆయుర్వేద మొక్కలు



మేడ్చల్( ప్రశ్న న్యూస్) సమృద్ధిగా వర్షాలు కురుస్తుండడంతో పాటు మండలంలోని చెరువులు, కుంటలు నిండడంతో సాగు సందడి కన్పిస్తోంది. బోర్లు, బావుల కింద నాట్లు ముగియగా చెరువులు, కుంటల కింద ముమ్మరంగా వరినాట్లు సాగుతున్నాయి. పంటల సాగులో రైతులు ఎదుర్కొనే ప్రధాన సమస్య కలుపు మొక్కల నివారణ ఎంత తొలగించినప్పటికీ ప్రతి 15 నుంచి 20 రోజుల్లో పంట కంటే ఎక్కువగా కలుపు పెరుగుతుంది. నేలసారాన్ని పంట కంటే ఎక్కువగా ఈ కలుపు మొక్కలే పీల్చేస్థాయి. అందుకే కలుపును సమూలంగా నివారించేందుకు దశాబ్దాల క్రితమే రసాయన మందులు వచ్చాయి. అయితే వీటిని ఎంత మేరకు వినియోగించాలి, ఎలా వాడాలి అనే విషయాలపై రైతులు అవగాహన కలిగి ఉంటే మేలు. కలుపు మందులను ఎంత మోతాదులో వాడాలో, ఏ కాలంలో పిచికారీ చేయాలో తెలియక రైతులు నష్టపోతున్నారు. వ్యవసాయాధికారుల సలహాలు, సూచనలు పాటిస్తూ రైతులు కలుపు నివారణ మందులను వినియోగించాలి. వీటిని నిర్ణీత పరిమాణం మేరకే వాడాలి. మోతాదు మించితే పంట మొక్కలకు, విత్తనాలకు ముప్పు వాటిల్లే ప్రమాదముంది. నేల సైతం తన సహజత్వాన్ని కోల్పోతుంది. వ్యవసాయాధికారుల సిఫారసు మేరకు కలుపు మందులు వాడాలి. జాగ్రత్తలు తీసుకొని మందులు పిచికారీ చేయాలి.

### వ్యవసాయ అధికారులు రైతులకు ఇచ్చిన పలు జాగ్రత్తలు :

పురుగు మందులు, కలుపు మందులు వేర్వేరుగా నిల్వ చేసుకోవాలి. కలుపు మందులు వాడేటప్పుడు అంటే పిచికారీ చేసేటప్పుడు ఇతర రైతుల పంట మొక్కలపై పడకుండా చూసుకోవాలి.

ఈ మందు మనుషులు, పశువులు, పక్షులు తినే ఆహార పదార్థాలపై పడకుండా తగిన జాగ్రత్తలు తీసుకొని పిచికారీ చేయాలి.

వరిలో కలుపు మొక్కల నివారణకు వరి నాటిన 2 నుంచి 5 రోజుల వ్యవధిలో బ్యూటాక్లోర్ అనే మందు ఒక ఎకరానికి లీటరు గాని లీటరున్నర లేదా అనిలోఫాస్ మందు 500 నుంచి 600 మిల్లీలీటర్లు లేదా ప్రిటిలాక్లోర్ మందు 500 మిల్లీ లీటర్లు ఇసుకలో కలిపి చల్లుకోవాలి. వరి నాటిన 20 నుంచి 25 రోజుల తర్వాత పొలంలో ఇంకా వెడల్పాకు గడ్డి, మొండి జాతి గడ్డి వంటి కలుపు మొక్కలు గుర్తిస్తే 2, 4డీ సోడియం సాల్ట్ పొడి మందును ఎకరానికి 600 నుంచి 800 గ్రాముల మందును 200 లీటర్ల నీటిలో కలిపి నేలపై పిచికారీ చేయాలి. లేదా ఒక ఎకరానికి బిస్పైరిక్ సోడియం అనే మందును 100 మిల్లీ లీటర్లు పిచికారీ చేయాలి. కొన్ని రకాల కలుపు మందులు కలుపు మొక్కలతో పాటు పంటను కూడా ఒకేసారి నిర్మూలిస్తాం.మొండిజాతి కలుపు మొక్కలు గర్క, తుంగ, దర్భ మొక్కలపై గ్లైపోసిట్ మందు పిచికారీ చేయాలి. కలుపు మొక్కలు నాలుగు ఆకుల నుంచి ఆరు ఆకుల దశలో మందు కొట్టాలి. నీటిలో కరిగే పొడి కలుపు మందులను ఇసుకలో గాని యూరియాలో గాని కలిపి చల్లొద్దు.

### హ్యాండ్ స్ప్రేయర్లతోనే పిచికారీ చేయాలి. పవర్ స్ప్రేలు వాడొద్దు.

కలుపు నివారణ మందును పంట కాలంలో ఒకసారే పిచికారీ చేయాలి. పొలంలో వెనుకకు నడుస్తూ ముందుకు స్ప్రే చేయాలి. వ్యవసాయాధికారుల సూచనల మేరకే కలుపు మందులు వినియోగించాలి : అర్చన, మండల వ్యవసాయ శాఖ అధికారిణి వరిలో కలుపు మొక్కల నివారణకు రైతులు వ్యవసాయాధికారులు సూచించిన సిఫారసు మేరకే కలుపు మందులు వినియోగించాలి. ఎక్కువ మోతాదులో వాడితే పంటలకు కూడా నష్టం జరిగే ప్రమాదం ఉంటుంది. మందులను ఎక్కువగా వాడి పంటను నాశనం చేసుకోవద్దు. కలుపు మందులు పిచికారీ చేసేటప్పుడు రైతులు తప్పనిసరిగా జాగ్రత్తలు తీసుకోవాలి.

## ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్న
# జగిత్యాల సిగుమా ఆస్పత్రి


- ఆరోగ్యశ్రీ నిబంధనలు తుంగలో తొక్కుతు, ఆరోగ్యశ్రీ అప్రూవల్ అయ్యాక కూడా రూ.1 లక్షా 29 వేల డిమాండ్
- అమాయక ప్రజలు పేషంట్స్ నుండి అక్రమంగా డబ్బులు దండుగుంటున్న సిగుమా ఆస్పత్రి యాజమాన్యం




జగిత్యాల జిల్లా(ప్రశ్న న్యూస్) జగిత్యాల గొల్లపల్లి రోడ్డులో గల సిగుమా ఆస్పత్రిలో, రాయికల్ ప్రాంతానికి చెందిన రాజమల్లు గుండె సంబంధిత వ్యాధికి, పేస్ మేకర్ చికిత్స కోసం ఆరోగ్యశ్రీ అప్రూవల్ అయ్యాక కూడా ఆస్పత్రి యాజమాన్యం రూ.1 లక్షా 29 వేల డిమాండ్ చేసినదని, రూ.50 వేలు ఆస్పత్రి యాజమాన్యంకు చెందిన మరొక న్యూరో హాస్పిటల్ లో డబ్బులు చెల్లించారని తెలిపారు.

## ప్రజల సొమ్మును దోచుకోవడానికే
# మూసీ నది ప్రక్షాళన

- రూ. 16,000 కోట్లతో మాస్టర్ ప్లాన్, డీపీఆర్ సిద్ధం చేశామన్న కేటీఆర్
- కాంగ్రెస్ ప్రభుత్వం అంచనాలను రూ. 1.50 లక్షల కోట్లకు పెంచిందని ఆరోపణ



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** మూసీ నది ప్రక్షాళన, సుందరీకరణ పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల సొమ్మును దోచుకోవడానికి సిద్ధమవుతోందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆరోపించారు. గతంలో కేసీఆర్ ప్రభుత్వం మూసీ అభివృద్ధి కోసం అన్ని ఏర్పాట్లు చేసి మాస్టర్ ప్లాన్ సిద్ధం చేసిందని, ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం అంచనాలను భారీగా పెంచి దోపిడీకి తెరలేపిందని ఆయన విమర్శించారు. మూసీ నది అభివృద్ధి కోసం అన్నీ సిద్ధం చేసి రూ. 16,000 కోట్లతో మాస్టర్ ప్లాన్, డీపీఆర్ తయారు చేస్తే, కాంగ్రెస్ ప్రభుత్వం అంచనాలను రూ. 1.50 లక్షల కోట్లకు పెంచడం శోచనీయమని ఆయన అన్నారు. ప్రజాధనం దుర్వినియోగాన్ని తాము కచ్చితంగా అడ్డుకుంటామని ఆయన స్పష్టం చేశారు. నాగోల్ ప్రాంతంలో ఐదు కిలోమీటర్ల మేర సుందరీకరణ పనులు పూర్తి చేయడంతో పాటు ఉప్పల్ భగాయత్‌లో శిల్పారామాన్ని ఏర్పాటు చేశామని ఆయన గుర్తు చేశారు. కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా గోదావరి నీటిని హైదరాబాద్ సమీపంలోని కొండపోచమ్మ సాగర్‌కు బీఆర్ఎస్ ప్రభుత్వం తీసుకువచ్చిందని తెలిపారు. అక్కడి నుంచి గండిపేట చెరువుకు తరలించడానికి 2022లోనే రూ. 1,100 కోట్లతో అనుమతులు కూడా మంజూరు చేశారని గుర్తు చేశారు. మూసీలోకి చేరే 2000 ఎంఎల్డీ మురుగునీటి శుద్ధి కోసం 36 ఎస్టీపీల నిర్మాణాన్ని చేపట్టి పూర్తిచేసినట్లు ఆయన వెల్లడించారు.

# ఏపీ సముద్ర తీరానికి మహర్దశ

## - రూ.9,000 కోట్ల పెట్టుబడితో కీలక ఒప్పందం



అమరావతి (ప్రశ్న న్యూస్) ఆంధ్రప్రదేశ్‌ను తూర్పు తీరానికి ప్రధాన సముద్ర వాణిజ్య ముఖద్వారంగా (మారిటైమ్ గేట్‌వే), లాజిస్టిక్స్ కేంద్రంగా తీర్చిదిద్దే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం కీలక ముందడుగు వేసింది. ప్రపంచ ప్రఖ్యాత ఏ.పీ. మోలర్-మాయర్స్క్ గ్రూప్‌లో భాగమైన ఏపీఎం టెర్మినల్స్ (ఏపీఎంటీ) సంస్థతో ఆంధ్రప్రదేశ్ మారిటైమ్ బోర్డ్ (ఏపీఎంబీ) ఒక కీలక అవగాహన ఒప్పందం (ఎంవోయూ) కుదుర్చుకుంది. ఈ ఒప్పందం ద్వారా రాష్ట్రంలో పోర్టులు, టెర్మినళ్ల అభివృద్ధి, ఆధునికీకరణ వేగవంతం కానుందని సీఎం చంద్రబాబు సోషల్ మీడియా వేదికగా వెల్లడించారు.ఈ భాగస్వామ్యంలో భాగంగా రాష్ట్రంలో రూ.9,000 కోట్ల భారీ పెట్టుబడి పెట్టేందుకు 'ఏపీఎం టెర్మినల్స్' అంగీకరించిందని తెలిపారు. ఈ ఒప్పందం ద్వారా రాష్ట్రంలోని పోర్టులను అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా ఆధునీకరించడంతో పాటు, ప్రపంచస్థాయి టెర్మినళ్లను నిర్మించనున్నట్టు వివరించారు. పారిశ్రామిక ప్రగతికి, సామాజిక-ఆర్థిక అభివృద్ధికి మధ్య సమతుల్యత సాధించడం ఈ భాగస్వామ్యం యొక్క ముఖ్య ఉద్దేశమని పేర్కొన్నారు.ఈ భారీ పెట్టుబడితో రాష్ట్రంలో సుమారు 10,000 మందికి ప్రత్యక్షంగా, పరోక్షంగా ఉపాధి అవకాశాలు లభించనున్నాయని వెల్లడించారు. పోర్టుల ప్రణాళిక, టెర్మినల్ కార్యకలాపాల్లో ఏపీఎం టెర్మినల్స్‌కు ఉన్న అంతర్జాతీయ అనుభవం, రాష్ట్రానికి ఉన్న వ్యూహాత్మక ప్రయోజనాలతో కలిసి ఆంధ్రప్రదేశ్ సముద్ర వాణిజ్య రంగంలో ఇదొక మైలురాయిగా నిలుస్తుందని చంద్రబాబు అభిప్రాయపడ్డారు. ఆంధ్రప్రదేశ్‌ను దేశ తూర్పు తీరానికి 'మారిటైమ్ గేట్‌వే'గా, 'లాజిస్టిక్స్ హబ్'గా మార్చడమే తమ ప్రభుత్వ లక్ష్యమని ముఖ్యమంత్రి చంద్రబాబు ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఈ ఒప్పందం ఆ దిశగా వేసిన ఒక బలమైన అడుగు అని ఆయన అభిప్రాయపడ్డారు.

Printed, Published & Owned by "Gouti Bala Sai Tilak" and Published at H.No : 8-2-293/82/10/80, Womens Co-operative Housing Society, Road No - 7, Jubilee Hills, Hyderabad - 500033, Telangana State. Printed at "Gowrish Offset Printers". H.No : 3-4-353, Barkatpura, Hyderabad-500027. Telangana State. Editor : "Vempati Vijay Kumar". "RNI No: TELTEL/2021/80267". Email : prajaprashna@gmail.com. Cell No : 9494055588